# కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్నసిరిసిల్ల

శుక్రవారం 18, ఆగస్టు 2023 16 పేజీలు


## మహిళా ఆరోగ్యానికి రుతుప్రేమ

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ - రుతు ప్రేమ కార్యక్రమంపై శిక్షణ

2వ పేజీలో...



## మైనర్ బాలికపై నలుగురు వ్యక్తుల

# గ్యాంగ్ రేప్

- తీవ్ర రక్తస్రావంతో బాలిక మృతి
- పోలీసుల అదుపులో నలుగురు వ్యక్తులు
- పెద్దపల్లి జిల్లా అప్పన్నపేట గ్రామ శివారు శివ పార్వతీ నగర్‌లో ఘటన

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** పొట్టకూటి కోసం పరాయి రాష్ట్రం నుంచి కూలి పనుల కోసం వలస వచ్చిన ఓ మైనర్ బాలికను నలుగురు వ్యక్తులు అత్యాచారం చేయడంతో తీవ్ర రక్త స్రావమై బాలిక మృతి చెందిన సంఘటన పెద్దపల్లి జిల్లాలో ఆలస్యంగా వెలుగు చూసింది. పెద్దపల్లి మండలం అప్పన్నపేట గ్రామ పంచాయతీ పరిధిలోని శివ పార్వతీ నగర్‌లో ఈ అమానవీయ సంఘటన చోటు చేసుకుంది. మధ్యప్రదేశ్ రాష్ట్రం బాలగట్ జిల్లాకు చెందిన బాలిక(16) గత రెండు సంవత్సరాలుగా తన అక్క, బావలతో ఉంటూ పెద్దపల్లి పట్టణ శివారులోని శివ పార్వతీ నగర్‌లో ఓ కాంట్రాక్టర్ వద్ద భవన నిర్మాణ కార్మికురాలిగా పని చేస్తోంది.

2 లో..





## కొండగట్టు అంజన్న హుండీ లెక్కింపులో

# గోల్‌మాల్

- ఆలయ ఫౌండర్ ట్రస్ట్ చైర్మన్ పై కమిషనర్‌కు ఫిర్యాదు
- విచారణ జరిపించాలని ఎండోమెంట్ కమీషనర్‌కి ఫిర్యాదు చేసిన ధర్మకర్త, సర్పంచ్

2లో...

**మల్యాల, ప్రభాత వార్త:** ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానంలో ఈనెల 9న జరిగిన హుండీ ఆదాయం లెక్కింపులో ఆలయ ఫౌండర్ ట్రస్టీగా కొనసాగుతున్న తిరుక్కొవెల మారుతి స్వామి తీరుపై ధర్మకర్తల మండలి సభ్యులు జున్ను సురేందర్ తో పాటు ముత్యంపేట గ్రామ సర్పంచ్ బద్దం తిరుపతి రెడ్డిలు గురువారం ఎండోమెంట్ కమీషనర్ అనిల్ కుమార్ కి ఫిర్యాదు చేశారు. కొండగట్టు అంజన్న ఆలయంలో శ్రీ స్వామివారిని దర్శించుకుని ఎందరో భక్తులు నగదు, బంగారు, వెండి అభరణాలను కానుకలుగా హుండీలో వేస్తారు.

### లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన

## పంచాయతీ సెక్రటరీ

- ఇళ్ల పర్మిషన్ కోసం రూ.30 వేల డిమాండ్
- రూ.20 వేలు రెడ్ హ్యాండేడ్‌గా పట్టుకున్న అధికారులు
- వివరాలను వెల్లడించిన ఏసీబీ డీఎస్పీ రమణమూర్తి



3లో...

### మద్యం మత్తులో

## గొడవ

### ఒకరి మృతి

**కరీంనగర్ క్రైమ్ ప్రభాతవార్త:** కరీంనగర్ పట్టణంలో వైన్స్ పర్మిట్ రూమ్‌ల వద్ద ఈ మధ్యకాలంలో జరుగుతున్న గొడవలు హత్యలకు కారణం అవుతున్నాయి. గత వారం రోజుల క్రితం నగరంలోని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న పర్మిట్ వైన్స్ రూమ్‌లో జరిగిన గొడవ కాస్త పెద్దగా మారి ఒక వ్యక్తి దారుణ హత్యకు గురికావడానికి కారణమైంది.

9లో...

### పురపాలక శాఖ మంత్రి పర్యటన ఏర్పాట్లను

## పగడ్బందీగా చేపట్టాలి

జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.గోపి

**కరీంనగర్ ప్రభాతవార్త:** రాష్ట్ర ఐటీ, పురపాలక శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు శుక్రవారం జిల్లాలో పర్యటించనున్నందున ఏర్పాట్లను పగడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.గోపి అధికారులను సూచించారు.

2 లో..



# కొండగట్టు అంజన్న హుండీ లెక్కింపులో గోల్‌మాల్

మొదటి పేజి తురువాయి..

హుండీల ఆదాయాన్ని ఆలయ అధికారులు, ధర్మకర్తల మండలి ఎండోమెంట్ అధికారుల సమక్షంలో విప్పి, నగదు, వెండి బంగారు కానుకలను వేర్వేరుగా చేసి ఆదాయాన్ని లెక్కిస్తారు. అయితే ఈ క్రమంలో ఈనెల 9న జరిగిన లెక్కింపులో ఆలయ ఫౌండర్ ట్రస్టీగా కొనసాగుతున్న మారుతి తన చేతివాటం ప్రదర్శించారని స్వయానా కొండగట్టు ధర్మకర్తల మండలి సభ్యులు జున్ను సురేందర్ తో పాటుగా ముత్యంపేట సర్పంచ్ బద్ధం తిరుపతి రెడ్డిలు ఆలయ ఈవోకి ఫిర్యాదు చేశారు. దీంతో ఒక్కసారిగా హుండీ లెక్కింపు లో జరుగుతున్న భారీ అవకతవకల బాగోతం తెరపైకి ఎక్కింది. లెక్కింపు సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ బంగారు వస్తువులు కలిగిన టబ్బును తన దగ్గరికి తీసుకుని అందులో బంగారు వస్తువులను కాజేసి అక్కడి నుండి బయటకు వెళ్ళిపోయారని ఆరోపిస్తూ వారు ఈవోకి ఫిర్యాదు చేశారు. సంఘటన సిసి ఫుటేజీలను పరిశీలిస్తే బాగోతం బయటపడుతుందని వారు పేర్కొన్నారు. అంతేకాకుండా ఈ విషయంలో ఆలయ ఈవో ఎండోమెంట్ కమీషనర్ దృష్టికి తీసుకెళ్ళి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినప్పటికి గురువారం ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు జున్ను





సురేందర్, ముత్యంపేట సర్పంచ్ బద్ధం తిరుపతి రెడ్డిలు నేరుగా హైదరాబాద్ వెళ్ళి ఎండోమెంట్ కమీషనర్ అనిల్ కుమార్ ని కలిసి ఇక్కడ జరిగిన చోరికి సంబంధించిన వివరాలను వెల్లడించి చైర్మన్ మారుతి స్వామిని పదవి నుండి తప్పించి చర్యలు తీసుకోవాలని కోరినట్లు ధర్మకర్త సురేందర్, సర్పంచ్ తిరుపతి రెడ్డిలు మీడియాకు తెలిపారు.



**చైర్మన్ ను పదవి నుండి తొలగించి చర్యలు తీసుకోవాలి**

**కొండగట్టు డైరెక్టర్ జున్ను సురేందర్**

కొండగట్టు ఆలయ హుండీ లెక్కింపులో ఫౌండర్ ట్రస్ట్ చైర్మన్ మారుతి చేతివాటం ప్రదర్శించడంతో అతన్ని పదవి నుండి తొలగించాలని కొండగట్టు ఆలయ ధర్మకర్త జున్ను సురేందర్ డిమాండ్ చేశారు. ఆలయ సిసి ఫుటేజీను పరిశీలించి చర్యలు తీసుకోవాలని ఎండోమెంట్ కమీషనర్ ను కోరగా ఆయన దానిపై స్పందించి విచారణ జరుపుతామని హామీ ఇచ్చారని సురేందర్ తెలిపారు.

# మైనర్ బాలికపై నలుగురు వ్యక్తుల గ్యాంగ్ రేప్

మొదటి పేజి తురువాయి..

ఈ నెల 14న మధ్యాహ్నం 3గంటల ప్రాంతంలో బాలిక పని చేసే ఇంటికి కాంట్రాక్టర్ వద్ద పని చేసే యువకుడు కూలి డబ్బులు చెల్లిస్తానని మాయ మాటలు చెప్పి నిర్మానుష్య ప్రదేశానికి తీసుకెళ్లి నలుగురు వ్యక్తులు అత్యాచారం చేసి అర్ధరాత్రి 12గంటల ప్రాంతంలో తనను పని ప్రదేశం వద్ద వదిలేసి వెళ్లినట్లు మైనర్ బాలిక వాయిస్ రికార్డులో తెలిపింది. బాలికను పెద్దపల్లి ప్రాంతానికి చెందినట్లుగా భావిస్తున్న నలుగురు యువకులు అత్యాచారం చేసినట్లు సహచర కూలీలకు బాధితురాలు తెలుపుతుండగా తోటి కూలీలు వాయిస్ రికార్డు చేశారు. ఊహించని సంఘటనకు భయభ్రాంతులకు గురైన బాధితురాలి కుటుంబం పెద్దపల్లిని విడిచి బొలెరో వాహనంలో మధ్యప్రదేశ్‌కు వెళ్తున్న క్రమంలో మార్గం మధ్యలో అత్యాచారానికి గురైన బాలిక చనిపోయినట్లు తోటి కూలీలు పేర్కొన్నారు. రామగుండం పోలీస్ కమిషనర్ రెమా రాజేశ్వరీ ఆదేశాల మేరకు పెద్దపల్లి డిసిపి వైభవ్ గైక్వాడ్, ఎసిపి ఎడ్ల మహేష్, సిఐ అనిల్ కుమార్, ఎస్ఐ వెంకటేష్ నిందుతుల ఆచూకి కోసం సమాచారం అందుకున్న పోలీసులు ఈ గ్యాంగ్ రేప్‌కు పాల్పడిన నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని పెద్దపల్లి డిసిపి కార్యాలయంలో వివరాలు సేకరిస్తున్నారు.

**వలస మహిళ కార్మికులపై జరుగుతున్న అఘాయిత్యాలను అరికట్టడంలో విఫలం**

**- పౌర హక్కుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నక్క నారాయణరావు**

వలస మహిళ కార్మికులపై జరుగుతున్న అత్యాచారాలు, హత్యలను అరికట్టడంలో లేబర్, పోలీసు, రెవెన్యూ శాఖలు పూర్తిగా విఫలం అయ్యాయని పౌర హక్కుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నక్క నారాయణ రావు అన్నారు. ఈ మేరకు బాలిక అత్యాచారంపై పౌర



హక్కుల సంఘం, విరసం, ప్రజా పంట్‌లో నిజ నిర్ధారణ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ బాలికపై అత్యాచారం జరగడం బాధాకరమని పేర్కొన్నారు. సదరు మేస్త్రీ వలస కార్మిక కుటుంబాన్ని ఇక్కడ ఉండొద్దని బెదిరింపులకు గురి చేసి పంపారని, అంతేగాకుండా పోలీసు వారు కూడా వలస కార్మికులను నిర్బంధంలోకి తీసుకొని ఈ విషయం ఎవరికీ తెలపవద్దని చెప్పడంలో ఆంతర్యం ఏమిటనీ ప్రశ్నించారు. ఈ అత్యాచార ఘటను ఆయన తీవ్రంగా ఖండిస్తూ, నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఆయన వెంటన రాష్ట్ర సహాయ కార్యదర్శి మాధన కుమారస్వామి, పుల్ల సుచరిత, నారాయణ వినోద్, బండారి రాజలింగు, విప్లవ రచయిత సంఘం నాయకులు బాలస్వామి, రాజయ్య గౌడ్, ప్రజా ఫ్రంట్ కన్వీనర్ గుమ్మడి కొమురయ్య, కో కన్వీనర్ గాండ్ల మల్లేష్ తదితరులున్నారు.

# ప్రభుత్వం ఎఎన్‌ఎంలకు న్యాయం చేయాలి

**-ప్రభుత్వ తీరుపై బిఎస్పీ నేత చిర్ర శంకర్ ధ్వజం**

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :

కాంట్రాక్టు,ఔట్ సోర్సింగ్ ఎఎన్‌ఎంలను రెగ్యులరైజ్ చేయాలని కోరుతుంటే ప్రభుత్వం పెడచెవిన పెడుతుందని చెబుతూ మహిళల ఉసురు పోసుకున్న ఏ నాయకుడు బతికి బట్ట కట్టలేదని బిఎస్పీ జగిత్యాల జిల్లా ఇంచార్జ్ చిర్ర శంకర్ అన్నారు.జగిత్యాల ఆర్డీవో కార్యాలయం ముందు గురువారం ఎఎన్‌ఎంలు రెండవ రోజు సమ్మెలో పాల్గొన్నారు.ఏఐటియుసి అనుబంధంగా ఉన్న రాష్ట్ర ఎఎన్‌ఎంల సంఘం ప్రధాన కార్యదర్శి గాండ్ల మధురిమ ఆధ్వర్యంలో జిల్లాలోని ఔట్ సోర్సింగ్,కాంట్రాక్టు ఎఎన్‌ఎంలు పెద్ద ఎత్తున పాల్గొని ఒంటి కాలిపై నిల్చుని నిరసన తెలిపారు.సమ్మెకు బిఎస్పీ నాయకులు మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా బిఎస్పీ నేతలు మాట్లాడుతూ కెసిఆర్ ప్రభుత్వం చెప్పుకుంటున్న బంగారు తెలంగాణ కాదని ఇది భ్రమల తెలంగాణ అని ఎద్దేవా చేశారు.వైద్య సిబ్బంది న్యాయమైన సమస్యను వెంటనే ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఎలాంటి ఆంక్షలు లేకుండా రెగ్యులరైజ్ చేయాని అంత వరకు సమ్మె కొనసాగిస్తామని మధురిమ తేల్చి చెప్పారు.అనంతరం కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డిని ఎఎన్‌ఎంలు కలిసి మేము చేస్తున్న సమ్మెకు మద్దతు తెలుపాలని మధురిమ ఆధ్వర్యంలో ఎఎన్‌ఎంలు కోరారు.ఈ కార్యక్రమంలో నీరజ,పద్మ,శిరీష,పి.శిరీష,ఉజ్వల,రజిత,స్వరూప,జమున,ప్రమీల,శారద,మేరి,ఎలిజబేత్‌రాణి,రాజేశ్వరి,కోమల,సరోజ,చిలుకమ్మ,జ్యోతి,బిఎస్పీ నాయకులు,ముజహీద్,బొల్లంపల్లి సతీష్‌కుమార్,తోట మహేంధర్,వెంకటేష్, పొనగంటి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



**పురపాలక శాఖ మంత్రి పర్యటన ఏర్పాట్లను**

# పగడ్బందీగా చేపట్టాలి

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.గోపి**

మొదటి పేజి తురువాయి..



వారి పర్యటన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ సిపి, అధికారులతో కలిసి పరిశీలించారు. వి కన్వెన్షన్ హాల్‌లో ఏర్పాట్లు పగడ్బందీగా చేపట్టాలని సూచించారు. అనంతరం అలుగునూరు బ్రిడ్జిపై ఉన్న సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని కలెక్టర్ సందర్శించారు. అక్కడ ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ సుబ్బారాయుడు, అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, ఏసిపి ప్రతాప్, చేనేత జౌళి శాఖ ఆరెడ్డి అశోక్‌రావు, ఆర్డీఓ మహేశ్వర్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా ఆరోగ్యానికి రుతుప్రేమ

**- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ - రుతు ప్రేమ కార్యక్రమంపై శిక్షణ**

మొదటి పేజి తురువాయి..

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** మహిళా ఆరోగ్యానికి రుతు ప్రేమ కార్యక్రమం ఎంతో దోహద పడుతుందని, మానవ ప్రక్రియను శాసించే పవిత్రమైన ప్రక్రియ రుతు చక్రం అని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆశా కార్యకర్తలకు రుతుప్రేమపై నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడారు. మానవ ప్రక్రియను శాసించే పవిత్రమైన ప్రక్రియ రుతు చక్రమని, దీనిపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని, నెలసరిపై ఉన్న అపోహలు తొలగించేందుకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని కలెక్టర్ అన్నారు. రుతుస్రావంపై అవగాహన కల్పించే దిశగా సిద్దిపేట జిల్లాలో రాష్ట్ర ఆర్థిక వైద్య ఆరోగ్య శాఖ మంత్రి ఆధ్వర్యంలో 2021 జూన్ నెలల ప్రారంభించడం జరిగిందని, అనంతరం ఆశా కార్యకర్తలు, ఎఎన్‌ఎంల ద్వారా ప్రతి గ్రామంలో మహిళలకు అవగాహన కల్పించామని కలెక్టర్ అన్నారు. నెలసరి సమయంలో మహిళలు వినియోగించే సానిటరీ ప్యాడ్లు మహిళలు చెత్తలో, డ్రైనేజీల్లో పడేస్తారని, అవన్ని పేరుకొని పోవడం, ఈ వ్యర్థాలు భూమిలో కలిసి పోవాలంటే వందల సంవత్సరాలు పడుతుందని, కాల్చడం వలన పర్యావరణానికి మరింత ప్రమాదమవుతుందని తెలిపారు. సమస్యపై నిపుణుల సలహా తీసుకొని బెంగళూర్‌కు చెందిన పర్యావరణ వేత్తతో లోతైన అధ్యయనం చేయించి, పునర్వినియోగానికి అనువైన డైపర్లు, న్యాప్కిన్లు తయారు చేయడమే ఇందుకు సరైన పరిష్కారమని పర్యావరణ వేత్తలు సూచించారని, అలా రుతుప్రేమ కార్యక్రమం ప్రారంభమైందని తెలిపారు. ముందుగా ఆశా కార్యకర్తలు, ఎఎన్‌ఎంలు ఆ పద్ధతులు వాడాలని, అనంతరం గ్రామీణ ప్రజలకు అవగాహన కల్పించాలని కలెక్టర్ తెలిపారు. అనంతరం ర్యాష్ ఫ్రీ, క్యాష్ ఫ్రీ, ఫీల్ ఫ్రీ నినాదంతో మహిళలకు బాలికలకు రుతు స్రావ శానిటరీ కప్స్, బట్ట డైపర్లు, ప్యాడ్లు వినియోగంపై బెంగళూర్ నుంచి వచ్చిన ట్రైనర్లు అవగాహన కలి ్పంచారు. కార్యక్రమంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ కృపాబాయి, బెంగళూర్ నుంచి వచ్చి స్టోన్ సూప్ ట్రస్ట్ ట్రైనర్లు పద్మశ్రీ మహేష్, మాలిని పరిమార్, డిప్యూటీ డిఈఎంఓ వెంకటేశ్వర్లు, ఆశా కార్యకర్తలు, ఎఎన్‌ఎంలు, ప్రోగ్రాం



# లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన పంచాయతీ సెక్రటరీ

**-ఇళ్ల పర్మిషన్ కోసం రూ.30 వేల డిమాండ్**

**-రూ.20 వేలు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్న అధికారులు**

**-వివరాలను వెల్లడించిన ఏసీబీ డీఎస్పీ రమణమూర్తి**

కోనరావుపేట,ప్రభాతవార్త



ఇళ్ల నిర్మాణం పర్మిషన్ కోసం లంచం తీసుకుంటుండగా, రెడ్‌హ్యాండెడ్‌గా గ్రామ పంచాయతీ కార్యదర్శిని ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. గురువారం కోనరావుపేట మండలం సుద్దాల గ్రామంలో ఓ వ్యక్తి నుంచి లంచం రూ.20 వేల నగదను గ్రామపంచాయతీ కార్యదర్శి జగదీష్(దివ్యాంగుడు) తీసుకుం టుండగా వలపన్ని పట్టుకున్నట్లు కరీంనగర్ ఏసీబీ ఇంచార్జ్ డీఎస్పీ రమణమూర్తి పేర్కొన్నారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన బండారి ఓబేలు, తన తండ్రి బండారి బాలయ్యలు ఇళ్ల నిర్మాణాల కోసం గత మూడు నెలలుగా పంచాయతీ కార్యదర్శి చుట్టూ తిరుగుతున్నారు. నలా కనెక్షన్ తీసుకున్నప్పటికి, ఇళ్ల నిర్మాణాల కోసం పర్మిషన్ ఇవ్వాలని పలు మార్లు అడిగిన పట్టించుకోలేదన్నారు. కట్టుకున్న ఇళ్లను పర్మిషన్ లేదని జేసీబీతో కూల్చివేతకు పాల్పడాతమని బెదిరింపులకు పాల్పడినట్లు తెలిపారు. దీంతో ఇళ్ల పర్మిషన్ తీసుకుంటానని కార్యదర్శి జగదీష్ దగ్గరకు ఓబేల్ వెళ్లాడు. రూ.30 వేలు ఇస్తేనే పర్మిషన్ ఇవ్వడం జరుగుతుందని తేల్చిచేప్పాడతు. బాధితుడు తమను సంప్రదించాడని అన్నారు. ఈ నెల 14న జగదీష్‌కు రూ.10 వేలు నగదును ముట్టజెప్పడంతో, మిగితావి రైతు వేధిక రూ.20 వేలు ఇచ్చే సమయంలో వలపన్ని పట్టుకున్నామన్నారు. అందులో నుంచి రెండు ఇళ్లకు ప్రభుత్వ రుసుము రూ.7 వేలు ముట్టగా, మిగితావి లంచడం డబ్బులుగా గుర్తించామన్నారు. అదేవిధంగా కార్యదర్శి ప్రమేయంతో పాటు ఎంపీవో పాత్ర ఏదైనా ఉందా అని సమగ్ర విచారణ చేపట్టి, చర్యలు తీసుకుంటామన్నారు. కాగా కార్యదర్శిని లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకోవడం మండలంలో చర్చనీయాంశంగా మారింది. గతంలో రెవెన్యూ కార్యలయంలో ఆర్ఐగా విధులు నిర్వహిస్తున్న శ్రీకాంత్‌ను, శివంగాళపల్లిలో కార్యదర్శిలు ఏసీబీకి పట్టుపడిన తర్వాత సుద్దాల కార్యదర్శి పట్టుబడడం విశేషం.ఈ దాడుల్లో ఏసీబీ సీఐలు, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

# కోరపల్లిలో బాలవికాస ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:



వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, తమ పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకుని వ్యాధుల బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని డాక్టర్ తేజస్విని, డాక్టర్ నిక్కత్ గ్రామస్థులకు సూచించారు. జమ్మికుంట మండలంలోని కోరపల్లి గ్రామంలో హన్మకొండ లక్ష్మి నరసింహ హస్పటల్ వైద్యులతో కలిసి బాలవికాస ఆధ్వర్యంలో గురువారం ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. లక్ష్మి నరసింహ హస్పటల్ వైద్యులు 189 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. లక్ష్మి నరసింహ హస్పటల్ డాక్టర్లు డాక్టర్ తేజస్విని, డాక్టర్ నిక్కత్ లు మాట్లాడుతూ.... వానకాలంలో వ్యాపించే వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వానాకాలంలో డెంగ్యూ, మలేరియా వంటి ప్రమాదకరమైన వ్యాధులు ప్రబలే అవకాశాలు ఉన్నందున ప్రజలు తమ పరిసర ప్రాంతాలలో నీటి విలువ ఉండకుండా చూసుకోవాలని, అనునిత్యం పరిసరన ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకుంటూ వ్యాధుల బారిన పడకుండా తగు జాగ్రత్తలు చేపట్టాలని అన్నారు. ముఖ్యంగా వర్షాకాలంలో పిల్లలకు, వృద్ధులకు ఎక్కువగా అంటువ్యాధులు సోకే అవకాశాలు మెండుగా ఉంటాయని ఒకరి నుండి మరొకరికి వ్యాధులు సోకకుండా ఉండేందుకు సామాజిక దూరాన్ని పాటిస్తూ ఎప్పటికప్పుడు పరిశుభ్రత పాటిస్తూ ఏమైనా వ్యాధీ లక్షణాలు కనిపిస్తే వెంటనే డాక్టర్ ను సంప్రదించాలని వారు సూచించారు. ప్రజలు తమ పరిసర ప్రాంతాల్లో వర్షపునీరు నిలువ ఉండకుండా చూసుకోవాలని నీరు నిల్వ ఉన్నట్లయితే వాటిల్లో దోమలు అధిక మొత్తంలో గుడ్లు పెట్టి వాటి సంతాన ఉత్పత్తిని పెంచుకుని వ్యాధులకు కారకాలుగా మారే ప్రమాదం ఉందని, అలా జరగకుండా ఎప్పటికప్పుడు తమ ప్రాంతాలలో పారిశుద్ధ్యం కార్యక్రమాలను నిర్వహించుకుంటూ ప్రజల ప్రాణాలను రక్షించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కోరపల్లి గ్రామ సర్పంచ్ రమా రాజయ్య, ఎంపిటిసి కడవెరుగు మమత మోహన్, హన్మకొండ లక్ష్మి నరసింహ ఆసుపత్రి వైద్యులు తేజస్విని, నిక్కత్, పిఆర్ఓలు సుభాష్, శ్రీకాంత్, బాల వికాస జమ్మికుంట సెంటర్ మేనేజర్ పబ్బు సులోచన, కో ఆర్డినేటర్లు సంధ్య, సరోజన, సుమలత తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ విద్యార్థుల అనుభవంపై రైతులకు అవగాహన

రుద్రంగి, ప్రభాత వార్త:

రుద్రంగి మండల కేంద్రంలో గ్రామీణ వ్యవసాయ కృషి అనుభవ కార్యక్రమంలో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లాలోని జిల్లెల బాబు జగ్జీవన్ రాం వ్యవసాయ కళాశాలకు చెందిన విద్యార్థులు రుద్రంగి మండల కేంద్రంలో పర్యటించి వారి అనుభవాలను, గ్రామ స్థితి గతులను, పంటలు, వ్యవసాయ కాలచక్రం, సమస్యలను గురువారం మండల కేంద్రంలోని రైతు వేదికలో చిత్రపటాలు వేసి రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ... విద్యా ప్రణాళికలో భాగంగా అచరణాత్మక జ్ఞానాన్ని పొందేందుకు ప్రయత్నం చేస్తున్నామన్నారు. గ్రామంలో రైతులు పండిస్తున్న పంటల విధానం పై అవగాహన పెంచుకోవడంతో పాటు తమకు తెలిసిన మెలకువలను రైతులకు వివరించడం జరుగుతుందన్నారు. రుద్రంగిలో 60 శాతం మంది, 25 శాతం పత్తి, 10 శాతం మొక్కజొన్న, 5 శాతం కూరగాయాలు పండిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు సమితి మండల అధ్యక్షులు కేసిరెడ్డి నర్సరెడ్డి, రైతు బంధు సమితి గ్రామ అధ్యక్షుడు అల్లూరి రాజిరెడ్డి, వ్యవసాయ కళాశాల విద్యార్థులు మౌనిక, మనీషా, అనూష, ధన్విక్ష, నహిద్, పర్విన్, నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# మండల ఎన్ఎస్‌యుఐ అధ్యక్షులుగా గౌతమ్‌గౌడ్

గంభీరావుపేట, ప్రభాతవార్త:



మండల ఎన్ఎస్‌యుఐ అధ్యక్షులుగా గడ్డమీది గౌతమ్‌గౌడ్‌ను నియమితులయ్యారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హమీద్ అధ్యక్షతన గురువారం గంభీరావుపేట మండల కేంద్రంలో సమావేశమయి గౌతమ్‌గౌడ్‌ను మండల అధ్యక్షులుగా నియమిస్తున్నట్లు జిల్లా ఎన్ఎస్‌యుఐ అధ్యక్షుడు వెల్పుల సాయిప్రసాద్ యాదవ్ ప్రకటించారు. ఇట్టి కార్యక్రమంలో పట్టణశాఖ అధ్యక్షులు పాపగారి రాజు, ఎస్సీ సెల్ అధ్యక్షుడు పంతం సురేష్, నాయకులు ఓరుగంటి నర్సింలు, మేడ భాస్కర్, రాజుగౌడ్, సాత్విక్, గౌస్, అనాకలతో పాటు తదితదులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి పరామర్శ

కథలాపూర్, ప్రభాతవార్త

మండలంలోని సిరికొండ గ్రామానికి చెందిన సుదవేని రవిగౌడ్ అనారోగ్యంతో బాధపడుతున్నాడు. కాగా ఆయన కుటుంబాన్ని జిల్లా పరిషత్ మాజీ చైర్మెన్, బీజేపీ నాయకురాలు తుమ ఉమ పరామర్శించి, ఆరోగ్యస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు బద్రి సత్యం, మల్యాల శ్రీనివాస్, కాసోజి ప్రతాప్, మారుతి, వెంకటేష్, శ్రీనివాస్, రాహుల్, ప్రమోద్, నవీన్, లింబాద్రి పాల్గొన్నారు.



## నేరాలు-దారుణాలు

# క్రిమిసంహారక మందు తాగి వ్యక్తి మృతి

గొల్లపల్లి,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం రాఘవపట్నం గ్రామానికి చెందిన మార్కం అంజయ్య (46),బుధవారం నాడు తన వ్యవసాయ పొలానికి నీళ్ల పెట్టడానికి వెళ్లి సుమారు మధ్యాహ్నం 2 గంటల సమయంలో క్రిమి సంహారక మందు త్రాగి పడి ఉండగా,అదే గ్రామానికి చెందిన ఊట్కూరు శ్రీనివాస్‌రెడ్డి అంజయ్య భార్య అయిన మార్కం వజ్రవ్వకు ఫోన్ చేసి తెలుపగా చికిత్స నిమిత్తం అంజయ్యను జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు.కాగా గురువారం ఉదయం ఒకటిన్నర గంటలకు చికిత్స పొందుతూ అంజయ్య మరణించాడు.మృతుడి భార్య మార్కం వజ్రవ్వ ఫిర్యాదు మేరకు గొల్లపల్లి ఎస్సై ఎ.నరేష్‌కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# క్రిమి సంహారక మందు తాగి యువకుడి ఆత్మహత్య

ధర్మపురి,ప్రభాతవార్త :



ధర్మపురి మండలం రాయపట్నం గ్రామానికి చెందిన అప్పని ప్రశాంత్ (26) అనే యువకుడు కుటుంబ తగాదాల కారణంతో క్రిమిసంహారక మందు తాగి గురువారం ఆత్మహత్యకు పాల్పడ్డాడు.స్థానిక ఎస్సై దత్తాద్రి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.గత కొంతకాలం నుండి ప్రశాంత్‌కు తన భార్యతో పాటు భార్య బంధువులతో గొడవలు ఉండగా వారందరూ కలిసి ప్రశాంత్‌ను ఆత్మహత్యకు పాల్పడేలా ప్రేరేపించడంతో క్రిమిసంహారక మందు తాగాడు.గమనించిన కొందరు కరీంనగర్ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మరణించాడు.ప్రశాంత్ ఆత్మహత్య చేసుకోవడానికి ప్రేరేపించిన భార్య అనూషతో పాటు,మరో నలుగురు వ్యక్తులైన బొప్పు వరుణ్,బోడకుంట చంద్రమౌళి,బొప్పు సత్తవ్వ,నలిమెల సూరమ్మలపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

# ఉపాధ్యాయ బదిలీలు పదోన్నతులు వెంటనే చేపట్టాలి

గంభీరావుపేట, ప్రభాతవార్త



ప్రభుత్వం చొరువ చూపి స్టే వెకేట్ చేసి ఉపాధ్యాయ బదిలీలు, పదోన్నతులు వెంటనే చేపట్టాలని జిల్లా టీఆర్‌టీఎఫ్ ప్రధాన కార్యదర్శి బుర్ర కృష్ణప్రసాద్‌గౌడ్ డిమాండ్ చేశారు. గురువారం గంభీరావుపేట మండలంలోని వివిధ పాఠశాలలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో గణనీయంగా పెరుగుతున్న విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఉపాధ్యాయ బదిలీలు, పదోన్నతులు చేపట్టి ఉపాధ్యాయుల పోస్టులను భర్తిచేయాలన్నారు. విద్యార్థులకు న్యాయమైన విద్యను అందించాలంటే పాఠశాలలో నెలకొన్న ఖాళీ పోస్టులు భర్తిచేసి, మన ఊరు మన బడి, మనబస్తీ మనబడిని అన్ని పాఠశాలలకు విస్తరింపచేసి మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. ఉన్నత పాఠశాలలో సబ్జెక్ట్ టీచర్ల కొరత తగ్గించడానికి ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించాలని కోరారు. సీపీఎస్ విధానం రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరారు. కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షులు ముత్తయ్యగారి నాగరాజు, నాయకులు మారుపాక బాల ఎల్లయ్య, శనిగరం రామచంద్రం కొమురయ్య, శనిగరం బాల్‌రాజులతో పాటు పలువురు పాల్గొన్నారు.

# అర్హులైన వారికి డబుల్ బెడ్‌రూం ఇవ్వాలి

కోరుట్ల, ప్రభాతవార్త



భారతీయ జనతా పార్టీ పట్టణాధ్యక్షుడు దాసరి రాజశేఖర్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల మెనిఫెస్టోలో ఇచ్చిన హామీలు వెంటనే నెరవేర్చాలని కోరుతూ స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి, తహశీల్దార్ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇండ్లు లేని అర్హులైన వారికి డబుల్‌బెడ్ రూం ఇవ్వాలని, నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించి, ఖాళీలను వెంటనే భర్తీ చేయాలన్నారు. విద్యార్థులకు ఫీజు రియంబర్స్‌మెంట్‌ని వెంటనే చెల్లించాలని, మహిళలకు పావలా వడ్డీ రుణాలు వెంటనే ఇవ్వాలన్నారు. దళితులకు మూడు ఎకరాల భూమిని భూమిలేని వారికి కేటాయించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పదాధికారి ఇందూరి తిరుమలవాసు, సుదవేణి మహేష్, పట్టణాధ్యక్ష, కార్యదర్శులు పోతుగంటి శ్రీనివాస్, మెలుమూరి రాజమురళి, కౌన్సిలర్ మాడవేని నరేష్, మండల ఇంచార్జీ యాదగిరి బాబు, మండలాధ్యక్షుడు పంచిరి విజయ్, అధ్యక్షుడు ఆకుల రంజిత్, పీసరి నర్సయ్య, మాసం ప్రసాద్, పీసరి అనీల్, వెంకటేష్, రాజు, నారాయణరెడ్డి, రాజేందర్, శరత్, తోట రాజేష్, అశోక్, అక్మాల్, కలాల సాయిచంద్, సాగర్, రాజశేఖర్, సాయికుమార్, సాయి, నరేష్, నవీన్, వెంకటేష్, రంజిత్, రమణ, మణిదీప్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

**రాయికల్‌లో...**

రాయికల్: బీఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలపై రాయికల్ తహశీల్దార్ కార్యాలయం ముందు బీజేపీ నాయకులు, కార్యకర్తలు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ మాజీ చైర్మెన్ బోగ శ్రావణి మాట్లాడుతూ డబుల్‌బెడ్ రూం ఇండ్లు వెంటనే కట్టించి ఇవ్వాలన్నారు. మన తెలంగాణని బంగారు తెలంగాణ చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలను వంచిస్తోందన్నారు. నిరుద్యోగులకు ఖాళీలు ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయకుండా విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటున్నారన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో పథకాల పేరిట ఆందోళనకు గురి చేసి మీ సేవ సెంటర్లు, తహశీల్దార్ కార్యాలయాల చుట్టు తిప్పుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణాధ్యక్షుడు కల్లెడ ధర్మపురి, మండలాధ్యక్షుడు అన్నవేణి వేణు, నాయకులు మచ్చ నారాయణ, సాంబార్ కళావతి, పన్నాటి తిరుపతిరెడ్డి, తిరుపతినాయక్, మల్లేశం, మహేష్, భూమేష్, రవి, సంజీవ్, సతీష్, రామేశ్వరి, రామకృష్ణ, సుమన్, రవి, నర్సయ్య, సాయిరాజ్, శంకర్, నర్సయ్య, శ్రీనివాస్, భూమేశ్వర్, మల్లీశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజలకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళ మంజూరు చేయాలి

**మానకొండూర్, ప్రభాతవార్త, ఆగస్టు 17 :**
మానకొండూర్ తహసీల్దార్ కార్యాలయం ఎదుట బీజేపీ మండల అధ్యక్షుడు రాపాక ప్రవీణ్ ఆధ్వర్యంలో పేద ప్రజలందరికి డబుల్ బెడ్ రూమ్‌లు మంజూరు చేయాలని గురువారం ధర్నా చేపట్టారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు గుర్రాల వెంకటరెడ్డి, జిల్లా కార్యదర్శి రంగు భాస్కరాచారి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఇల్లు లేని ప్రతి పేదవారికి డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళు మంజూరు చేస్తామని హామీ ఇచ్చి నేటివరకు అమలు చేయలేదని ఆరోపించారు. పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళు ఇవ్వకుండా గృహలక్ష్మి పేరుతో కొత్త నాటకానికి తెరలేపడం విడ్డూరంగా ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి ఆవాస్ యోజన ద్వారా ఇచ్చిన ఇళ్లను ఎందుకు కట్టివ్వడం లేదో తెలిపాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అర్హులందరికి డబుల్ బెడ్ రూమ్‌లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం మానకొండూర్ తహసీల్దార్ రాజుకు మండల బీజేపీ పార్టీ నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యుడు రావుల శంకరచారి, లక్ష్మణచారి, మండల ప్రధాన కార్యదర్శి సొన్నాకుల శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షుడు కత్తి ప్రభాకర్‌గౌడ్, శీలం కుమార్‌యాదవ్, బీజేవైఎం మండల అధ్యక్షుడు భాషబోయిన ప్రదీప్‌యాదవ్, కిసాన్‌మోర్చా మండల అధ్యక్షుడు అడప రవి, ఎస్సి మోర్చా మండల అధ్యక్షుడు అరెల్లి శ్రీహరి, నాయకులు బొద్దు సాయిలు, ఎదులాపురం అశ్విన్‌తేజ, ఆసరి రమేష్‌యాదవ్, చొప్పరి అశోక్, కొండ్ర వరప్రసాద్, బైరగోని అంజి, కోమల్ల తిరుపతి, కాల్వ సాయి, కిరణ్, సది పాల్గొన్నారు.



## మాకు న్యాయం చేయాలని బాధితుల గోడు

మానకొండూర్, ప్రభాతవార్త, ఆగస్టు 17 :



తమభూమిని అక్రమంగా పట్టా చేసుకున్న తన మేనమామ ముత్యాల శ్రీనివాసరెడ్డిపై కఠినంగా శిక్షించి మాభూమి మాకు ఇప్పించాలని మానకొండూర్ కేంద్రానికి చెందిన అన్నాడి రాజిరెడ్డి, వారి కుమారులు విలేకరుల సమావేశంలో మాకు న్యాయం చేయాలని గోడు వెళ్లబోసుకున్నారు. శనివారం మండల కేంద్రంలోని హోటల్‌లో ఏర్పాటుచేసిన సమావేశంలో అన్నాడి రాజిరెడ్డి, కుమారుడు తిరుపతిరెడ్డి కుటుంబాలు సభ్యులందరు కలిసి మాట్లాడుతూ మండలంలోని చెంజర్ల గ్రామానికి చెందిన ముత్యాల శ్రీనివాస్‌రెడ్డి మాకుటుంబ సభ్యులు అన్నదమ్ముల మధ్య చిచ్చుపెట్టి వారి మాయమాటలతో మమ్ములను నమ్మించి మావద్ద నుండి పదిలక్షల రూపాయలు, మాతల్లి వజ్రమ్మ పేరు మీద ఉన్న రెండు ఎకరాల 18గుంటల భూమిని మీనాన్న పేరున వద్దని ఉన్న భూమిలో మీరిద్దరు అన్నదమ్ములు చెరిసగం రిజిస్ట్రేషన్ చేయించుకోమని శ్రీనివాస్‌రెడ్డి, ఆయనతో ముత్యాల రాజు మాయమాటలు చెప్పి ఇద్దరు అన్నదమ్ములను విడగొట్టారు. కొంతకాలం తర్వాత అన్నదమ్ములు ఒక్కటి అవడంతో జరిగిన సంఘటనపై అన్నదమ్ములు చర్చించుకోవడంతో తన మేనమామ ముత్యాల శ్రీనివాస్‌రెడ్డి మోసం చేసి విలువగల భూమిని రిజిస్ట్రేషన్ చేపించుకున్నారని బాధితులు ఆరోపించారు. ముత్యాల శ్రీనివాస్‌రెడ్డిపై జిల్లా అనుపాధికారులకు ఫిర్యాదు చేయగా ఆయనపై కేసు నమోదు కూడా అయిందని తెలిపారు. తమభూమిని మాపేరు మీద రిస్ట్రేషన్ చేపించి తమకు న్యాయం చేయాలని ముత్యాల శ్రీనివాస్‌రెడ్డి బాధితులు కోరారు. ముత్యాల శ్రీనివాస్‌రెడ్డి బాధితులు చాలామంది ఉన్నారని తెలిపారు. ఈ సమావేశంలో కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## కెసిఆర్, దాసరి ఫోటోలకు పాలాభిషేకం

ఎలిగేడు,ప్రభాతవార్త :




ఎలిగేడు మండలం లాలపల్లి నుండి పెద్దాపూర్ వరకు రెండు కిలోమీటర్లు ఒక కోటి 65 లక్షలతో బీటీ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రికి కే.చంద్రశేఖరరావు నిధుల మంజూరు కి కృషి చేసిన పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి చిత్రపటాలకు గురువారం లాలపల్లె గ్రామంలో పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లగా మరమ్మతుకు నోచుకొని రోడ్డుకు నిధులు మంజూరు చేసినందుకు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి స్రవంతి మోహన్‌రావు,జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మండిగా రేణుక రాజ నరసయ్య,టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు బైరెడ్డి రామిరెడ్డి,నాయకులు బద్దం తిరుపతిరెడ్డి,కొప్పెర మల్లారెడ్డి,పెద్ది రాజేశ్వర్ దిలీశ్వర్‌రెడ్డి,సంజీవరెడ్డి, బాసంపెల్లి రాజేశం,బాపిరెడ్డి,కృష్ణస్వామి,కిషన్‌రెడ్డి, లింగారెడ్డి, రాజేశ్వర్ ఒడ్డెలతో పాటు గ్రామస్థులు పాల్గొన్నారు.

## గాలికుంటు వ్యాధి టీకాలు

**కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :**
కాల్వశ్రీరాంపూర్ మండలంలోని పెద్దంపేట లక్ష్మీపురం గ్రామంలో గురువారం పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు వేశారు. 260 పశువులకు టీకాలు వేసినట్లు మండల పశువుల డాక్టర్ సురేష్ తెలిపారు. రాకుండా పశువులు ఉండే పాక ఈ వ్యాధి రాకుండా శుభ్రంగా ఉండాలని ఆయన తెలిపారు. ఈ కార్యాక్రమంలో ఆయనతో పాటు ఆయా గ్రామాల సర్పంచుల్ల బండ రవీందర్‌రెడ్డి,ఓదెల రవి తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్ల వార్త



## ప్రొసిడింగ్‌ల అందజేత

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:



మండలంలోని సంగెం,నాగులపేట,గుమ్లాపూర్,వెంకటాపూర్ గ్రామాల పలు పనుల అభివృద్ధి కోరకు బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కల్వకుంట్ల సంజయ్ గురువారం ప్రొసిడింగ్‌లను అందజేశారు. బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు6 గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా సీఎం కృషి చేస్తున్నారని కల్వకుంట్ల సంజయ్ అన్నారు. కార్యక్రమంలో ఎంపిపి తోట నారాయణ, జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షుడు దారిశెట్టి రాజేష్,రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు చీటి వెంకట్రావ్,సర్పంచులు చెప్యాల నర్సయ్య,కేతిరెడ్డి భాస్కర్‌రెడ్డి, యాదగిరి అమ్మాయి,తోట శారదలింగారెడ్డి,పీఏసీఎస్ చైర్మెన్ సింగిరెడ్డి నర్సారెడ్డి,సుధగోని భూమయ్య,సంఘాల సభ్యులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## కేపీఎస్ ప్రిన్సిపాల్‌కి ది లీడ్ ఆచార్య అవార్డు

కోరుట్ల, ప్రభాతవార్త



లీడ్ పబ్లిషర్స్ దేశ వ్యాప్తంగా లీడ్ స్కూల్స్ 2022-23సంవత్సరానికి గానూ సంబంధించి స్కూల్ స్థాయిలో ఉత్తమ ప్రాక్టిసింగ్ అ ఆడ్ ఇంప్లిమెంటేషన్ ఆధారంగా నిర్వహించిన ఇండియన్స్ లార్జెస్ట్ ప్రిన్సిపాల్ రిజిస్ట్రేషన్ అవార్డు యందు తెలంగాణ జోనల్ విభాగంలో కోరుట్ల పబ్లిక్ స్కూల్ తెలంగాణ జోనల్ విన్నర్‌గా నిల్వగా కోరుట్ల పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్, ప్రిన్సిపాల్ గుజ్జేటి వెంకటేష్‌కు లీడ్ టీం ఏఈఎం ఐశ్వర్య మేడమ్ చేతుల మీదుగా దా లీడ్ ఆచార్య అవార్డు, సర్టిఫికేట్, మెమొంటో అందజేశారు. ఈ అవార్డు తీసుకోవడం గర్వంగా ఉందన్నారు.

## అక్రమ అరెస్టులపై నిరసన

రాయికల్, ప్రభాతవార్త



రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ కార్యాలయం ముట్టడి కార్యక్రమంలో పాల్గొన్న సమగ్ర శిక్ష ఉద్యోగుల అక్రమ అరెస్టులకు నిరసనగా మండల విద్యా వనరుల కేంద్రంలో నల్ల రిబ్బన్లను నోటికి కట్టుకొని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా సమగ్ర శిక్ష జాయింట్ యాక్షన్ కమిటీ జిల్లా కార్యదర్శి కుడుకల రవీందర్ మాట్లాడుతూ గత 15సంవత్సరాలుగా సమగ్ర శిక్షలో పనిచేస్తున్న ఉద్యోగులు తమకు సమాన పనికి సమానవేతనం, ఉద్యోగాలను పర్మినెంట్ చేయాలన్నారు. మహిళా ఉద్యోగులకు వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు 180రోజులు ఇవ్వాలన్నారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి కేసీఆర్ స్పందించి సమగ్ర శిక్షణ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీసీఓ వెంకటేశ్వర్‌రావు, కోఆర్డినేటర్ సౌజన్య, మెసెంజర్ రమేష్, సత్యనారాయణ, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ కృష్ణయ్యను అరెస్టు చేయడం అప్రజాస్వామికం

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు,రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్యను పోలీసులు అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తూ జగిత్యాల జిల్లా కేంద్రంలో తహశీల్ చౌరస్తాలో బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మినారాయణ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా ముసిపట్ల లక్ష్మినారాయణ మాట్లాడుతూ సమగ్ర శిక్ష ఒప్పంద ఉద్యోగాలు కెజిబివి,యుఆర్ఎస్ ఉద్యోగుల కనీస వేతనాలను చెల్లించాలని నిన్న విద్యాశాఖ కార్యాలయాన్ని ముట్టడించిన సందర్బంగా ఉద్యోగస్తుల నిరసన కార్యక్రమానికి సంఘీభావం తెలపడానికి వెళ్లిన ఆర్.కృష్ణయ్యను అరెస్టు చేయడం అప్రజా స్వామికం అని వారన్నారు.ఒప్పంద ఉద్యోగుల న్యాయబద్ధమైన డిమాండ్ల పరిష్కారం కోరుతూ వారు చేస్తున్న దీక్షను భగ్నం చేయాలని ప్రయత్నిస్తున్న పోలీస్ చర్యల్ని తీవ్రంగా వ్యతిరేఖించారు.ప్రభుత్వం వెంటనే ఆ ఉద్యోగస్తులను పర్మినెంట్ చేసి ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని ఈ సందర్బంగా డిమాండ్ చేశారు.ఆర్.కృష్ణయ్య ప్రజల మనిషి అని అందుకే ప్రజా ఉద్యమాలలో తన వంతుగా ముందుం టారని ఈ సందర్బంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మి నారాయణ,రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి చింతల గంగాధర్,బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర సహ కార్యదర్శి అలిశెట్టి ఈశ్వరయ్య,జిల్లా యువజన సంఘం అధ్యక్షుడు కొక్కు గంగాధర్,జిల్లా ప్రధాన కార్యదర్శి అనుమల్ల సంజయ్ సామ్రాట్,బిసి సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షులు తిరుపురం రాంచందర్,బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యాక్షుడు జీకూరి శ్రీహరి,బిసి సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షుడు రాపర్తి రవి,కాంగ్రెస్ నాయకులు బండ శంకర్,గొల్లపెల్లి మహిపాల్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు సీనియర్ సిటిజన్ల కృతజ్ఞతలు

జగిత్యాల,ప్రభాతవార్త :



వయోవృద్దులకు,వికలాంగులకు ప్రభుత్వం తరపున సంచార వైద్య వాహనాలను జిల్లాలో ఏర్పాట్లు చేయించిన రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ తరపున ఆ అసోసియేషన్ అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్,సంఘ ప్రతినిధులు ఆయన చిత్రపటానికి పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్బంగా సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ఆద్వర్యంలో శరీర అవయవ దానంపై అవగాహన సదస్సు నిర్వహించారు. గురువారం అరవింద్ నగర్‌లోని పట్టణ అసోసియేషన్ ఆవరణలో జరిగిన ఈ సదస్సులో సీనియర్ సిటిజన్స్ రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్‌కుమార్ మాట్లాడుతూ అవయవ దానంపై ప్రజల్లో మరింత అవగాహన పెరగాల్సిన అవసరం ఉందన్నారు.శరీరంలోని 200 అవయవాలు,కణజాలంను దానం చేయవచ్చన్నారు.కళ్లు,గుండె,కాలేయం,మూత్ర పిండాలు,ఊపిరి తిత్తులు,క్లోమం,పెద్దపేగు, చిన్నపేగు,ఎముకలు,మూలగను దానం చేయ వచ్చన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ ఆదేశాలతో రాష్ట్రంలో జీవన్ దాన్ కార్యక్రమం నిమ్స్‌లో ఏర్పాటు చేశారని,ఆరోగ్యవంతులైన అన్ని వయస్సుల వారు అవయవ దానానికి అర్హులేనని మరొకరికి పునర్జన్మ నూతన జీవిత అవకాశాలు మెరుగుపరిచే విధంగా మానవతా స్ఫూర్తితో మనుషులంతా అవయవదానంకు ముందుకు రావాలని కోరారు.జగిత్యాల పట్టణంలో ప్రముఖ సీనియర్ సిటిజన్స్ రాయంచ ప్రభాకర్,ఆయన భార్య శరీర దానాలకు వారు బ్రతికి ఉండగానే అంగీకారాన్ని తెలిపిన విషయాన్ని గుర్తు చేశారు.వారి కుటుంబ సభ్యులను అభినందించారు.సిని నటుడు జగపతిబాబు ప్రపంచ అవయవ దినోత్సవం అవగాహన సదస్సులో అవయవ దానం చేస్తానని ప్రకటించడం స్ఫూర్తిదాయకమన్నారు.ఈ సదస్సులో సీనియర్ సిటిజన్స్ జిల్లా గౌరవ సలహాదారు జిఆర్ దేశాయ్,ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం,ఉపాధ్యాక్షులు పిసి హన్మంత రెడ్డి,బొల్లం విజయ్,ఎండి యాకూబ్,కోశాధికారి వెలముల ప్రకాష్,కార్యదర్శులు,పి అశోక్‌రావు, జగిత్యాల పట్టణ అధ్యక్షులు పి.సతీష్‌రాజు, కార్యదర్శి మానాల కిషన్,జిల్లా నాయకులు సయ్యద్ యూసుఫ్,ఎండి ఎక్బాల్,మున్సిపల్ కౌన్సిలర్ల ఫోరం జిల్లా అధ్యక్షుడు పంబాల రాంకుమార్,టిబిసి జెఎసి జిల్లా యువజన అధ్యక్షుడు కూసరి అనిల్‌కుమార్,మున్సిపల్ కౌన్సిలర్లు పిట్ట ధర్మరాజు,కూతురు రాజేష్,మాజీ మార్కెట్ డైరెక్టర్ బండారి విజయ్,జిల్లా మహిళా జెఎసి అధ్యక్షురాలు కస్తూరి శ్రీమంజరి,కార్యదర్శి పుప్పాల విజయ,వివిధ యువజన, మహిళా, విద్యార్థి సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# 317 జీవో బాధిత ఉపాధ్యాయుల భాధ్యత పీఆర్టీయు టిఎస్ సంఘానిదే

వెల్గటూర్,ప్రభాతవార్త :



317 జీవో ద్వారా నష్టపోయిన బాధిత ఉపాధ్యాయులను వారి సొంత జిల్లాకు తీసుకువచ్చే బాధ్యత పిఆర్టీయు టిఎస్ సంఘానిదే అని పిఆర్టీయు టిఎస్ జగిత్యాల జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు యాళ్ల అమర్నాథ్‌రెడ్డి,బోయినపెల్లి ఆనందరావు అన్నారు.జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలంలోని కప్పరావుపేట,వెల్గటూర్,గుల్లకోట, కొండాపూర్,ఎండపల్లి, జగదేవుపేట గ్రామంలోని పాఠశాల్లో పిఆర్టీయు టిఎస్ ఆధ్వర్యంలో గురువారం సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 317 జీవో ద్వారా నష్టపోయిన ఉపాధ్యాయులను 2024 మార్చి తర్వాత రిటైడ్ పదోన్నతి పొందిన ఉపాధ్యాయుల ఖాళీలో భర్తీ చేసే విధంగా ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వెల్గటూర్ మండల అధ్యక్షులు చింతపండు నర్సింగం,ప్రధాన కార్యదర్శి నిమ్మ రవి,కార్యదర్శి శ్రీనివాస్,రాష్ట్ర నాయకులు ఎవీన్ రాజు,దాహాగం గణేష్,చీటి భూపతిరావు,శ్రీనివాసరెడ్డి,రాజమల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# కేజీ టు పీజీ విద్యార్థులకు హాస్టల్ వసతి కల్పించాలి

గంభీరావుపేట, ప్రభాతవార్త:



కేజీ టు పీజీ పాఠశాలలోని విద్యార్థులకు హాస్టల్ వసతి కల్పించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లారపు ప్రశాంత్ డిమాండ్ చేశారు. గురువారం గంభీరావుపేట మండలంలోని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సమరభేరివ జీపు జాత కార్యక్రమం నిర్వహించి పలు పాఠశాలలు, కళాశాలలోని సమస్యలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. కేజీ టు పీజీలో చదువుతున్న విద్యార్థులకు హాస్టల్ వసతి లేకపోవడంతో విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. తక్షణం బీసీ హాస్టల్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. స్థానికంగా ఉన్న ఎస్సీ హాస్టల్‌లో విద్యార్థులకు సరైన మౌలిక సదుపాయాలు లేవన్నారు. హాస్టల్‌లో వేడినీరు రావడంలేదని, నాణ్యమైన భోజనం విద్యార్థులకు అందించడంలేదని, మేస్ కాస్మోటిక్ చార్జీలు సరిపోక విద్యార్థులు అవస్థలు పడుతున్నట్లు తమ దృష్టికి వచ్చినట్లు తెలిపారు. పలు గ్రామాలలో నిర్వహించిన జీపు యాత్ర అనంతరం ఎస్ఎఫ్ఐ పక్షాన సమస్యలు జిల్లా కలెక్టర్‌కు తెలియచేసి సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేస్తానని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు మంద అనిల్‌కుమార్, ఉపాధ్యక్షుడు కుర్ర రాకేష్, వేణు, ఆదిత్య, అభిషేక్, రామ్‌చరణ్, సంతోష్,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త

# సీతారామాంజనేయ స్వామివారి విగ్రహ, ధ్వజస్తంభ,శిఖర ప్రతిష్టాపన మహోత్సవం

కొడిమ్యాల,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం చెప్యాల గ్రామంలో గ్రామస్తులు నిర్మించుకున్న శ్రీ సీతారా మాంజనేయ స్వామి ఈనెల 18 శుక్రవారం నుండి 20 ఆదివారం రోజు వరకు శ్రీ సీతారామాంజనేయ స్వామి వారి విగ్రహ ధ్వజ స్తంభ శిఖర ప్రతిస్థాపన మహోత్సవం నిర్వహిస్తున్నట్లు గ్రామ సర్పంచ్ రాజశేఖర్‌రెడ్డి శ్రీరామ సేవా సమితి కమిటీ సభ్యులు తెలిపారు.శుక్రవారం గణపతి పూజ యాగశాల ప్రవేశం,శనివారం రోజున కుంకుమ పూజ,స్థాపిత దేవత హవానములు,ఆదివారం విగ్రహ ప్రతిష్ట,శ్రీ సీతారామ శాంతి కళ్యాణం మూడు రోజుల పాటు భక్తులకు అన్నదానం నిర్వహిస్తున్నామన్నారు.చొప్పకట్ల శ్రీకాంత్‌శర్మ పురోహితుల ఆధ్వర్యంలో జరిగే ప్రతిష్టాపన మహోత్సవం గలదు.గ్రామ ప్రజలు భక్తులు చుట్టుప్రక్కల గ్రామాల భక్తులు ప్రజలు కార్యక్రమంలో పాల్గొనాలని శ్రీరామ సేవా సమితి కమిటీ సభ్యులు తెలిపారు.

# మృతుని కుటుంబానికి భీమా చెక్కు పంపిణీ


ధర్మపురి,ప్రభాతవార్త :



ధర్మపురికి చెందిన కందుల హరీష్ ఇటీవల ప్రమాదవశాత్తు మరణించగా,గాయత్రి బ్యాంకు ద్వారా అందించాల్సిన రూ.1 లక్ష విలువగల భీమా చెక్కును శుక్రవారం బ్యాంక్ అధికారులు రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ చేతులమీదుగా మృతుని కుటుంబ సభ్యులను పంపిణీ చేయించారు.హరీష్‌రోడ్డు ప్రమాదంలో మరణించే కంటే ముందు స్థానిక గాయత్రి బ్యాంకులో ఖాతా తీసుకున్నాడు.సేవింగ్ ఖాతాలో ప్రమాదభీమా కలిగి ఉండడంతో ఇట్టి చెక్కును మృతుని తండ్రికి పంపిణీ చేశారు.కార్యక్రమంలో గాయత్రి బ్యాంక్ మేనేజర్ వొజ్జల మోహన్,డిసిఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి,మున్సిపల్ చైర్‌పర్సన్ సంగి సత్తమ్మ,బ్యాంకు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి ఆధ్వర్యంలో ధర్నా

సారంగాపూర్,ప్రభాతవార్త :



సారంగాపూర్ మండలంలోని అర్హులందరికీ బిసిబంధు,దళితబంధు, డబుల్‌బెడ్ ఇండ్లు వెంటనే అందజేయాలని మండల ఎమ్మార్వో కార్యాలయం ముందు గురవారం ధర్నా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సారంగాపూర్ మండల బిజెపి అధ్యక్షులు ఎండబెట్ల వరుణ్‌కుమార్,జిల్లా మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి పోతుగంటి మమత,మండల బిజెపి కోశాధికారి బొమ్మకంటి ప్రమోద్,జిల్లా కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు ఆకుల పోచన్న,మండల యువ మోర్చా అధ్యక్షుడు దీటి వెంకటేష్,మండల దళిత మోర్చా అధ్యక్షుడు మోదిగం మల్లేష్,మండల యువ మోర్చా ఉపాధ్యాక్షుడు సతీష్,బూత్ అధ్యక్షులు ఊరుమల్ల నగేష్‌రెడ్డి,మారం సతీష్,యేలేటి రంజిత్‌రెడ్డి,నిమ్మల ఉదయ్,బొడ్డుపెల్లి శేఖర్,ఎగ్గె శేఖర్,కిసాన్ మోర్చా నాయకులు ఊరుమల్ల పూర్ణచందర్‌రెడ్డి,యువ మోర్చా కార్యదర్శి సతీష్,యువ మోర్చా మండల కార్యవర్గ సభ్యులు అన్వేష్,రంగపేట బూత్ ప్రధాన కార్యదర్శి తోపారపు రాజు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే రసమయి గెలుపుకోసం కృషి చేస్తాం

**మానకొండూర్, ప్రభాతవార్త, ఆగస్టు 17 :** రాష్ట్ర సాంస్కృతిక సారధి చైర్మన్ మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్ వరుసగా మూడవసారి ఎమ్మెల్యేగా గెలుపుకోసం కృషి చేస్తామని బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు శాతరాజు యాదగిరి అన్నారు. గురువారం మండల కేంద్రంలో సమావేశంలో యాదగిరి మాట్లాడుతూ మానకొండూర్ నియోజకవర్గం అభివృద్ధే లక్ష్యంగా, ప్రజాసేవే ధ్యేయంగా ప్రతి నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ, తొలిపొద్దు కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజల గుండెల్లో నిలిచిపోయిన గొప్పనేత ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అని తెలిపారు. గ్రామ గ్రామాన గులాబీ పార్టీని ఎదురులేని శక్తిగా తీర్చిదిద్దే బాధ్యత ప్రజాప్రతినిధులతో పాటు, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలపై ఉందన్నారు. మండలంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ గెలుపుకోసం సైనికుడిలా పనిచేస్తూ అత్యధిక మెజారిటీతో గెలిపించుకొని హైట్రిక్ ఎమ్మెల్యేగా రసమయి బాలకిషన్ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్కు కానుకగా ఇస్తామని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం 9ఏళ్ల కేసీఆర్ పాలనలో ప్రజలు ఎంతో సుభిక్షంగా ఉన్నారని తెలిపారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలు ప్రజల మధ్య చిచ్చు పెట్టేందుకు చేస్తున్న కుట్రలను రాబోయే ఎన్నికల్లో తిప్పికొడుతామన్నారు.



కాంగ్రెస్, బీజేపీ పాలిత రాష్ట్రాల్లో మన పథకాలు ఎందుకు ప్రవేశపెట్టడం లేదో సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. రానున్న ఎన్నికల దృష్ట్యా కార్యకర్తలు ప్రతి ఇంట గడప తొక్కుతూ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ చైతన్యవంతులను చేయాలన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రాణాలను సైతం పణంగా పెట్టి తన ఆటా పాటతో ఉద్యమానికి ఊపిరి పోసిన రసమయి బాలకిషన్ రెండుసార్లు భారీ మెజారిటీతో ఎమ్మెల్యేగా గెలుపొందడం మానకొండూర్ నియోజకవర్గ ప్రజలు అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ చేసిన ఎన్నో ఉద్యమాలు, పోరాటాల ఫలితంగా ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నామని సాధించుకున్న రాష్ట్రంలో రెండుసార్లు అధికారం చేపట్టి తెలంగాణ ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి నేడు దేశంలోనే అగ్రగామిగా నిలువడమే కాకుండా, పరిపాలనా విషయంలో దేశానికే తెలంగాణ రాష్ట్రం దిక్సూచిగా మారడం ఎంతో గర్వంగా ఉందన్నారు. నేడు యావత్ దేశం మొత్తం తెలంగాణవైపు చూడటం ముఖ్యమంత్రి కేసీఆర్ పరిపాలనకు నిదర్శనమని, కోట్ల నిధులు వెచ్చించి మానకొండూర్ నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో ఎంతో అభివృద్ధి పరిచిన ప్రజానాయకుడు రసమయి బాలకిషన్కు ప్రజలు ఎల్లవుడూ రుణపడి ఉంటారని తెలిపారు. తెలంగాణ ప్రజలను బిఆర్ఎస్ శ్రీరామరక్ష అన్నారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీల మాటలను నమ్మరని, వారు ఓటును అడిగే హక్కును కూడా కోల్పోయారని విమర్శించారు. రాష్ట్ర ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పోరాడే బిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని, కార్యకర్తలకు యాదగిరి పిలుపునిచ్చారు.

## బిఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలపై సబ్కలెక్టర్ కార్యాలయం ముందు బిజెపి ధర్నా

**మెట్పల్లి అర్బన్ - ప్రభాతవార్త :**



తెలంగాణ రాష్ట్రంను బంగారు తెలంగాణ చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలను వంచిస్తోందని మెట్పల్లి బిజెపి పట్టణాధ్యక్షుడు బొడ్ల రమేష్, మండలాధ్యక్షుడు రాజ్పాల్రెడ్డిల ఆధ్వర్యంలో గురువారం ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా బిజెపి పట్టణాధ్యక్షుడు రమేష్ మాట్లాడుతూ నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇస్తామని గెలిచాక ఆ ఊసే లేదని, అలాగే పేదలకు డబుల్ బెడ్ రూం ఇళ్ళు కట్టిస్తానని మోసం చేశారని దళిత బంధు అంటూ అది కేవలం పార్టీ కార్యకర్తలకు మాత్రమే పరిమితమ య్యిందని నిరుద్యోగులకు ఖాళీలు ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయకుండా విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటున్నారని రైతులకు లక్ష రూ.ల ఋణమాఫీ అని గద్దె నెక్కి ఇంతవరకు ఋణమాఫీ చేయడం లేదని, లిక్కర్ వైన్స్ టెండర్లకు 15రోజుల గడువు ఇచ్చిన ప్రభుత్వం పేద వాళ్ళకు ఇచ్చే గృహలక్ష్మి పథకానికి మాత్రం మూడు రోజులు మాత్రమే గడువు ఇచ్చిన ఘనత కెసిఆర్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. తక్షణమే ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని లేకుంటే రాబోయే రోజుల్లో ప్రజలు తగిన గుణపాఠం చెబుతారాని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు చెట్లపల్లి సుఖేందర్గౌడ్, రాష్ట్ర నాయకులు సురభి నవీన్కుమార్, జెఎన్ సునీత వెంకట్, బిజెపి, బిజెవైం నాయకుల దొనికెల నవీన్, గుంటుక సదాశివ్, బొడ్ల నరేష్, కుడుకుల రఘు, బోగ గంగాధర్, కొయ్యల లక్ష్మణ్, మద్దెల లావణ్య, సౌజన్య, సుంకె అశోక్, రమేష్ యాదవ్, పీసు రాజేందర్, శ్రీధర్, శివ, అనిల్, ఆనంద్, అనిల్, శ్రీకాంత్, మహేష్, విజయ్, పులి సంజీవ్, కాదస్తు శ్రీనివాస్, మల్లేష్, శ్రీకాంత్, పిన్నంశెట్టి గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

## ఓటు వేయడం మరువ వద్దు

**ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :**



మండలంలోని వర్షకొండ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తొమ్మిదవ, పదవ తరగతి చదువుతున్న విద్యార్థులచే ఏర్పాటు చేయబడ్డ ఎలక్టోరల్ లిటరసి క్లబ్ సభ్యులు స్వీప్ కార్యక్రమంలో భాగంగా రాబోయే ఆసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ఓటు ప్రాముఖ్యతను వివరిస్తూ కరపత్రంలను గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా క్లబ్ నోడల్ అధికారి, హెచ్ఎం గడ్డం శ్రీనివాస్రెడ్డి మాట్లాడుతూ 18సం.లు వయస్సు రాగానే విధిగా ఓటర్ లిస్టులో పేరు నమోదు చేయించుకోవాలని యువతకు సూచించారు. అంతేకాకుండా పోలింగ్ రోజున ఎన్ని పనులున్నా ఖచ్చితంగా ఓటు వేయాలని తెలిపారు. ఓటర్ లిస్టులో మన పేరుందాలె! బ్యాలెట్ బాక్స్లో మన ఓటు ఉండాలే!! అని విద్యార్థులు నినాదించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజేందర్, కృష్ణప్రసాద్, మురళి, ఇబ్రహీం, మమత, భాగ్యలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

**మల్లాపూర్ - ప్రభాతవార్త :**



మోడల్ స్కూల్ హాస్టల్ విద్యార్థుల సమస్యలను కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు అల్లూరి లక్ష్మన్కుమార్ పక్షాన కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లానని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కాటిపెల్లి శ్రీనివాస్రెడ్డి తెలిపారు. గురువారం మండల కేంద్రంలోని స్థానిక ఆదర్శ పాఠశాల హాస్టల్ విద్యార్థులతో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈమేరకు విద్యార్థులు స్థానికంగా ఎఎన్ఎం లేకపోవడం తాగునీటి సౌకర్యం కనీస సౌకర్యాలు వార్డెన్ పర్మినెంట్ వార్డెన్ ఉండాలని వారి దృష్టికి తీసుక వచ్చినట్లు తెలిపారు. అలాగే హాస్టల్ వరకు వెళ్ళేందుకు సరైన రోడ్డు మార్గం లేదని హాస్టల్లో వేడినీటి సదుపాయం లేకపోవడంతో పాటు మెను ప్రకారం భోజనం కూడా అందడం లేదని సూచించగా వీటన్నింటిని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ళి సమస్యల పరిష్కారాని కృషి చేస్తానని కాటిపెల్లి శ్రీనివాస్రెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు గడ్డం లక్పతిరెడ్డి, మహ్మద్ రఫీ, మోహన్రెడ్డి, నరేంధర్రెడ్డి, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# మెట్పల్లి వార్త



## నిజామాబాద్లో చాకలి ఐలమ్మ విగ్రహావిష్కరణ

**కోనరావుపేట, ప్రభాతవార్త**



కోనరావుపేట మండలం నిజామాబాద్ గ్రామంలో చాకలి ఐలమ్మను విగ్రహావిష్కరణ చేసినట్లు సర్పంచ్ కేతిరెడ్డి అరుణ తెలిపారు. గురువారం గ్రామంలోని రజక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విగ్రహాన్ని ఆవిష్కరించినట్లు ఆమె పేర్కొన్నారు. ఈసందర్భంగా అరుణ మాట్లాడుతూ చాకలి ఐలమ్మ ఆశయాలను ప్రతి ఒక్కరూ కొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ వంగపల్లి సుమలత, మాజీ సెస్ చైర్మన్ కేతిరెడ్డి జగన్మోహన్రెడ్డి, ఉపసర్పంచ్ మల్లేశం, వార్డు సభ్యులు మంగ, లావణ్య, మంజుల, రజక సంఘం అధ్యక్షులు బాలయ్య, ఉపాధ్యక్షులు బొల్లారవు బాబు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన తహశీల్దార్కు ఘన సన్మానం

**ముత్తారం, ప్రభాతవార్త.**



ముత్తారం మండలం నూతన తహశీల్దార్గా ఇటీవల పదవీ బాధ్యతలు చేపట్టిన బి.రాజేశ్వరిని గురువారం ఖమ్మంపల్లి ఎంపిటిసి అల్లం తిరుపతి, మాజీ ఎంపిటిసి బండారి సుధాకర్, బిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు వేల్పుల శ్రీశైలం, శాలువాలతో సత్కరించి, పూలబొకే అందజేసి సన్మానిం చారు. ఈ సందర్భంగా ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు.

## తోటి మిత్రుల ఆర్థిక చేయూత

**ముత్తారం, ప్రభాతవార్త.**



ముత్తారం మండలం కేశనపల్లి గ్రామానికి చెందిన పెరుక కృష్ణ ఇటీవలే గుండె పోటుతో మృతి చెందాడు. మృతి చెందిన స్నేహితుని కుటుంబానికి అతని పదవ తరగతి చదువుకున్న తోటి స్నేహితులు ఆర్థిక చేయూత అందించారు. ఈ మేరకు గురువారం 18వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని మృతుని కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో బాలగని కిరణ్, నూనె రాజేందర్, కూస సతీష్, యారసతీష్, మల్యాల సంపత్, పిల్లి కుమారస్వామి, కూస శ్రీనివాస్, ఎండి. రజాక్, కల్యాణపు సంధ్యారాణి, గడ్డం సంతోష్, అలువోజు రవీందర్, కందునూరి సంతోష్, రాంపెల్లి రమణ చారి, ఖమ్మంపల్లి రవీందర్, సదానందం, ఆకుల కుమార్, బొద్దుల శ్రీనివాస్, సముద్రాల మల్లేష్ తదితరులున్నారు.

## చివరి దశకు చేరుకున్న గృహలక్ష్మి అర్హుల ఎంపిక ప్రక్రియ

**ముస్తాబాద్, ప్రభాతవార్త.**



మండలంలో గృహలక్ష్మి లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను అధికారులు వేగవంతం చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా అధికారులు ఐదు టీంలుగా ఏర్పడి మండ లంలోని అన్ని గ్రామాల్లో దరఖాస్తు దారుల వద్దకు స్వయంగా వెళ్లి విచారణ చేపట్టారు. అందులో భాగంగా గురువారం ఆవునూరు గ్రామంలో పిఆర్ ఇనెతెల్లా ఆధ్వర్యంలో అధికారులు దరఖాస్తు దారుల వద్దకు వెళ్లి వారితో నేరుగా మాట్లాడి, వారు సమర్పించిన దరఖాస్తులను పరిశీలించి విచారణ చేపట్టారు. కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ రఘు, పలువురు అధికారులు పాల్గొన్నారు.

# అటవీ భూములను ఆక్రమిస్తే చర్యలు తప్పవు

**- ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ కలిలోద్దీన్**

చందుర్తి, ప్రభాతవార్త.



అటవీ ప్రాంతాలను నరికి భూములను చదును చేసే చట్టపరమైన చర్యలు తప్పవని అటవీ శాఖ రేంజ్ ఆఫీసర్ కలిలోద్దీన్ అన్నారు. చందుర్తి మండలం దేవునితండా అటవీ శివారులో అడవిని నరికివేసి ట్రాక్టర్లతో భూమిని చదును చేస్తున్నారన్న సమాచారంతో అటవీ శాఖ అధికారులు బుధవారం సిబ్బందితో అటవీ ప్రాంతాన్ని సందర్శించారు. అక్రమంగా అటవీ భూములను చదును చేస్తున్న రెండు ట్రాక్టర్లను పట్టుకున్నారు. ట్రాక్టర్లను స్వాధీనం చేసుకొని చందుర్తి పోలీస్ వారికి సమాచారం అందించారు. ఫారెస్ట్ అధికారులు ట్రాక్టర్లను తీసుకొని చందుర్తి పోలీస్ స్టేషన్‌కు తరలిస్తున్న క్రమంలో జోగాపూర్ అనుబంధ గ్రామమైన గుడిపేట క్రాసింగ్ శివాజీ విగ్రహం వద్ద ట్రాక్టర్లను వెంబడిస్తూ వాటి యాజమానులు తమ ద్విచక్ర వాహనాలను ట్రాక్టర్లకు అడ్డుగా నిలవడంతో ఫారెస్ట్ అధికారులకు ట్రాక్టర్ యాజమానులకు మధ్య వాగ్వివాదం జరిగింది. అనంతరం ట్రాక్టర్లను పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఫారెస్ట్ రేంజర్ మాట్లాడుతూ ఎవరూ కూడా ప్రభుత్వ భూములను ఆక్రమించడానికి ప్రయత్నించవద్దని, తమ పట్టా భూములను మాత్రమే సేద్యం చేసుకోవాలని, అటవీ భూములను ఆక్రమించడానికి ప్రయత్నం చేసిన అడవులను నరికిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ రాఘవేంద్ర రావు, ఫారెస్ట్ సెక్షన్ అధికారులు అఫ్జల్ హుస్సేన్, శ్రీనివాస్, పల్లె శ్రీనివాస్, అన్వర్ హుస్సేన్, బీట్ అధికారులు బాలకృష్ణ, కిరణ్, సిబ్బంది పాల్గొన్నారు. ఇది ఇలా ఉండగా కొంత మంది అటవీ శాఖ అధికారులకు ఎకరానికి కొంత చొప్పున డబ్బులు చెల్లిస్తున్నట్లు గిరిజనులు తెలిపారు.

# నేరాలను అరికట్టేందుకే కార్డన్ సర్చ్

**- మంథని సిఐ గడిగొప్పుల సతీష్**
**- ఖమ్మంపల్లిలో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం**
**- సరైన పత్రాలు లేని 35 బైక్‌లు, ఒక టాటా ఏస్ సీజ్**

ముత్తారం, ప్రభాతవార్త.



నేరాలను అరికట్టేందుకే కార్డన్ సర్చ్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని మంథని సిఐ గడిగొప్పుల సతీష్ తెలిపారు. కార్డన్ సర్చ్‌లో భాగంగా ముత్తారం మండలం ఖమ్మంపల్లి గ్రామాన్ని నలుమూలల నుంచి పోలీసులు నిర్బంధించారు. ఈ సందర్భంగా గ్రామంలో ముత్తారం ఎస్ఐ మధుసూదన్ రావు, మంథని ఎస్ఐ రాణి, రామగిరిఎస్ఐ రవి ప్రసాద్, 25 మంది పోలీసులతో తనిఖీలు చేపట్టారు. ఇంటింటి సోదాలు నిర్వహించారు. అనుమానితుల నుంచి వివరాలను సేకరించారు. సరైన పత్రాలు లేని 35 బైకులు, 01 టాటా ఏస్‌ను సీజ్‌చేశారు. ఈ సందర్భంగా గ్రామ కూడలి వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో సిఐ గడిగొప్పుల సతీష్ ప్రజలతో మాట్లాడారు. నేరాల నిర్మూలన కోసమే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించడం జరుగుతుందని, ప్రజల రక్షణ, భద్రత పోలీసుల బాధ్యతని, గ్రామాల్లో కొత్త వ్యక్తులు, నేరస్తులు, షెల్టర్ తీసుకొని ఉంటే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడకూడదని, యువత చెడు అలవాట్లకు బానిసగా మారి జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. గ్రామాల్లో ఎలాంటి సమస్యలు ఉన్న వెంటనే పోలీసుల దృష్టికి తీసుకు రావాలని, లేక 100కు సమాచారం అందించాలని సూచించారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, సోషల్ మీడియాలో రెచ్చగొట్టేలా పోస్టులు చేయవద్దని, రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని సూచించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

# మీసేవ కేంద్రాలలో బయోమెట్రిక్ లోపాలను తక్షణమే సరిచేయాలి

రామగిరి-ప్రభాతవార్త



కార్మిక శాఖ లేబర్ డిపార్ట్మెంట్ కు సంబంధించిన టిబిజిసిడబ్ల్యూడబ్ల్యూబి కు సంబంధించి బయోమెట్రిక్ విధానం అమలు చేయడంతో భవన నిర్మాణ కార్మికులు తమ లేబర్ కార్డులను అప్డేట్ చేసుకునేందుకు మీసేవ కేంద్రాలకు వెళ్ళగా బయోమెట్రిక్ లోపాలతో వేలిముద్రలు పడక గత నెల రోజుల నుండి మీసేవ కేంద్రాల చుట్టూ తిరుగుతూ ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే ఆ సమస్యను పరిష్కరించాలని భవన నిర్మాణ రంగాల కార్మికుల సమైక్య సంఘం జిల్లా అధ్యక్షులు చిలువేరు స్వామి అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మీసేవ కేంద్రాలలో అప్డేట్ చేసుకునేందుకు వెళితే లేబర్ డిపార్ట్మెంట్ కు సంబంధించిన సైట్ పనిచేయడం లేదని మీసేవ నిర్వాహకులు చెప్పున్నారన్నారు. మీసేవ కేంద్రాలలో కొన్ని కంపెనీలకు సంబంధించిన డివైస్ మాత్రమే పనిచేస్తున్నాయని, అదేవిధంగా వేలి ముద్రలు పడని కార్మికులకు మీసేవ కేంద్రాలలో ఐరిస్ మిషన్ సదుపాయం చేయాలన్నారు. తక్షణమే ఈ సమస్యను మీసేవ అధికారులు కానీ లేబర్ డిపార్ట్మెంట్ అధికారులు కానీ పరిష్కరించాలన్నారు.

# డైరెక్టర్ పా గారు నా సమస్య పట్టించుకోండి

రామగిరి-ప్రభాతవార్త




సింగరేణి కంపెనీ ఆర్జి3 ఏరియా ఓసిపి2 లో కార్మికుడు ఎండి.జానీ జనరల్ మజ్దూర్ గా విధులు నిర్వహిస్తు సింగరేణి క్వార్టర్ లో నివాసం ఉంటున్నాడు. ఈ క్రమంలో ఆరోగ్య సమస్యల పరంగా పై క్వార్టర్ నుండి కింది క్వార్టర్ కొరకు కొన్ని సంవత్సరాలుగా అధికారుల చుట్టూ, జిఎం కార్యాలయం చుట్టూ తిరిగినా కూడా ఎవరూ పట్టించుకోవడం లేదని కార్మికుడు ఎండి.జానీ ఒక ప్రకటనలో తెలిపారు. పైరవీలకే పరిమితమైన ఆర్జి3 జిఎం కార్యాలయం మాములు కార్మికులకు 30 సంవత్సరాలు అనుభవం ఉన్నప్పటికి కింది క్వార్టర్ ఇవ్వడం లేదని వాపోయారు. గతంలో తనకు రోడ్డు ప్రమాదము జరిగి రెండు సంవత్సరాలు హైదరాబాదు లోని కామినేని హాస్పిటల్ లో చికిత్స చేయించుకున్నానని ఆ తరువాత తనకు ఆరోగ్య సమస్యల దృష్ట్యా కింది క్వార్టర్ కావాలని ఆరోగ్యానికి సంబంధించి మెడికల్ ఫైల్ కూడా జిఎం కార్యాలయంలోని సంబంధిత అధికారులకు చూపెట్టిన ఏ మాత్రం కనికరం లేదని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. పైరవీలు లేనిదే తనకు కింది క్వార్టర్ రాదని తన సమస్య పది మందికి అర్థమయ్యేవిధంగా జిఎం కార్యాలయం ఎదుట ప్లకార్డుతో వినూత్న ప్రదర్శన కనబర్చాడు.

# తాను లేకున్నా...తన చూపు సజీవం

రామగిరి-ప్రభాతవార్త

ఇంటి పెద్ద మరణించిన మరో ఇద్దరి జీవితాల్లో వెలుగులు ప్రసాదించాడు. పెద్ద దిక్కును కోల్పోయిన దుఃఖం లో కూడా కుటుంబ సభ్యులు సమాజహితం కోసం సదాశయ ఫౌండేషన్‌కు నేత్రదానం చేసి ఆదర్శంగా నిలిచారు. పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం కల్వచర్ల గ్రామం లో నివసించే ముస్కాల రాజమౌళి(99) రిటైర్డ్ టీచర్ అనారోగ్యంతో మృతి చెందగా ఇంటి పెద్ద దిక్కును కోల్పోయిన దుఃఖం లో కూడా సమాజహితం కోసం ఆయన నేత్రాలను దానం చేయడానికి కుటుంబ సభ్యులు ముందుకు రాగా సదాశయ ఫౌండేషన్ సలహాదారులు నూక రమేష్, చందు, సమ్మయ్య ఆధ్వర్యంలో ఆరిఫ్ చే నేత్రాలను సేకరించి వాసన్ ఐ బ్యాంకుకు పంపించారు. పది మందికి ఆదర్శంగా నిలిచే కార్యక్రమం చేపట్టినందుకు వారి కుటుంబ సభ్యుల పట్ల కల్వచర్ల గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఘన నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు సర్పంచ్ గంట పద్మ వెంకట రమణారెడ్డి, ఫౌండేషన్ అధ్యక్ష కార్యదర్శులు శ్రావణ్ కుమార్, లింగమూర్తి, సలహాదారు సాన రామ కృష్ణ, లయన్స్ క్లబ్ ఆఫ్ రామగుండం సభ్యులు ప్రత్యేక అబినందనలు తెలిపారు.



## రాజన్న సిరిసిల్ల వార్త

# సర్వాయి పాపన్న విగ్రహావిష్కరణ అవిష్కరణ ఏర్పాట్ల పరిశీలన

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



సిరిసిల్ల పట్టణంలో శాంతినగర్ నర్సింగ్ కాలేజ్ బైపాస్ రోడ్డు జంక్షన్‌లో నిర్మిస్తున్న సర్వాయి పాపన్న విగ్రహ అవిష్కరణ ఏర్పాట్లను టిపిటిడిసి చైర్మన్ గూడూరి ప్రవీణ్, మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్వాయి పాపన్న మంత్రి కేటీఆర్, శ్రీనివాస్‌గౌడ్ చేతుల మీదుగా అవిష్కరించడం జరుగుతుందని తెలిపారు. నూతనంగా జంక్షన్ ఏర్పాటు చేసి సర్వాయి పాపన్న విగ్రహం ఏర్పాటు చేసి 373 జయంతి సందర్భంగా అవిష్కరించడం జరుగుతుందని అన్నారు. మహానీయుల జయంతి, వర్ధంతి వేడుకలను ప్రభుత్వం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. అనంతరం పద్మనాయక కళ్యాణ మండపంలో నిర్వహించే జయంతి వేడుకల సభలో పాల్గొనడం జరుగుతుందని అన్నారు. ఈ పరిశీలనలో మున్సిపల్ కమిషనర్ మహ్మద్ అయాజ్, వైస్ చైర్మన్ మంచె శ్రీనివాస్, కౌన్సిలర్ దిగంబర్, వెల్దండి దేవదాస్, జిందం చక్రపాణి, గౌడ సంఘం అధ్యక్షుడు గోవర్ధన్, కమాలకర్, రమేష్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కొత్త రేషన్ కార్డులను మంజూరు చేయాలి

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 9 సంవత్సరాలు గడిచిన సిఎం కేసిఆర్ ఎన్నికలలోని హామీలను అమలు చేయాలేదని బిజేపి పట్టణ అధ్యక్షుడు నాగుల శ్రీనివాస్ అన్నారు. గురువారం భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి పిలుపు మేరకు సిరిసిల్ల తహశీల్దార్ కార్యాలయం ఎదుట బిజేపి పట్టణ శాఖ అధ్వర్యంలో కేసీఆర్ నిర్లక్ష్య వైఖరిపై ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు మాట్లాడుతూ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాలకు కొత్త రేషన్ కార్డులు ఇప్పటి వరకు ఇవ్వలేకపోయిందని అన్నారు. దళితుల మూడెకరాలని చెప్పి ఇవ్వలేదని అన్నారు. ధరణి, దళిత బంధు పూర్తి స్థాయిలోన అమలు చేయాలేదని అన్నారు. అనేక సంక్షేమ పథకాలను అమలు చేయలేదని అన్నారు. కేసిఆర్ చెప్పిన హామిలను వెంటనే అమలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఆడెపు రవీందర్, పట్టణ ప్రధాన కార్యదర్శి శిరస్వాల్ కైలాస్, నరేష్, శ్రీనివాస్, శ్రీహరి, చందు, విష్ణు, రాజు తదితరులు పాల్గొన్నారు.

# జిఎస్ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో డప్పుల పంపిణీ

కొడిమ్యాల, ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలో జిఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గురువారం 20 మంది డప్పు కళాకారులకు కొడిమ్యాల మాజీ ఉప సర్పంచ్ గడ్డం జీవన్‌రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్లపల్లి మొండయ్య, మల్లేశం, జితేందర్, మ్యాక రఘుపతి, పలువు డప్పు కళాకారులు పాల్గొన్నారు.

# నేరెళ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ఎన్‌క్వాస్ సర్టిఫికెట్

- తక్కువ సమయంలో ఎక్కువ ఆసుపత్రులు
- ఎన్‌క్వాస్ సర్టిఫికెట్ చేజిక్కించుకున్న జిల్లాగా రాజన్న సిరిసిల్లకు ప్రత్యేక గుర్తింపు
- జిల్లా కలెక్టర్, జిల్లా వైద్యాధికారి హర్షం






**తంగళపల్లి, ప్రభాతవార్త :** తంగళపల్లి మండలం నేరెళ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ఎన్‌క్వాస్ సర్టిఫికెట్ వచ్చింది. నేషనల్ హెల్త్ సిస్టమ్ రిసోర్స్ సెంటర్(ఎన్‌హెచ్ఎస్ఆర్సీ) నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలను చేరుకుంటే ఎన్‌క్వాస్ సర్టిఫికెట్ వస్తుంది. దీనికి మూడేళ్ల వ్యాలిడిటీ ఉంటుంది. ఆసుపత్రి అభివృద్ధికి కేంద్రం నుంచి ప్రతి సంవత్సరం 3 లక్షల రూపాయల చొప్పున 9 లక్షలు రానున్నాయి. తద్వారా మరింత మెరుగైన సేవలు అందనున్నాయి. ఇదివరకే కోనరావుపేట, తంగళపల్లి, బోయినపల్లి, కొదురుపాక, పిఎస్‌నగర్ అర్బన్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు ఇటీవలే ఎన్‌క్వాస్ సర్టిఫికెట్ వచ్చాయి. నేషనల్ క్వాలిటీ ఆస్యూరెన్స్ స్టాండర్డ్స్ (ఎన్‌క్వాస ) సర్టిఫికెట్ పొందిన ఆరవ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నేరెళ్ల. ఆ మేరకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖకు గురువారం ధృవపత్రం అందింది. తక్కువ సమయంలో ఎక్కువ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఎన్‌క్వాస్ సర్టిఫికెట్ చేజిక్కించుకున్న జిల్లాగా రాజన్న సిరిసిల్లకు ప్రత్యేక గుర్తింపును సొంతం చేసుకుంది.

**మంత్రి కేటిఆర్ మార్గదర్శనం వల్లే ఎన్‌క్వాస్....** నేరెళ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి నేషనల్ క్వాలిటీ అస్యూరెన్స్ స్టాండర్డ్ (ఎన్‌క్వాస్) గుర్తింపు రావడంపై కలెక్టర్ అనురాగ్ జయంతి హర్షం వ్యక్తం చేశారు. జిల్లా ప్రజలకు పిహెచ్‌సి స్థాయి నుంచే మెరుగైన వైద్యం అందుతోందని చెప్పడానికి కేంద్రం ఇచ్చిన ఈ గుర్తింపు ఒక నిదర్శనం అన్నారు. ఇందుకు కృషిచేసిన వైద్య సిబ్బందికి అభినందనలు తెలిపారు. మంత్రి కేటిఆర్ ప్రత్యేక చొరవతో జిల్లాలోని ప్రభుత్వ దవాఖానాల్లో మౌలిక వసతులు పెరిగాయన్నారు. విలువైన వైద్య పరికరాలు అందుబాటులోకి వచ్చాయని, ఓపి, ఐసీ, సర్జికల్ ఇలా అన్ని విభాగాల్లో నాణ్యత పెరిగిందన్నారు.

**మంత్రి, కలెక్టర్ సంపూర్ణ సహకారం వల్లే....** మంత్రి కేటిఆర్, జిల్లా కలెక్టర్ సంపూర్ణ సహకారం వల్లే ఇప్పటి వరకు జిల్లాలోని ఆరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు ఎన్‌క్వాస్ సర్టిఫికెట్ వచ్చింది. మిగిలిన ఆసుపత్రులకు ఎన్‌క్వాస్ సర్టిఫికెట్ వచ్చేలా కృషిచేస్తున్నాం. ఎన్‌క్వాస్ సర్టిఫికెట్ వచ్చిన ఆసుపత్రులకు మూడేండ్లలో ప్రభుత్వం నుంచి తొమ్మిది లక్షల రూపాయలు అదనంగా ఈ ఆసుపత్రులకు రానున్నాయి. తద్వారా పేద ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందే సౌలభ్యం కలగనుంది.



# డ్రాగన్ ఫ్రూట్ తోటలతో అధిక లాభాలు

- జిల్లా వ్యవసాయశాఖ అధికారి శ్రీధర్



**తిమ్మాపూర్,ప్రభాత వార్త:** డ్రాగన్ ఫ్రూట్ తోటలతో అధిక లాభాలు ఉన్నాయని జిల్లా వ్యవసాయశాఖఅధికారి శ్రీధర్ అన్నారు. తిమ్మాపూర్ మండలం గొల్లపల్లి గ్రామానికి చెందిన రైతు సాగు చేస్తున్న డ్రాగన్ ఫ్రూట్ ఫాంను గురువారం సందర్శించారు. ఈసందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ..డ్రాగన్ ఫ్రూట్ తోటను ఒక్క సంవత్సరం కష్టపడి సాగు చేస్తే 25 సంవత్సరాలు ఫలాలను ఇస్తుందన్నారు. మొదట కాస్త పెట్టుబడి ఎక్కువగా ఉన్నాతర్వాత నిర్వహణ వ్యయం మాత్రమే ఉంటుందని చెప్పారు. తక్కువ నీటీ ఖర్చుతో సాగు చేసే డ్రాగన్ ఫ్రూట్ సాగుకు ప్రతి ఒక్కరూ మొగ్గు చూపాలని సూచించారు. మిగిలిన పంటలతో పోలిస్తే డ్రాగన్ ఫ్రూట్ తెగుళ్ల బెడద తక్కువగా ఉంటుందని తెలిపారు. తోటను రైతు కృష్ణరెడ్డితో కలిసి తిరిగి పరిశీలించారు. తన తండ్రి ప్రోత్సహంతో తోటను అభివృద్ధిపరిచినట్లు రైతు కృష్ణరెడ్డి తెలిపారు. తోటను పరిశీలించి ఆరోగ్యవంతంగా సేంద్రియ పద్ధతిలో పెంపతున్న రైతును శ్రీధర్ అభినందించారు. తక్కువ వ్యయంతో సాగుచేసేందుకు మరింత మెరుగైన పద్దతులు సూచించారు. కార్యాక్రమంలో ఏఈవో షబానా, పద్మపాణి స్వచ్ఛంద సంస్థ జిల్లా కో ఆర్డినేటర్ కానిగంటి మధుకర్‌రెడ్డి, మహిళా రైతు పింగిలి వరలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి సంస్థ సంక్షేమానికి పెద్దపీట

- ఎస్.ఓ.టు.జి.ఎం జి.రఘుపతి



**రామగిరి-ప్రభాతవార్త :** సింగరేణి సంస్థ ఉద్యోగుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని ఎస్‌ఓటు జిఎం ఆర్జీ3 జి.రఘుపతి అన్నారు. గురువారం జిఎం కార్యాలయం మేయిన్ గేట్ వద్ద ఎస్ అండ్ పిసి సెక్యూరిటి గార్డుల కోసం నూతనంగా 3.21 లక్షల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న చెక్ పోస్ట్ భవనముకు భూమి పూజ చేశారు. అలాగే ఓసిపి1 ఉపరితల గని రెమిడిషన్ ప్లాన్లో భాగంగా 16.38 లక్షల రూపాయల వ్యయంతో ఆర్జి3,ఏపిఏ ఏరియాలో నిర్మించ తలపెట్టిన 50 ఇంకుడు గుంతలకు సంబంధించి కమ్యూనిటి హాల్ నందు నిర్మించే ఇంకుడు గుంతలకు ఎస్‌ఓటు జిఎం జి.రఘుపతి ముఖ్య అతిథిగా పాల్గొని భూమిపూజ చేశారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థ ఉద్యోగుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. అదేవిధంగా పర్యావరణ పరిరక్షణలో భాగంగా వర్షపు నీరు వృధా కాకుండా ఇలాంటి ఇంకుడు గుంతల నిర్మాణాలు చేపడుతున్నామని అన్నారు.

# వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్క కార్యకర్త కృషిచేయయాలి

- విభేదాలు లేకుండా కలసి కట్టుగా పనిచేయాలి - ఏఐసిసి కార్యదర్శి ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు



**మంథని - ప్రభాతవార్త :** వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో మంథని నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్క కార్యకర్త నాయకుడు సమిష్టిగా కృషిచేయాలని అదేవిధంగా నాయకుల్లో కార్యకర్తల్లోఉన్న విభేదాలను పక్కన పెట్టి పార్టీ విజయం కోసం కలసి పనిచేయాలని ఏఐసిసి కార్యదర్శి మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు అన్నారు. గురువారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మండల స్థాయి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో ఆయన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలో క్లస్టర్ కమిటీల కోసం అందరు కలసి పనిచేయాలన్నారు. వచ్చే ఎన్నికల్లో మంథని నియోజకవర్గంలో కర్నాటక తరహాలో 3వేల జనాభాకు ఒక క్లస్టర్‌ను ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. ప్రస్తుతం ప్రభుత్వ వ్యతిరేకత తీవ్రంగా ఉందని దీనిని ప్రజల్లోకి తీసుకెళ్లాలని అదేవిధంగా ప్రజావ్యతిరేక నిర్ణయాలను క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లి ప్రజలకు అవగాహన చేయాలన్నారు. పార్టీ కోసం కష్టపడ పనిచేసిన ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు ఉంటుందన్నారు. పార్టీలో కుల విభేదాలు లేకుండా అందరు కలసి కట్టుగా పనిచేస్తూ పార్టీని ముందుకు తీసుకెళ్లాలన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మంథనిలో పదింతల అభివృద్ధి చేసిచూపిస్తానని ఆయన కార్యకర్తలకు ధైర్యం చెప్పారు. నాకు ఏలాంటి కులాలు లేవని ప్రజలు కార్యకర్తలే నాకులమన్నారు. అదేవిధంగా యువజన కాంగ్రెస్ వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి వెన్నుముఖలాగ పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి డిసిసి అధ్యక్షుడు ఐత ప్రకాశ్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతియాదవ్, కాంగ్రెస్ నాయకులు సెగ్గెం రాజేష్, శశిభూషణ్‌కాచే, ఇనుముల సతీష్, పోలు శివ, రావికంటి సతీష్, మంథని సత్యం, గోటికార్ కిషన్, ఎరుకల ప్రవీణ్, పేరవేన లింగయ్యయాదవ్, జనగామ నర్సింగరావు, కుడుదుల వెంకన్న, తోకల మల్లేష్, భండారి వరప్రసాద్, మాదాసి పద్మతో ఆపాటు వలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# రెస్క్యూ పోటీల ఏర్పాట్లను పరిశీలించిన సింగరేణి డైరెక్టర్

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:** సింగరేణి ఆర్జీ 2 ఏరియాలోని జిడికె 7 ఎల్ఇపి గనిని సంస్థ డైరెక్టర్ ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్ జి.వెంకటేశ్వర్ రెడ్డి ఏరియా జిఎం ఎ.మనోహర్‌తో కలిసి గురువారం సందర్శించారు. జిడికె 7 ఎల్ఇపి భూగర్భ గనిలో నిర్వహించే మైన్స్ రెస్క్యూ పోటీల నిర్వహణ ఏర్పాట్లను పరిశీలించి, అక్కడకి వచ్చే డిజిఎంఎస్ అధికారులు, పోటీదారులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లను చేయాలని అధికారులను ఆదేశించారు. అక్టోబర్ మాసంలో జోనల్ పోటీలు, నవంబర్ మాసంలో ఆల్ ఇండియా మైన్స్ రెస్క్యూ పోటీలను నిర్వహించనున్నట్లు డైరెక్టర్ ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్ తెలిపారు. సింగరేణి సంస్థ ఆతిథ్యమిస్తున్న ఈ పోటీలలో దేశ వ్యాప్తంగా 28 కోల్, మెటల్ జట్లు పాల్గొననున్నట్లు వారు తెలిపారు. వారి వెంట జిఎం రెస్క్యూ వెంకటేశ్వర్లు, వకీలువల్లి గ్రూప్ ఏజంట్ కె.శ్రీనివాస్ రెడ్డి, ఎస్ఓటూజిఎం అబ్దుల్ సలీం, రెస్క్యూ సూపరింటెండెంట్ మాధవ రావు, జిడికె 7 ఎల్ఇపి మెనేజర్ నిలేష్ మహేంద్ర, సీనియర్ సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్, ఇఇ సివిల్ వినయ్ సాగర్ తదితరులున్నారు.



# ఢిల్లీలో మహిళా కాంగ్రెస్ జాతీయ ప్రతిజ్ఞ సభలో పాల్గొన్న రాష్ట్ర కార్యదర్శి శోభారాణి

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** అఖిల భారత మహిళా కాంగ్రెస్ ప్రతినిధుల సమావేశం గురువారం ఢిల్లీలో జరిగింది. ఈ సభలో అఖిల భారత మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నెట్ట డి.సౌజ అధ్యక్షతన జరుగగా జాతీయ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, కార్యదర్శి కెసి వేణుగోపాల్, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతరావులు పాల్గొని ప్రసంగించారు. రెండు రోజుల పాటు నిర్వహించే మహిళా కాంగ్రెస్ ప్రతినిధుల సభకు జగిత్యాల జిల్లా నుండి బతికెపల్లి సర్పంచ్, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ కార్యదర్శి తాటిపర్తి శోభారాణి, జగిత్యాల మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు విజయలక్ష్మి, పెగడపల్లి మండలం లింగాపూర్ ఎంపిటిసి పూసాల శోభ హాజరయ్యారు.



# కేసీఆర్ ప్రభుత్వానికి ప్రజలే సరైన గుణపాఠం చెప్పాలి

**- బీజేపీ కరీంనగర్ పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్‌రావు**



**కరీంనగర్ రూరల్ ప్రభాతవార్త:** రాష్ట్రంలోని కేసీఆర్ బిఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల హామీలను ప్రకటించిన సంక్షేమ పథకాలను అమలు చేయడంలో ఘోరంగా విఫలమైందని, రెండు పర్యాయాలు ఎన్నికల సందర్భంగా ప్రకటించిన పథకాలను నేటికీ సక్రమంగా అమలు చేయలేని దౌర్భాగ్య స్థితిలో కేసీఆర్ సర్కార్ ఉందని, రాష్ట్రంలోని కేసీఆర్ సర్కార్ మాటల ప్రభుత్వమని, పథకాలు సక్రమంగా అమలు చేయలేని ప్రభుత్వమని బీజేపీ కరీంనగర్ పార్లమెంటు కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్‌రావు విమర్శించారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు అర్హులైన ప్రజలందరికీ బిఆర్ఎస్ ప్రకటించిన సంక్షేమ పథకాలు, డబుల్ బెడ్ రూమ్ ఇల్లులు వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ కొత్తపల్లి బీజేపీ మండల శాఖల ఆధ్వర్యంలో గురువారం మండల తహసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బోయినపల్లి ప్రవీణ్‌రావు మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వం తొమ్మిదిన్నర ఏళ్ల పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీలను తక్షణం నెరవేర్చాలని డిమాండ్ చేశారు. కేసార్ మోసపు మాటలు ప్రజలు నమ్మడానికి సిద్ధంగా లేరని, రాబోయే కాలంలో కేసీఆర్ ప్రభుత్వానికి కర్రు కాల్చి వాత పెట్టడానికి సిద్ధంగా ఉన్నారని ఆయన హెచ్చరించారు.

# శాస్త్రోక్తంగా అల్ఫోర్స్ శ్రావణోత్సవ్




**కరీంనగర్ ఎడ్యుకేషన్ ప్రభాతవార్త:** అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్‌రెడ్డి స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్‌లో సాంప్రదాయబద్ధంగా, శాస్త్రోక్తంగా నిర్వహించినటువంటి అల్ఫోర్స్ శ్రావణోత్సవ్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైయ్యారు. ముందుగా వారు శ్రీ అష్టలక్ష్మి మాతకు పూజా కార్యక్రమాలను వేదమంత్రోచ్చారణల మధ్య నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మాసాలలో శ్రావణమాసానికి ప్రత్యేకత ఉందని, వివిధ పూజలను ఆచరించే చాలా గొప్ప మాసమని అన్నారు. శ్రావణ మాసం అంటే సకల శుభాలను, అష్టైశ్వర్యాలను, ఆయురారోగ్యాలను పొందేటువంటి మాసమని తెలిపారు. వేడుకలలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించినటువంటి నాటికలు ఆలోచింపజేశాయి. విద్యార్థినీలు అలపించిన పాట చూపరులను ఆకట్టుకుంది. సుమారు 80 మంది విద్యార్థులు అమ్మవారి రూపంలో విచ్చేసి, పాఠశాలలో ఆధ్యాత్మికతను వ్యాపింపజేశారు. కైలాసంలో శంకరుడు బోధించినటువంటి శ్రావణ నియమాలను విద్యార్థులు పాటల రూపంలో తోటి స్నేహితులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇల్లందకుంట నూతన తహసీల్దార్‌గా పి.రాణి బాధ్యతల స్వీకరణ



**ప్రభాతవార్త, ఇల్లందకుంట:** ఇల్లందకుంట నూతన తహసీల్దార్‌గా పి.రాణి గురువారం బాధ్యతలను స్వీకరించారు. ఇది వరకు ఇక్కడ పనిచేసిన గట్ల రమేష్ బాబు గంగాధర మండలానికి బదిలీపై వెళ్లగా, జయశంకర్ జిల్లా మొగుళ్ళపల్లి మండల తహసీల్దార్‌గా విధులు నిర్వహిస్తున్న పి.రాణి ఇక్కడికి బదిలీగా వచ్చారు. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలను స్వీకరించిన తహసీల్దార్‌కి సిబ్బంది పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం తహసీల్దార్ మాట్లాడుతూ మండలంలోని ప్రజలకు రెవెన్యూ పరంగా ఎలాంటి సమస్యలు ఉన్నా నేరుగా తహసీల్దార్ కార్యాలయానికి వచ్చి పరిష్కరం చుకోగలరని కోరుచున్నారు. ఈ కార్యక్రమంలో నయాబ్ తహసీల్దార్ వరలక్ష్మీ, గిరిధవర్ రవి, సీనియర్ అసిస్టెంట్ రవీందర్‌రావు, జూనియర్ అసిస్టెంట్ శశి, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# కోరుట్ల నియోజకవర్గానికి సీఆర్ఆర్ నిధులు రూ. 14కోట్ల 30లక్షల మంజూరు



**కోరుట్ల, ప్రభాతవార్త:** కోరుట్ల నియోజకవర్గానికి సీఆర్ఆర్ గ్రాంట్ కింద రూ. 14కోట్ల 30లక్షలు మంజూరైనట్లు కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు తెలిపారు. ఇట్టి నిధుల్లో మెట్‌పల్లి మండలంలోని పెద్దాపూర్-రామారావుపల్లి మధ్య బ్రిడ్జి నిర్మాణానికి రూ. 2కోట్ల 80లక్షలు, కోరుట్ల మండలంలోని యెఖీన్‌పూర్- సంగెం గ్రామాల మధ్య బ్రిడ్జి నిర్మాణానికి రూ. కోట్టి 50లక్షలు, కోరుట్ల జంబిగద్దె-సంగెంల మధ్య బ్రిడ్జి నిర్మాణానికి రూ. 3కోట్ల 80లక్షలు, కొండ్రికర్ల బ్రిడ్జి నిర్మాణానికి రూ. 4కోట్లు, మల్లాపూర్ ఒడ్డెర కాలనీ బ్రిడ్జి నిర్మాణానికి రూ. 2కోట్ల 20లక్షలు మంజూరయ్యాయన్నారు. కోరుట్ల నియోజకవర్గంలోని 5178మంది రైతులకు సుమారు రూ. 35కోట్ల 50లక్షల రుణమాఫీ జరిగిందన్నారు. కోరుట్ల నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నామన్నారు. మంజూరీ కాబడిన పనులను త్వరలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు చేతుల మీదుగా శంఖుస్థాపనలు చేస్తామన్నారు. ఈ మధ్యనే కోరుట్ల పట్టణానికి రూ. 10కోట్లు, మెట్‌పల్లి పట్టణానికి రూ. 10కోట్లు మంజూరయ్యాయని, వాటికి సంబంధించిన పనులకు కూడా టెండర్లు పంపించామన్నారు. కేసీఆర్ పేదల పెన్నిదని, రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి దిశలో నడిపిస్తున్నారన్నారు. ఈ నిధుల మంజూరీకి కృషి చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్, ఆర్థికశాఖ మంత్రి హరీష్‌రావు, పంచాయితీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు.

# సింగరేణిని సర్వనాశనం చేస్తున్న కెసిఆర్ ప్రభుత్వం

**- సంస్థను ప్రైవేటీకరణ చేసే ఆలోచన కేంద్రంకు లేదు**
**- కార్మికులను తప్పుదోవ పట్టించేందుకే అసత్యపు ప్రచారాలు**
**- మాజీ ఎంపీ వివేక్, మాజీ ఎమ్మెల్యే సోమారపు సత్యనారాయణ**

**గోదావరిఖని, ప్రభాతవార్త:** ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు తరువాత లాభాల్లో ఉన్న సింగరేణి సంస్థను కెసిఆర్ కుటుంబం వారి స్వలాభానికి రాష్ట్ర ప్రభుత్వ జేబు సంస్థగా వాడుతూ సింగరేణిని సర్వనాశనం చేస్తుందని బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యుడు, మాజీ ఎంపీ డాక్టర్ గడ్డం వివేక్ వెంకట స్వామి, మాజీ ఎమ్మెల్యే, మాజీ ఆర్టీసీ చైర్మన్ సోమారపు సత్యనారాయణ అన్నారు. సింగరేణి ఆర్జీ 1 పరిధిలోని జిడికె 11వ గనిపై సోమారపు సత్యనారాయణ బాయి బాట కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా మాజీ ఎంపీ వివేక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి సింగరేణి సంస్థను ప్రైవేటీకరణ చేయాలనే ఆలోచన లేదని, ఈ విషయాన్ని స్వయంగా ప్రధాన మంత్రి మోడీయే చెప్పారని అన్నారు. అయినప్పటికీ కెసిఆర్ ప్రభుత్వంలోని మంత్రులు, ఎమ్మెల్యేలు రానున్న ఎన్నికల్లో కార్మికుల ఓట్లను దండుకోవాలనే ఉద్దేశ్యంతో కేంద్ర ప్రభుత్వంపై బురద జల్లుతూ అబద్ధపు ప్రచారాలు చేస్తున్నారని అన్నారు. తాడిచర్ల మైన్‌ను ప్రైవేట్ పరం చేసింది కెసిఆర్ ప్రభుత్వం కాదా అని, కల్వచర్ల మైన్‌ను తెలంగాణ ప్రభుత్వం వేలం ద్వారా దక్కించుకోకుండా ప్రైవేట్ వ్యక్తులకు అప్పజెప్పడం వాస్తవం కాదా అని, ఇక్కడ ప్రైవేట్ వ్యక్తులకు అప్పజెప్పి ఒరిస్సా నైని బ్లాక్‌ను సింగరేణి సంస్థ వేలం ద్వారా పాడి కైవసం చేసుకొని ప్రైవేట్‌కు అప్పజెప్పడం నిజం కాదా అని అన్నారు. కేవలం ఎన్నికల్లో వారి స్వలాభం కోసమే సింగరేణిని కేంద్ర ప్రభుత్వం ప్రైవేటీకరణ చేసేందుకు కుట్రలు పన్నుతోందని ఆరోపణలు చేస్తూ, ప్రజలను, కార్మికులను తప్పుదోవ పట్టిస్తున్నారని అన్నారు. కార్మికులు వీటిని గమనించాలని, రానున్న రోజుల్లో కెసిఆర్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని, ఈసారి తెలంగాణలో బిజెపి జెండా ఎగిరేలా కార్మికులు బిజెపికి మద్దతు పలకాలని అన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రావుల రాజేందర్, నాయకులు మల్లికార్జున్, పిడుగు క్రిష్ణ, సోమారపు లావణ్య అరుణ్ కుమార్, వీరన్న, వడ్డెపల్లి రాంచందర్, దుబాసి లలిత మల్లేష్, కోదాటి ప్రవీణ్, రాచకొండ కోటేశ్వర్, సాగి కిషన్ రావు, సునీల్, సురేందర్, నర్సింగ్ దొర, మల్లేష్ యాదవ్, తిప్పారపు మధు తదితరులున్నారు.






# మద్యం త్రాగి వాహనాలు నడుపరాదు

**- ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ కరీమ్ ఉల్లా ఖాన్**




**కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:** కరీంనగర్ సిపి ఎల్.సుబ్బరాయుడు ఆదేశాల మేరకు ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ కరీమ్ ఉల్లా ఖాన్ గురువారం డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో దొరికిన 54 మంది వ్యక్తులకు వారి కుటుంబ సభ్యుల సమక్షంలో కరీంనగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఆవరణలో కౌన్సిలింగ్ నిర్వహించారు. మద్యం త్రాగి వాహనం నడిపితే రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున దాని వల్ల వారి కుటుంబ సభ్యులు రోడ్డున పడే అవకాశం ఉందని కనుక వారి కుటుంబసభ్యులకు మద్యం త్రాగి వాహనాలు నడిపితే ప్రమాదాలు ఏవిధంగా జరుగుతాయో వారికి వివరించారు. మద్యం త్రాగి వాహనం నడిపినచో కోర్టు ఆదేశాల మేరకు వారి యొక్క డ్రైవింగ్ లైసెన్సు రద్దు చేయబడుతుందని అని, జైలు శిక్ష అనుభవించవలసి ఉంటుందని, ఈ సంవత్సరం ఇప్పటివరకు 20 మంది వ్యక్తులకు జైలు శిక్షపడిందని, కావున ఒకవేళ త్రాగి ఉంటే డ్రైవింగ్ చేసుకుంటూ వెళ్లకుండా ఆటోలలో వెళ్లాలని, దాని వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ హెచ్చరించారు.

# కాంగ్రెస్‌లో చేరిన పలువురు మహిళలు

**- కండువాలు వేసి స్వాగతం పలికిన కోమటిరెడ్డి**



**కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:** బిఆర్ఎస్, బీజేపీ ప్రభుత్వాలలో మహిళలు అన్ని రకాల ఇబ్బందులకు గురి అవుతున్నారని, గ్యాస్ ధరలతోపాటు పావలా వడ్డీ గాని రుణాలు గాని రావడం లేదని, నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటాయని నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి అన్నారు. నగర కాంగ్రెస్ కార్యాలయంలో సవారన్ స్ట్రీట్‌కు చెందిన 50 మంది మహిళలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ మహిళా సాధికారత కోసం నిరంతరం పాటు పడుతుందని, ఇప్పుడున్న కేంద్ర రాష్ట్ర ప్రభుతనఅవలు మహిళలపై భారం మోస్తూ పొదుపు సంఘాలను పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. అందుకే మహిళలు స్వచ్ఛందంగా కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో చర్ల పద్మ, ముల్కల కవిత, అన్నే జ్యోతి, శారద, పద్మ, అనసూయ, సరళతో పాటు 50 మంది మహిళలు పాల్గొన్నారు.

# మద్యం మత్తులో గొడవ

మొదటి పేజీ తరువాయి..

ఈ సంఘటన మరువకముందే తాజాగా బుధవారం రాంనగర్‌లోని ఓ పర్మిట్ రూంలో జరిగిన గొడవ చేపూరి పవన్ అనే వ్యక్తి ప్రాణాలను సైతం బలితీసుకుంది. కొత్తపల్లి మండలం ఎలగందల్ గ్రామానికి చెందిన చేపూరి పవన్ రాత్రి సుమారు 9 గంటలకు రాంనగర్‌లోని ఓ వైన్స్‌లోని పర్మిట్ రూమ్‌లో మద్యం సేవించడానికి వచ్చిన కొంతమందితో గొడవకు దిగినట్లు సమాచారం. దీంతో వారు మూకుమ్మడిగా పవన్‌పై దాడి చేయడంతో తీవ్ర గాయాల పాలయ్యాడు. దీంతో పవన్‌ను స్థానికులు చికిత్స కోసం ఆసుపత్రికి తరలించారు. మృతుడు పవన్ కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు, పవన్ చికిత్స పొందుతూ దాదాపు రాత్రి 12 గంటల సమయంలో మృతి చెందినట్లు తెలిపారు. మృతునికి భార్య గతంలోనే మృతి చెందగా, కుమారుడు, కూతురు ఉన్నట్లు తెలుస్తుంది. ఈ సంఘటనపై కరీంనగర్ టూ టౌన్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# కేసిఆర్ బూటకపు హామీలకు ఇక ఓట్లు పడవు..

**-బిజెపి జిల్లా అధ్యక్షుడు కృష్ణారెడ్డి**
**-ఐదు మండలాల పరిధిలో ధర్నాలు, వినతి పత్రాలు..**
**- ధర్నాను విచ్ఛినం చేసిన పోలీసులు**

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:



భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధిష్టానం ఇచ్చిన పిలుపుమేరకు గురువారం కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గంలోని జమ్మికుంట, హుజురాబాద్, కమలాపూర్, ఇల్లందకుంట, వీణవంక మండలాల పరిధిలో బిజెపి శ్రేణులు స్థానిక తహసిల్దార్ కార్యలయాల ముందు ధర్నాలు నిర్వహించి, తహసిల్దార్‌లకు వినతి పత్రాలు సమర్పించారు. హుజురాబాద్, జమ్మికుంట తహసిల్దార్ కార్యలయాలల ముందు చేపట్టిన బిజెపి ధర్నాకు జిల్లా బిజెపి అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి హజరై బిఆర్ఎస్ ప్రభుత్వ తీరును, ముఖ్యమంత్రి కేసిఆర్ బూటకపు హామీలను కృష్ణారెడ్డి తూర్పారా పట్టారు. పథకాలను సక్రమంగా అమలు చేయలేని కేసిఆర్ ప్రభుత్వానికి ప్రజలు గుణపాఠం చెప్పాలని, ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని పథకాలు ప్రవేశపెడుతూ ప్రజలను మళ్లీ మోసం చేసే ప్రయత్నం చేస్తున్నారని కృష్ణారెడ్డి బిఆర్ఎస్ ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. రాష్ట్రంలో కేసిఆర్ బిఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని, 2014, 2019 ఎన్నికల సందర్భంగా ప్రకటించిన పథకాలను సక్రమంగా అమలు చేయలేని స్థితిలో కేసిఆర్ సర్కార్ ఉందని, బూటకపు మాటాలతో, పథకాల పేర్లు చెప్పుకుని ఇనేళ్లుగా కేసిఆర్ ప్రభుత్వం పబ్బం గడుపుతుందని, పథకాలను సక్రమంగా అమలు చేయలేని బిఆర్ఎస్ ప్రభుత్వానికి రాబోయే ఎన్నికలలో ప్రజలు తగిన గుణపాఠం చెపాల్సని కృష్ణారెడ్డి అన్నారు. అర్హులైన పేదలందరికి బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రకటించిన సంక్షేమ పథకాలు, డబుల్ బెడ్‌రూం ఇండ్లు, నిరుద్యోగ భృతి, రేషన్‌కార్డులు, వివిధ రకాల పెన్షన్లు వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేసారు. ఎన్నికల హామీలను రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన సంక్షేమ పథకాలను తక్షణమే కేసిఆర్ సర్కార్ నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ శాంతియుతంగా చేస్తున్న ధర్నాలను పోలీసులు విచ్ఛినం చేయడం సరికాదన్నారు. రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని అనేక ప్రకటనలు చేస్తున్నారని, బిసి బంధు, మైనార్టీ బంధు, గిరిజన బంధు, గృహలక్ష్మి, లాంటివి ప్రకటించారు. కానీ ఎవరికి ఒక్క రూపాయి ఇవ్వడం లేదని విమర్శించారు. కేసిఆర్ ఇవన్ని ఎన్నికల కోసమే ప్రకటిస్తున్నారని, కేసిఆర్ మాటలకు, చేతలకు పొంతనలేదని, కేసిఆర్ మోసపు మాటలు ప్రజలు నమ్మడానికి సిద్ధంగా లేరని, రాబోయే కాలంలో కేసిఆర్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని కృష్ణారెడ్డి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్‌రావు, జీడి మల్లేష్, పొనగంటి శంకరయ్య, శీలం శ్రీనివాస్, గంగిశెట్టి రాజు, రాముల కుమార్, కందుల విజేందర్‌రెడ్డి, ప్రభాకర్, తూర్పాటి రాజు, ఆకుల రాజేందర్, విజయ్, చంద్రిక, స్వరూప, నిరూపరాణిలతో పాటు పలువురు పాల్గొన్నారు.

# పథకాలు సక్రమంగా అమలు చేయలేని చేతకాని దద్దమ్మ ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం

**- బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి**

జమ్మికుంట, ప్రభాత వార్త:



రాష్ట్రంలోని కేసిఆర్, బిఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల హామీలను, ప్రకటించిన సంక్షేమ పథకాలను అమలు చేయడంలో ఘోరంగా విఫలమైందని, రెండు పర్యాయాలు ఎన్నికల సందర్భంగా ప్రకటించిన పథకాలను నేటికి సక్రమంగా అమలు చేయలేని దౌర్భాగ్య స్థితిలో కేసిఆర్ సర్కార్ ఉందని, రాష్ట్రంలోని కేసిఆర్ సర్కార్ మాటల ప్రభుత్వమని, పథకాలు సక్రమంగా అమలు చేయలేని చేతకాని దద్దమ్మ ప్రభుత్వమని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి తీవ్రంగా విమర్శించారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు అర్హులైన ప్రజలందరికి బిఆర్ఎస్ ప్రకటించిన సంక్షేమ పథకాలు, డబుల్ బెడ్ రూమ్ ఇల్లులు వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ బిజెపి జమ్మికుంట పట్టణ శాఖ ఆధ్వర్యంలో గురువారం మండల తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..... బిఆర్ఎస్ ప్రభుత్వం తొమ్మిదిన్నర ఏళ్ళ పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీలను తక్షణం నేరవేర్చాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా డబుల్ బెడ్ రూం ఇల్లులు, వివిధ రకాల పింఛన్లు, రేషన్ కార్డులు, దళిత బంధు, నిరుద్యోగ భృతి లాంటి హామీలను అమలు చేయడంలో కేసీఆర్ సర్కార్ ఘోరంగా విఫలమైందన్నారు. అర్హులైన ప్రజలు ఎంతో మంది ఉన్న నేటికి ప్రభుత్వ పథకాలు అందడం లేదని, ఇది పూర్తిగా ప్రభుత్వ వైఫల్యమన్నారు. మళ్ళీ రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని అనేక మోసపూరిత ప్రకటనలు చేస్తున్నారని, బిసి బంధు, మైనార్టీ బంధు, గిరిజన బంధు, గృహలక్ష్మి లాంటివి ప్రకటించారు. కానీ ఎవరికి ఒక్క రూపాయి ఇవ్వడం లేదని విమర్శించారు. కేసీఆర్ ఇవాన్ని ఎన్నికల కోసమే ప్రకటిస్తున్నారని, కేసీఆర్ మాటలకు, చేతలకు పొంతనలేదని, కేసీఆర్ మోసపూరితపు మాటలు ప్రజలు నమ్మడానికి సిద్ధంగా లేరని, రాబోయే కాలంలో కేసీఆర్ ప్రభుత్వానికి కర్రు కాల్చి వాత పెట్టడానికి సిద్ధంగా ప్రజలు ఉన్నారని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ఎర్రబెల్లి సంపత్ రావు, మాద గౌతం రెడ్డి, జీడి మల్లేష్, శీలం శ్రీనివాస్, కళ్ళెం సత్తిరెడ్డి, పుప్పాల రఘు, కోరే రవీందర్, తిరుపతి రెడ్డి, పల్లపు రవి, పుల్లూరి ఈశ్వర్, బేమిరి కిషన్, కొండల్ రెడ్డి, ఠాగూర్ రాజేష్, కైలాస కోటి గణేష్, చైతన్య రెడ్డి, అప్పం మధు యాదవ్, ఇటికల స్వరూప, ఠాగూర్ రాకేష్, మోదం రాజు, శనిగరపు రవి, బూరుగుపల్లి రామ్, రామస్వామి, విజయ్, ప్రవీణ్, అన్నపూర్ణ, లక్ష్మి, స్వరూప, వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే నేరవేర్చాలి

సైదాపూర్, ప్రభాత వార్త:

రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే నేరవేర్చాలని బిజెపి మండల అధ్యక్షులు కందుల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం బిజెపి నాయకులు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను నేరవేర్చాలని ధర్నా నిర్వహించి ఎమ్మార్వో కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వెంటనే నేరవేర్చాలని అర్హులైన పేదలందరికి డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళను నిర్మించాలని, ఎలంటి షరతులు లేకుండా గృహలక్ష్మి పథకాలు అమలు చేయాలని, దళితులందరికి దళిత బంధు, బిసిలకు బిసి బంధు ఇవ్వాలని, రైతు బంధు రానివారు అందరికి నిధులు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం ఎమ్మార్వో కి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసిలు జంపాల సంతోష్, జెల్ల మహేష్, కూనమళ్ళ విజయ మొండయ్య, కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి మెరుగు శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి గాజుల రమేష్, ఉపాధ్యక్షులు మునిగంటి సంతోష్, పెసరు అశోక్, ఓబిసి మోర్చా అధ్యక్షులు నెల్లి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి వెనగంటి రాజు,



ఒజ్జె రాజు, సందుపట్ల సత్యం, దొమ్మటి వీరన్న, సుదర్శన్ చారీ, పూదరి తిరుపతి, పెసరు రాములు, గుజ్జిగా రాజమొగిళి, కలకోటి సమ్మయ్య, చిట్యాల రమేష్, గొడుగు బాబు తదితరులు పాల్గొన్నారు.

# హుజూరాబాద్ వార్త

# గృహలక్ష్మి దరఖాస్తులను సర్వే చేసిన అధికారులు

జమ్మికుంట, ప్రభాత వార్త:



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన గృహలక్ష్మి పథకానికి జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని 30 వార్డులలో దరఖాస్తు చేసుకున్న అర్హులైన లబ్ధిదారులకు గుర్తించే ప్రక్రియ గురువారం షురూ చేశారు. అధికారులు దరఖాస్తు చేసుకున్న ప్రతి లబ్ధిదారులు ఇంటికి వెళ్ళి గృహలక్ష్మి పథకానికి వారు అర్హత కలిగి ఉన్నారా లేదా అనే వివరాలను వారి స్థితిగతులను క్షుణ్ణంగా సర్వే చేసి పరిశీలిస్తున్నారు. వార్డులలో సర్వేకు వచ్చిన అధికారులకు 21వ వార్డులో మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు, 19వ వార్డులో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ దేశిని స్వప్న కోటితో పాటు అన్ని వార్డులలో వార్డు కౌన్సిలర్లు సర్వేకు వచ్చిన అధికారులకు సహకరించారు. క్షుణ్ణంగా లబ్ధిదారుల స్థితిగతుల సర్వే చేసి అర్హులైన లబ్ధిదారుల జాబితాను ఎంపిక చేస్తున్నారు. గృహలక్ష్మి దరఖాస్తులను 16, 28వ వార్డులలో మున్సిపల్ కమిషనర్ బి. శ్రీనివాస్, వార్డు ఆఫీసర్, ఆర్‌పిలు దరఖాస్తుల ఇండ్ల వద్దకు వెళ్ళి దరఖాస్తుల స్థితిగతులను సర్వే చేసి క్షుణ్ణంగా పరిశీలించారు. మొత్తం దరఖాస్తులు 30 వార్డులలో 1844 రాగా పరిశీలన చేసినవి 689, అర్హులు 196 మంది లబ్ధిదారులు కాగా, అనర్హులు 493 మంది ఉన్నారు. మిగిలినవి 1155 మంది దరఖాస్తు దారులను సర్వే చేసి అర్హులను గుర్తించవలసి ఉందని సర్వే అధికారులు తెలిపారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి

జమ్మికుంట, ప్రభాత వార్త:



ఇటీవల జమ్మికుంట మండలంలోని పలు గ్రామాల్లో పలు కారణాలతో మృతి చెందిన మృతుల కుటుంబాలను గురువారం ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. మండలంలోని అంకుషాపూర్, మడిపల్లి, వావిలాల, గోపాల్ పూర్ లో వివిధ కారణాలతో మరణించిన వారి కుటుంబాలకు ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... మృతి చెందిన వారి కుటుంబాలకు అండగా ఉంటానని తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు. దీంతో పాటు ప్రభుత్వం నుంచి ఏమైనా పథకాలు వర్తిస్తే తప్పక వాటిని కూడా ఇప్పించే ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. ఆయన వెంట జమ్మికుంట జడ్‌పిటిసి డాక్టర్ శ్రీరాం శ్యాం, ఎంపిపి దొడ్డె మమత దుర్గాప్రసాద్, కెడిసిసిబి వైస్ చైర్మన్ పింగిళి రమేష్, గ్రామ సర్పంచులు, ఎంపిటిసిలు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రావణమాస ఉత్సవ అభిషేకములు ప్రారంభం

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :

జగిత్యాల పట్టణంలోని బ్రాహ్మణ వీధి హరిహారాలయంలో గురువారం నిజ శ్రావణ మాసం పురస్కరించుకొని పరమ శివునికి అభిషేక కార్యక్రమాలు అఖిల బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో ఉదయం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఆలయాన్ని సర్వాంగ సుందరంగా విద్యుత్ దీపాలతో అలంకరించారు. పంచామృతాలతో, వివిధ ఫల రసాలతో మూలమూర్తిని అభిషేకించారు. భక్తులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు. విచ్చేసిన భక్తులకు తీర్థప్రసాద వితరణ ఆశీర్వచనం చేశారు. పరమశివుని నామస్మరణతో ఆలయమంతా మారుమోగింది. అదే విధంగా జగిత్యాల జిల్లా కేంద్రంలోని విశ్వేశ్వర ఆలయం, శ్రీ భక్త మార్కండేయ ఆలయంతో పాటు పొలాస్పేశ్వర ఆలయం, దుబ్బరాజన్న ఆలయాల్లో స్వామివారిని దర్శించుకోవడానికి భక్తులు విశేష సంఖ్యలో ఆలయానికి చేరుకున్నారు.

# పెద్దపల్లి వార్త

## రాజకీయాలకు అతీతంగా అర్హులకు సంక్షేమ పథకాలను అందించాలి

ముస్తాబాద్, ప్రభాతవార్త.



బిజెపి పార్టీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు మండలంలోని బిజెపి పార్టీ అధ్యక్షుడు కస్తూరి కార్తీక్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక తహశీల్దార్ కార్యాలయం ముందు బైఠాయించి ప్రజా సమస్యలపై, ప్రభుత్వ పాలన పట్ల నిరసన తెలిపి తహశీల్దార్ గణేష్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో చేపట్టిన సంక్షేమ పథకాల్లోకొన్నింటిని నాయకులు తమ రాజకీయ అనుయాయులకు ఇస్తున్నారని ఆరోపిస్తూ అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను రాజకీయాలకు అతీతంగా అమలు చేయాలని, డబుల్ బెడ్ రూం ఇళ్లు, దళిత బంధు, బిసి బంధు పథకాల అమలులో తీవ్ర జాప్యం జరుగుతుందని, ఎన్నికల ముందు ప్రకటనలు చేసి తూతూ మంత్రంగా అమలు చేసి, మళ్లీ ఎన్నికల్లో లబ్ది పొందాలని చూస్తున్నారని, ప్రజలు అన్ని గమనిస్తున్నారని, వెను వెంటనే ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన లబ్ధిదారులను అందరినీ గుర్తించి అమలు చేయాలని, లేని యెడల రానున్న రోజుల్లో అధికార పార్టీ నాయకులను ఎక్కడికక్కడ ప్రజలతో కలిసి అడ్డుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి మల్లారపు సంతోష్ రెడ్డి, జిల్లా కార్యదర్శి మీస సంజీవ్, అసెంబ్లీ కన్వీనర్ కరెడ్ల మల్లారెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ ఏళ్ల గిరిధర్ రెడ్డి, కిసాన్ మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సుధాకర్ రెడ్డి, మహిళా మోర్చ మండల అధ్యక్షురాలు కమిటికారి పద్మ, జిల్లా సహాయ కార్యదర్శి బాద నరేష్, బిజెవైఎం మాజీ మండల అధ్యక్షుడు బోయిని అజయ్, ప్రధాన కార్యదర్శి కళ్యాణ్ యాదవ్, ఊరడి రాజు, చీకోటి మహేష్ పాల్గొన్నారు.

## రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమే

కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు
మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్

గోదావరిఖని, ప్రభాతవార్త.

కేంద్రంలోని బిజెపి, రాష్ట్రంలోని బిఆర్ఎస్‌ల పాలనతో ప్రజలు విసుగు చెందారని, ఇక రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమేనని పార్టీ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ అన్నారు. గోదావరిఖని గంగానగర్‌కు చెందిన యువకులు గురువారం కాంగ్రెస్ పార్టీ మైనారిటీ నాయకుడు జుబేర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి గురువారం కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు కాంగ్రెస్ పార్టీతోనే న్యాయం జరుగుతుందని, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పేదలకు అన్యాయం చేస్తూ, బడా పారిశ్రామిక వేత్తలకు దోచి పెడుతుందని, రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం కేవలం ప్రజలకు మాయ మాటలు చెబుతూ కాలం వెళ్ల దీస్తుందని, ఇక వీరి పాలనకు ప్రజలు చరమ గీతం పాడుతారని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు



నజీం, కౌటం సతీష్, సత్యప్రసాద్, ఆరిఫ్ తదితరులున్నారు.

## ఆగస్టు 20 నాటికి గృహలక్ష్మి దరఖాస్తుల ధ్రువీకరణ పూర్తి చేయాలి

- అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్

సుల్తానాబాద్, ప్రభాతవార్త.



ఆగస్టు 20 నాటికి గృహలక్ష్మి దరఖాస్తుల ధ్రువీకరణ పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్ అధికారులకు సూచించారు. గురువారం సుల్తానాబాద్ మండలంలోని గర్రెపల్లి గ్రామంలో పర్యటించిన అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్ గృహలక్ష్మి పథకం దరఖాస్తుల ధ్రువీకరణ ప్రక్రియ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. గర్రెపల్లి గ్రామంలో గృహలక్ష్మి పథకానికి దాదాపు 197 మంది లబ్ధిదారులు దరఖాస్తు చేసుకున్నారని, ఇప్పటి వరకు 98 దరఖాస్తులను అధికారులు క్షేత్ర స్థాయిలో ధ్రువీకరణ ప్రక్రియ పూర్తి చేశారని, ప్రభుత్వం నిర్దేశించిన గడువు ఆగస్టు 20లోగా దరఖాస్తుల ధ్రువీకరణ ప్రక్రియ పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ అధికారులకు సూచించారు. గృహలక్ష్మి పథకం కింద ప్రభుత్వం సొంత జాగా ఉన్న పేదలకు ఇండ్ల నిర్మాణానికి 3లక్షల రూపాయలను అందిస్తుందని, అర్హులైన పేదలకు ఈ పథకం అందే విధంగా పూర్తి పారదర్శకంగా ప్రభుత్వ మార్గ దర్శకాల ప్రకారం లబ్ధిదారుల ఎంపిక ఉండాలని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు. గృహలక్ష్మి మొదటి దశలో ప్రభుత్వం ప్రతి అసెంబ్లీ నియోజక వర్గానికి 3వేల ఇండ్ల చొప్పున కేటాయించిందని, మన పెద్దపల్లి జిల్లాలో ఉన్న పెద్దపల్లి, రామగుండం నియోజక వర్గాలకు 3వేల చొప్పున ఇండ్లు, మంథని నియోజక వర్గానికి 1500 ఇండ్లు, ధర్మారం మండలానికి 975 ఇండ్లు మొత్తం జిల్లాకు 8475 ఇళ్ల కేటాయించడం జరిగిందని అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ పర్యటనలో అదనపు కలెక్టర్ వెంట సుల్తానాబాద్ తహశీల్దార్ మధుసూదన్ రెడ్డి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మాట ఇచ్చి మరిచిన మంత్రిని అడ్డుకుంటాం

ముస్తాబాద్, ప్రభాతవార్త.

మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ ఎబివిపి ఆధ్వర్యంలో ముస్తాబాద్-కామారెడ్డి ప్రధాన రహదారిపై ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై రాష్ట్ర హాస్టల్స్ కన్వీనర్ మారవేణి రంజిత్ కుమార్ మాట్లాడుతూ మండలానికి డిగ్రీ కళాశాల మంజూరు చేస్తానని మాట ఇచ్చి మరిచిన మంత్రి కళాశాల మంజూరు చేశాకే మండలానికి రావాలని, లేని పక్షంలో విద్యార్థులతో కలిసి మంత్రిని ఎక్కడికక్కడ అడ్డుకుంటామని హెచ్చరించారు. బడుగు, బలహీన వర్గాలకు చెందిన పేద, మధ్య తరగతి గిరిజన విద్యార్థులు డిగ్రీ కళాశాల అందుబాటులో లేక డిగ్రీ చదువుకు దూరమవుతున్నారని, స్థానిక నాయకులు మంత్రి దృష్టికి తీసుకెళ్లి తక్షణమే డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని అన్నారు. అలాగే మండలంలో శిథిలావస్థలో ఉన్న స్కూళ్లను బాగు చేయాలని, స్కూళ్లలో స్వీపర్లు, స్కావెంజర్లు లేక ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పెండింగ్‌లో ఉన్న ఫీజు రియంబర్స్‌మెంట్ నిధులను వెంటనే విడుల చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. కార్యక్రమంలో



జిల్లా కన్వీనర్ అక్కెం నాగరాజు, ఎస్ఎఫ్‌డి విభాగ్ కన్వీనర్ ప్రశాంత్, దరహా సోత్ ప్రకాష్, మండల, పట్టణ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## వినూత్న కార్యక్రమం చేపట్టిన బిఆర్ఎస్ నాయకురాలు సంధ్యారాణి

గోదావరిఖని, ప్రభాతవార్త.



ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసిన సందర్భంగా గోదావరిఖని ఆర్టీసీ బస్ డిపోలో జడ్పిటిసి, బిఆర్ఎస్ నాయకురాలు కందుల సంధ్యారాణి వినూత్న కార్యక్రమాన్ని గురువారం వేకువజామున నిర్వహించారు. ఆర్టీసీ సిబ్బందితో ఆనందోత్స హాలతో ఏకంగా డిపోలోని బస్‌లనే కెసిఆర్ అనే అక్షరాలుగా నిలిపి కెసిఆర్‌పై ఉన్న అభిమానాన్ని చూపుతూ వినూత్నంగా కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆర్టీసీ ఉద్యోగులకు, ప్రయాణికులకు స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆర్టీసీ సిబ్బంది డి.రామయ్య, డ్రైవర్ రామన్న, మెకానిక్ చంద్ర మల్లేష్, భాను ప్రజ్వీన్, ఆర్.రాజయ్య తదితరులున్నారు.

## మాజీ మేయర్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే

గోదావరిఖని, ప్రభాతవార్త.



రామగుండం మాజీ మేయర్ కొంకటి లక్ష్మినారాయణ తల్లి మల్లమ్మ మృతి చెందగా, బుధవారం రాత్రి ఆయన స్వగృమంలో ఎమ్మెల్యే కోరుకంటి చందర్ కలిసి పరామర్శించారు. ముందుగా మల్లమ్మ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఎమ్మెల్యే వెంట అంతర్గాం జడ్పిటిసి ఆముల నారాయణ, డిప్యూటీ మేయర్ నడిపల్లి అభిషేక్ రావు, నాయకులు పర్లపల్లి రవి, నారాయణదాసు మారుతి తదితరులున్నారు.

## తాజోద్దీన్ బాబాను దర్శించుకున్న ఎమ్మెల్యే

గోదావరిఖని, ప్రభాతవార్త.



రామగుండం కార్పొరేషన్ 23వ డివిజన్ పరిధిలోని హజ్రత్ తాజోద్దీన్ బాబా మందిరాన్ని ఎమ్మెల్యే కోరుకంటి చందర్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా బాబాకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. రామగుండం నియోజక వర్గ ప్రజలను చల్లంగా చూడాలని వేడుకున్నారు. సిఎం కెసిఆర్ మూడవసారి ముఖ్యమంత్రిగా గెలిచి హ్యాట్రిక్ కొట్టేలా దీవించాలని వేడుకున్నారు. ఆయ వెంట అంతర్గాం జడ్పిటిసి ఆముల నారాయణ, డిప్యూటీ మేయర్ నడిపల్లి అభిషేక్ రావు, కార్పొరేటర్‌సాగంటి శంకర్, అయిత శివకుమార్, నాయకులు దాసరి ఆనంద్ తదితరులున్నారు.

## డిజిటల్ సేవ కేంద్ర ప్రారంభానికి సన్నాహాలు

సుల్తానాబాద్, ప్రభాతవార్త.

డిజిటల్ సేవా కేంద్రాన్ని త్వరలోనే ప్రారంభించడానికి సన్నాహాలు చేస్తున్నామని సింగల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్ అన్నారు. స్థానిక సంఘ కార్యాలయంలో పాలక వర్గ సమావేశాన్ని ఏర్పాటు చేసి విలేకరులతో మాట్లాడుతూ రైతులకు రుణ మాఫీ చేయడంపై పాలక వర్గం హర్షం వ్యక్తం చేసింది. 26వేల లోపు 126 మందికి, 56వేల లోపు 24 మందికి, 99వేల లోపు 369 మందికి రుణ మాఫీ రైతుల అకౌంట్లలో జమా అయిందని అన్నారు. రూర్బన్ కింద నిర్మించుకున్న రెండు గోదాములను మార్కెడ్ నుంచి అనుమతి వచ్చిన అనంతరం ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. రైతులకు మరిన్ని సేవలు అందించేందుకు పాలక వర్గం కృషి చేస్తుందని, సుల్తానాబాద్ సంఘానికి ఏ గ్రేడ్ వచ్చిందని అన్నారు. సంఘంలో లావాదేవీలు పెరిగాయని, సంఘాన్ని దేశంలోని మొదటి స్థానంలో నిలిపేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. రైతులకు రుణ మాఫీ కాని వారి లిస్ట్‌ను త్వరలో అధికారులకు పంపిస్తామని అన్నారు. కార్యక్రమంలో డైరెక్టర్లు పన్నాల రాములు, రాజయ్య, గోపాల్, సీఈవో సంతోష్ తదితరులున్నారు.



# చొప్పదండి వార్త



# బిఆర్ఎస్ కార్యకర్తలకు అండగా పార్టీ ప్రమాదబీమా

**- చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్**

**రామడుగు ప్రభాతవార్త:**

బిఆర్ఎస్ కార్యకర్తలకు ఎలాంటి ఆపద వచ్చిన పార్టీ కంటికి రెప్పలా కాపాడుకుంటుందని చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ పేర్కొన్నారు. మండలంలోని రాంచంద్రాపూర్ గ్రామానికి చెందిన ఈరెల్లి లచ్చయ్య కొద్ది రోజుల క్రితం ప్రమాదవశాత్తు మృతిచెందారు. ఈ మేరకు ఈరెల్లి లచ్చయ్యకు పార్టీ ప్రమాదబీమా ఉండటంతో రెండు లక్షల రూపాయల ప్రమాదబీమా మంజూరు అయ్యిందని దీంతో గురువారం బాధిత కుటుంబ సభ్యుల ఇంటికి వెళ్లి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీ కార్యకర్తలకు ప్రమాదబీమాను మొదటగా ప్రవేశపెట్టిన ఏకైక పార్టీ బిఆర్ఎస్ పార్టీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ చాడ ప్రసూన శేఖర్ రెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు గంట్ల జితేందర్ రెడ్డి, గోపాల్‌రావుపేట వ్యవసాయ మార్కెట్‌కమిటి చైర్మెన్ మామిడి



తిరుపతి, వైస్ చైర్మెన్ చాడ ప్రభాకర్‌రెడ్డి, ఎంపిటిసి సభ్యులు శ్యాంసుందర్, గంట్ల వెంకట్‌రెడ్డి, కలిగేటి లక్ష్మణ్, శనిగరపు అనిల్, లంక మల్లేశం, పైండ్ల శ్రీనివాస్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మద్యాహ్న బోజనం ఏర్పాటు చేయాలి

**చొప్పదండి ప్రభాతవార్త:**

భారత విద్యార్థి ఫేడరేషన్ ఎస్ఎఫ్ఐ చొప్పదండి మండల కమిటి ఆద్వర్యంలో ఎమ్మార్వో నరేందర్ విద్యారంగ సమస్యలు పరిష్కారించాలని వినతి పత్రం అందించారు. ఈ సందర్బంగా జిల్లా కమిటి సభ్యులు రత్నం సురేష్ మాట్లాడుతూ విద్యారంగ సమస్యలు పరిష్కారించాలని వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలోచదువుతున్న విద్యార్థులు కళాశాలకు వెళ్లాలి అంటే దాదాపు మూడు కిలోమీటర్ల నడుచుకుంటూ వెళ్లే పరిస్థితి కనిపిస్తుందని కాబటి వెంటనే జూనియర్ కళాశాల విద్యార్థులకు బస్సు సౌకర్యం కల్పించి ఉచిత బస్సు పాసులు ఇవ్వాలని కోరారు. విద్యార్థులకు రావల్సిన స్కాలర్ షిప్‌లు ఇంతవరకు కూడా రాలేదని వారు తెలిపారు. కావున పెండింగ్‌బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో ప్రభుత్వ సంక్షేమ కళాశాల హస్టల్‌ను ఏర్పాటు



చేయాలని వారు తెలిపారు. ఈకార్యక్రమంలో బాగ్యరాజు, చిరంజీవి, సాయి మనోజ్, తదితరులు పాల్గొన్నారు.

## తహసీల్దార్ కార్యాలయం ముందు బిజేపి నేతల ఆందోళన

**రామడుగు ప్రభాతవార్త:**



ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి కెసిఆర్ ఇచ్చిన హామీలను, ప్రవేశపెట్టిన పథకాలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ భారతీయ జనతాపార్టీ మండల శాఖ ఆద్వర్యంలో గురువారం తహసీల్దార్ కార్యాలయం ముందు బిజేపి నాయకులు బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్బంగా దళిత మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి జాడి బాల్ రెడ్డి మాట్లాడుతూ వెంటనే ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చకుంటే రాబోయే రోజుల్లో లబ్దిదారులతో కలిసి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున నిరసన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు పొన్నం శ్రీనివాస్ గౌడ్, ఉప్పు రామ్ కిషన్, మండల ప్రధాన కార్యదర్శి పోచంపల్లి నరేష్, మండల ఉపాధ్యాక్షులు అంబటి నర్సింగరావు, దళిత మోర్చా మండల అద్యక్షులు సంటి జితేందర్, యువమోర్చా నాయకులు ఎడవెల్లి రామ్, ఎడవెల్లి లక్ష్మణ్, బండారి శ్రీనివాస్, ఉత్తెమ్, కనకరాజు, మారుకొండ అనిల్, సీనియర్ నాయకులు జిట్ట వేణి అంజిబాబు, బండ తిరుపతిరెడ్డి, మాదం ఎల్లయ్య,రాగం కనకయ్య, సింగసాని మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

## టిఆర్ఎస్ ఎస్‌సి సెల్ మండల ప్రధాన కార్యదర్శిగా పెద్దల్లి ప్రభాకర్

**చొప్పదండి ప్రభాతవార్త:**



టిఆర్ఎస్ పార్టీ మండల ఎస్సీ సెల్ జనరల్ సెక్రటరీగా మంగళపల్లి గ్రామానికి చెందిన పెద్దల్లి ప్రభాకర్‌ను నియమిస్తూ బూర్గు పల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియామక పత్రాలను ఎమ్మెల్యే సుంకె రవిశంకర్‌అందజేశారు. దళితుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కృషిని ప్రజల్లోకి తీసుకెల్లి ప్రభుత్వాన్ని పార్టీని బలోపేతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వెల్మ నాగిరెడ్డి, ఉపసర్పంచ్ పెద్దెల్లి సురేష్, బిఆర్ఎస్ పార్టీ మండల శాఖ అద్యక్షులు వెల్మ శ్రీనివాస్ రెడ్డి, పట్టణఅద్యక్షులు లోక రాజేశ్వర్ రెడ్డి, మండల నాయకులు గాండ్ల లక్ష్మణ్, ఫృథ్వి శైలు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ వైద్య సిబ్బందికి సన్మానం

**రామడుగు ప్రభాతవార్త:**



స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా ఉత్తమ వైద్యులుగా అవార్డులు అందుకున్న డాక్టర్ దయ్యాల అరుణ ఆశా వర్కర్ హెప్సిబాను మండలంలోని రుద్రారం పల్లె దవాఖానలో పద్మశాలి యువజన సంఘంజిల్లా ఉపాధ్యాక్షులుగా కొలిపాక కమలాకర్ ఆద్వర్యంలో శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్బంగా కొలిపాక కమలాకర్ మాట్లాడుతూ పల్లె దవఖానాలే సమగ్ర ఆరోగ్య బిందువులని ప్రజల ఆరోగ్యమే తమ క్షేమంగా బావిస్తూ ఎంతో బాధ్యతగా సిబ్బంది విధులు నిర్వర్తించడం గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో డా. ఐత శ్వేత, గీతాంజలి, మోడల్ స్కూల్ కరస్పాండెంట్ గుర్రం రాజశేఖర్ గౌడ్, బిఆర్ఎస్ యూత్ మండల ఉపాధ్యాక్షులు బుధారపు కార్తిక్, పద్మశాలి సంఘం జిల్లా నాయకులు పెంటి ఆంజనేయులు, ఆశ వర్కర్ అంజమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## గృహలక్ష్మి దరఖాస్తుల పరిశీలన

**చొప్పదండి ప్రభాతవార్త:**

చొప్పదండి మున్సిపాలిటి పరిధిలోని ఆరవ వార్డులో గృహలక్ష్మి



పథకంలో భాగంగా వచ్చిన దరఖాస్తులను స్థానిక ఆరోవార్డు కౌన్సిలర్ జిల్లా మున్సిపల్ కౌన్సిల్ ఫోరం చైర్మెన్ వడ్లూరి గంగరాజుతో కలిసి మున్సిపల్ కమీషనర్ శాంతికుమార్ పరిశీలించారు. ఈ సందర్బంగా జిల్లా మున్సిపల్ కౌన్సిల్ ఫోరం వడ్లూరి గంగరాజు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గృహలక్ష్మి పథకాన్ని ప్రతి నిరుపేద సొంతింటి కలను నెరవేర్చడం కోసం ప్రవేశపెట్టబడిందని పేద ప్రజల కలల స్వప్నమని ఈ సందర్బంగా అన్నారు. ఇది నిరంతర ప్రక్రియని ఎప్పుడైనా దరఖాస్తు చేసుకోవచ్చని అర్హులైన ప్రతి ఒక్కరికి దశలవారిగా ఇండ్లు మంజూరు చేస్తామని అన్నారు. పేదల బ్రతుకుల్లో వెలుగులు నింపుతున్న అనేక సంక్షేమ పథకాలను ముఖ్యమంత్రి ప్రవేశపెట్టడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ శాంతికుమార్, మేనేజర్ ప్రశాంత్, వార్డు స్పెషలాఫీసర్ స్వర్ణ, గోపాల్, పవన్ వార్డు నాయకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పట్టణ యువజన కాంగ్రెస్ అద్యక్షులుగా కునమల్ల రాజశేఖర్

**చొప్పదండి ప్రభాతవార్త:**



చొప్పదండి పట్టణానికి చెందిన కునమల్ల రాజశేఖర్‌ను చొప్పదండి పట్టణ యువజన కాంగ్రెస్‌అద్యక్షులుగా నియమిస్తూ చొప్పదండి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అద్యక్షులు ముత్యం శంకర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్బంగా నూతనంగా నియామకం అయిన కునమల్ల రాజశేఖర్ మాట్లాడుతూ నియోజక వర్గంలో యువజన కాంగ్రెస్ బలోపేతం చేయటంతో పాటు యువత వివిధ సమస్యల మీద నిరంతరం పోరాడు తానని అలాగే నియోజక వర్గంలో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేస్తానని తెలిపారు. తన నియామకానికి సహకరించిన యువజన కాంగ్రెస్ రాష్ట్ర అద్యక్షులు శివసేనా రెడ్డి, మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్, చొప్పదండి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ మేడపల్లి సత్యం, కరీంనగర్ జిల్లా అద్యక్షులు కవ్వంపల్లి సత్యనారాయణ, యువజన కాంగ్రెస్ జిల్లా అద్యక్షులు పడాల రాహుల్, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అద్యక్షులు ముత్యం శంకర్ లకు కునమల్ల రాజశేఖర్ కృతజ్ఞతలు తెలిపారు.

## ఆర్థిక సహాయం అందజేసిన బండపల్లి యాదగిరి

**చొప్పదండి ప్రభాతవార్త:**



రెండు కిడ్నీలు చెడిపోయి వైద్య చికిత్సకు డబ్బులు లేక ఇంట్లోనే ఉంటూ ఆర్థిక సహాయం కోసం ఎదురుచూస్తున్న చొప్పదండికి చెందిన పొన్నం శ్రీనివాస్ వైద్య ఖర్చుల కోసం కొండగట్టు దేవస్థానం డైరెక్టర్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు వెలిచాల యాదగిరి పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్బంగా యాదగిరి మాట్లాడుతూ గీత కార్మికుడిగా కులవృత్తి చేస్తూ రైస్‌మిల్ ఆపరేటర్‌గా పనిచేస్తూ అనారోగ్యానికి గురై రెండు కిడ్నీలు చెడిపోయి వైద్య చికిత్స కు డబ్బులు లేక ఆస్పత్రికివెళ్లలేక ఇంట్లోనే ఉండడం బాధకరమని అన్నారు. శ్రీనివాస్‌కు తనవంతుగా పదివేల రూపాయలు అందజేశానని తెలిపారు. శ్రీనివాస్ ఆరోగ్య పరిస్థితి మెరుగుపడేందుకు అయ్యే వైద్య చికిత్సకు దాతలు స్వచ్చందంగా ముందుకు రావాలని కోరారు. ఆయన వెంట సంఘం అద్యక్షులు పెరుమండ్ల గంగయ్య గౌడ్, సభ్యులు బొడిగె నందయ్య గౌడ్, పూదరి లక్ష్మయ్య గౌడ్, పొన్నం లచ్చయ్య గౌడ్, నాయకులు నలుమాచు రామకృష్ణ, ఉస్కె రాజశేఖర్ రెడ్డి, బత్తిని సంపత్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## తహసీల్దార్‌కు ఘన సన్మానం

**చొప్పదండి ప్రభాతవార్త:**



మండల తహసీల్దార్ జక్కని నరేందర్‌ను ఘనంగా సన్మానించారు. ఈ మేరకు గుమ్లాపూర్ ఎంపిటిసి బత్తుల లక్ష్మి నారాయణ దళిత మోర్చా మండల అద్య క్షులు లింగంపల్లి కళ్యా ణ్‌లు ఆయనను శాలు వాతో ఘనంగా సన్మానించారు. తహసీల్దార్‌గా జక్కని నరేందర్ పదవి బాద్యతలు చెపట్టిన తర్వాత వారు ఆయనను మర్యాద పూర్వకంగా కలిసి సన్మానం చేశారు.

# అవకాశం ఇవ్వండి...కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించండి

**- రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు**

**ఆది శ్రీనివాస్**

వేములవాడ ప్రభాతవార్త:

వేములవాడ పట్టణంలోని 8,9,22,28 వార్డులలో గురువారం పిసిసి ఆదేశాల మేరకు సమావేశంనిర్వహించారు. ఈసందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ వేములవాడ వెనుకబాటుకు కారణమైన ఈ ప్రభుత్వ పాలకులకు వ్యతిరేకంగా ఓటు వేయాలని కోరారు. బద్ది పోచమ్మ ఆలయ అభివృద్ధికి 20 కోట్ల రూపాయలు రాజన్న ఆలయం నుండి అప్పుగా తీసుకున్నారని ఆ అప్పు ఎవరు కడుతారు ఎప్పటివరకు కడతారో చెప్పలేని పరిస్థితిలో పాలకులు ఉన్నారని మండిపడ్డారు. రాజన్న నిధులతో విటిడిఎ పెత్తనం ఎందని ప్రశ్నించారు. బద్ది పోచమ్మ ఆలయాన్ని అభివృద్ధి చేసే సమర్ధవంతమైన అధికారులు దేవాలయంలో అసిస్టెంట్ ఇంజనీర్ డిప్యూటి ఇంజనీర్లు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు ఉన్నారని తెలిపారు. వీరంతా దేవాలయాన్ని అభివృద్ధి పథంలో తీసుకువెళ్లడంలో కీలక పాత్ర పోషిస్తు న్నారని పేర్కొన్నారు. ఓట్ ఫర్ చేంజ్‌తో మార్పు తీసుకు రావాలన్నారు. 9 సంవత్సరాలు అవుతున్న ఇప్పటివరకు పేదలకు డబుల్ బెడ్‌రూమ్ ఇవ్వలేదన్నారు. వేములవాడ లో బాలికల జూనియర్ కళాశాల, డిగ్రీ కళాశాల లేకపోవడం ఈ పాలకుల పాలననే నిదర్శ నమన్నారు. ప్రజా ఆరోగ్య అంశంలో ఈ ప్రభుత్వం లోని నాయకుడు చేస్తున్న రాజకీయాన్ని ప్రజలందరూ గమనించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ప్రజలకు



500 రూపాయలకే సిలిండర్ ఇవ్వడం జరుగుతుందని 2500 వందలకు వడ్ల కొనుగోలు చేస్తామని అన్నారు. ఆసరా పెన్షన్ 4000 రూపాయలు యువతకు నిరుద్యోగభివృద్ధి 4000 ఇస్తామని తెలిపారు. యువతకు ఎలక్ట్రానికల్ స్కూటర్ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాగరం వెంకటస్వామి, నాయకులు చంద్రగిరి శ్రీనివాస్‌గౌడ్, చిలకా రమేష్, కూరగాయల కొమురయ్య, కనికరపు రాకేష్, దూలం భూమేష్ గౌడ్, షేక్ రియాజ్, వనపర్తి శంకర్ మర్రిపల్లి రాజు, గంగిశెట్టి మహేష్, ఎడ్ల శ్రీనివాస్, జనగామ మహేష్, సూగురి లక్ష్మీభూషణం, చింతల తాడేం లింగయ్య, తాటికొండ విశ్వనాథం, పబ్బ మల్లేశం, తోగరి రాజు, తోట లహరి కృష్ణాగౌడ్, తాజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## తహసీల్దార్ కార్యాలయం ముందు బిజెపి నాయకుల ధర్నా

వేములవాడటౌన్, ప్రభాతవార్త :

బిజెపి రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని స్థానిక తహసీల్దార్ కార్యాలయం ముందు బిజెపి నాయకులు గురువారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి పట్టణ అధ్యక్షులు, కౌన్సిలర్ రేగుల సంతోష్‌బాబు, రూరల్ అధ్యక్షులు జక్కుల తిరుపతి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం లిక్కర్ షాపుల కోసం ఇరవై రోజులు గడువు ఇచ్చి గృహలక్ష్మి పథకానికి అర్జీదారులకు మాత్రం మూడు రోజులు గడువు ఇవ్వడం ప్రజలను మోసం చేయడమే అన్నారు. వేములవాడ పట్టణంలో ఇప్పటి వరకు ఒక్క డబుల్ బెడ్‌రూం ఇంటి నిర్మాణం చేయకుండా అప్లికేషన్ తీసుకోవడం, దళితబంధు బీసీ బంధు విషయంలో ప్రజలను మాయ మాటలు తప్ప లబ్దిదారులకు ఆర్థికసాయం అందించింది లేదన్నారు. దేవాలయ అభివృద్ధికి ఏటా వంద కోట్లు ఇస్తామని దేవున్నే



మోసం చేసిన ఘనత సీఎం కేసీఆర్ ప్రభుత్వానిది అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలు దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి గృహలక్ష్మి డబుల్ బెడ్‌రూం, అర్హులైన దళితులకు దళితబంధు, అర్జీ పెట్టుకున్న బీసీలకు బీసీ బంధు అందించాలని తెలంగాణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గుడిసె రమేష్, పిన్నింటి హన్మాండ్లు, ఎగుర్ల అనిల్, గుడిసె మనోజ్, లక్ష్మణ్, నామాల శేఖర్, రమేష్, బిల్ల కృష్ణ, సగ్గు రాహుల్, ఏదుల అశోక్, అన్నం నర్సయ్య బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## రెవెన్యూ కార్యాలయం ముందు బిజెపి నిరసన

వేములవాడ ప్రభాతవార్త:



కెసిఆర్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చాలని గురువారం రెవెన్యూ కార్యాలయం ముందు బిజెపినాయకులు నిరసన చేశారు. ఈ సందర్భంగా బిజెపి పట్టణ అధ్యక్షులు రేగుల సంతోష్ బాబు మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన హామీలైన డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను వెంటనే అందించాలని డిమాండ్ చేశారు. లిక్కర్ షాపులకు 20 రోజుల గడువు ఇచ్చి గృహలక్ష్మి దరఖాస్తులకు మాత్రం మూడు రోజులు గడువు ఇవ్వడం ఈ ప్రభుత్వ అహంకారానికి నిదర్శనమని అన్నారు. దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి బిసి బంధు, దళితబంధు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. రాజన్న ఆలయానికి ముఖ్యమంత్రి కెసిఆర్ ఏటా వందకోట్లు ఇచ్చి అభివృద్ధి చేస్తానని మాట తప్పి సంవత్సరాలు గడుస్తున్న ఇప్పటి వరకు అభివృద్ధి చేయకపోవడంతో దేవుళ్లను కూడా మోసం చేసిన ఘనత ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి వేములవాడ రూరల్ మండలం అధ్యక్షులు తిరుపతి, నాయకులు పెన్నీటి హనుమండ్లు నామాల శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న ఆలయంలో ప్రారంభమైన శ్రావణమాస వేడుకలు

వేములవాడ ప్రభాతవార్త:



దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వ రస్వామి ఆలయం లో గురువారం శ్రావణ మాస వేడుకలు ప్రారంభమయ్యాయి. వేకువజాము నుండి ఆలయంలో అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రావణ మాసంలో అధిక సంఖ్యలో స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున అన్ని ఏర్పాట్లను ఆలయ అధికారులు చేస్తున్నారు. శ్రావణమాసం మొత్తం భక్తులు ఎంతో భక్తి శ్రద్ధలతో నియమ నిబంధనలు పాటిస్తారు. ప్రతి సంవత్సరం శ్రావణమాసంలో స్వామి వారినిదర్శించుకునేందుకు వివిధ ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివస్తారు.

## సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతిని ఘనంగా నిర్వహించాలి

చిట్యాల, ఆగస్టు 17 ప్రభాతవార్త

మండలంలోని అన్ని గ్రామాల్లో గీత కార్మిక సొసైటీలు, గౌడ సంఘం సభ్యులు. గౌడ ప్రజాప్రతినిధులు అందరూ కలిసి బహుజన నాయకులు గోల్కొండ ఖిల్లాను ఏలినటువంటి సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ 373వ జయంతి ఉత్సవాలను రేపు ఘనంగా నిర్వహించాలని బిఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు, తెలంగాణ ఉద్యమనేత, చిట్యాల మండల గౌడ సంఘం నాయకులు కూనూరు సంజయ్‌దాస్‌గౌడ్ పిలుపునిచ్చారు. మద్యం దుకాణాల టెండర్లు గౌడ సామాజిక వర్గానికి రిజర్వేషన్లు ప్రకటించిన ఘనత తెలంగాణ ప్రభుత్వం, ముఖ్యమంత్రి కెసిఆర్‌కు దక్కిందన్నారు. గ్రామాల్లో సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని, అధిక స ఖ్యలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు.

వేములవాడ వార్త

## వేములవాడలో డీఎస్పీ ఆధ్వర్యంలో సామాజిక అవగాహన

వేములవాడటౌన్, ప్రభాతవార్త :



వేములవాడ పట్టణంలోని సుభాష్‌నగర్‌లో డీఎస్పీ నాగేంద్రచారి ఆధ్వర్యంలో గురువారం సామాజిక అవగాహన కార్యక్రమాన్ని నిర్వ హించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ దొంగతనాలు జరగకుండా యువత టీమ్‌లుగా ఏర్పడి గస్తీ తిరగాలని అన్నారు. యువతకు సాయంగా బ్లూ కోల్ట్ టీం పెట్రోలింగ్ కార్ టీం వారు ఉంటారన్నారు. ఇందులో భాగంగా యువతకు విజిల్స్ అందించారు. వేములవాడలో జరుగుతున్న దొంగ తనాల గురించి చర్చించి, స్ట్రీట్ లైట్లు, సీసీ కెమెరాలు ప్రతి కూడలి లలో ఉండాలన్నారు. యువతకు పోలీసు వారి సహాయ సహకారాలు ఉంటాయన్నారు. సిఐ కరుణాకర్ మాట్లాడుతూ గణేష్ నవరాత్రి ఉత్సవాలకు ముందు ప్రతి ఉత్సవ కమిటీ సభ్యులతో మాట్లాడి టీమ్‌లుగా ఏర్పడి యువత వారి వారి వీధుల్లో గస్తీ తిరగాలని తెలిపారు. యువత సోషల్ పోలీస్‌గా మారి బాధ్యత తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ ఎస్ఐ మారుతి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు రామతీర్థపు రాజు, రాపెల్లి శ్రీధర్, అక్రమ్, సుభాష్‌నగర్ యువకులు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించిన పోలీసులు

వేములవాడటౌన్, ప్రభాతవార్త :



వేములవాడ మున్సిపల్ పరిధిలోని నంది కమాన్ వద్ద గురువారం ఎస్ఐ దిలీప్ ఆధ్వర్యంలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. వాహనచోదకులకు బ్రీత్ అనలైజర్ ద్వారా టెస్టు చేశారు. మద్యం సేవించిని వారిపై కేసు నమోదు చేసి వాహనాలు సీజ్ చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మద్యం సేవించి వాహనం నడిపితే కేసులు నమోదు చేస్తామని, వాహనదారులు ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించాలన్నారు. ఈ తనిఖీల్లో ట్రాఫిక్ పోలీసులు సిబ్బంది పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

వేములవాడ ప్రభాతవార్త:



సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రజలుఅప్రమత్తంగా ఉండాలని ఆయుర్వేద వైద్యురాలు డా.నీరజ అన్నారు. గురువారం వేములవాడ మున్సిపల్ పరిధి లోని తిప్పాపూర్ లో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో 100 మందిని పరీక్షించి ఉచితంగా మందులు అందజేశారు. ఈ సందర్భంగా వైద్యురాలు మాట్లాడుతూ వర్షా కాలంలో వచ్చే అన్ని సీజనల్ వ్యాధులపై ప్రజలుఅప్రమత్తంగా ఉండా లన్నారు. ఇంట్లో నీరు నిలువ లేకుండా చూసుకోవలన్నారు. సీజనల్ వ్యాధులపై ప్రతి రోజు ఆయుష్ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపులు నిర్వహిస్తున్నామని తెలిపారు.

# బహుజన వాదాన్ని అణగదొక్కటానికి బారీ ప్యాకేజీ

మంథని - ప్రభాతవార్త



మంథని ప్రాంతంలో రోజురోజుకు బహుజన వాదం పెరుగుతుంటే సహించలేని కొంతమంది నాయకులు రూ.8కోట్లతో ప్యాకేజీ తీసుకుని విషప్రచారాలకు తెరలేపుతున్నారని బిఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షుడు కొండ రవిందర్ అన్నారు. గురువారం మంథని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మంథనిలో అనేక సార్లు ఒకే వర్గానికి చెందిన వారు ఎమ్మెల్యేగా ఉన్నారని కేవలం ఒకసారి బిసికి అవకాశం వస్తే అగ్రవరా ్ణల వారు జీర్ణించుకోలేక పోతున్నారని ఆయన అన్నారు. 2018 అప్పటి ఎమ్మెల్యే పుట్ట మదుపైన తప్పుడు ప్రచారాలు చేశారని మళ్లీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో మళ్లీ అదేపద్ధతిని పాటిస్తున్నారన్నారు. ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు కొంతమందికి ప్యాకేజీ ఇచ్చి పుట్ట మధుపైన తప్పుడు ప్రచారాలకు తెరలేపుతు న్నారని అన్నారు. ప్యాకేజీకి అమ్ముడు పోయిన నాయకులు చెప్పే మాటలను ప్రజలు నమ్మేస్థితిలో లేరన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రజలు బహుజన వాదానికి పట్టం కట్టడానికి సిద్దంగా ఉన్నారని ఆయన అన్నారు. ఈ సమావేశంలో పట్టణ యూత్ అధ్యక్షుడు కొట్టే రమేశ్, ఒన్నం అశోక్, కారెంగుల సురేష్, బడికెల సతీష్, బుక్క రమేష్, ఎండి వలీ తదితరులు

## బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించండి



**- బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చల్లా**

మంథని - ప్రభాతవార్త

రాష్ట్రంలోని పేదప్రజలకు అండగా ఉంటూ వారికి అనేక సంక్షేమ పథకాలను అందిస్తూ ఆర్థికంగా చేయూతనిస్తున్న బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ముఖ్యమంత్రి కెసిఆర్‌ను మరోసారి ప్రజలు ఆశీర్వదించాలని బిఆర్ఎస్ రాష్ట్ ట నాయకుడు కాటారం సింగిల్‌విండో చైర్మన్ చల్లా నారాయణరెడ్డి అన్నారు. గురువారం గడప గడపకు పాదయాత్ర కార్యక్రమంలో భాగంగా మంథని నియోజకవర్గంలోని కాటారం మండలం గు ండ్రాత్‌పల్లి గ్రామంలో ఆయన పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమం,అభివృద్ధిలో దేశంలోనే మొదటిస్థానంలో తెలంగాణ ఉందన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ నాయక త్వంలో ఎన్నో సంక్షేమ పథకాలు అమలు అవుతున్నాయని అదేవిదంగా రైతుబంధు,¬ ౖతుభీమా, కళ్యాణలక్ష్మి, షాదీముబారక్‌లాంటి సంక్షేమ పథకాలు మూడోసారి కెసిఆర్ ముఖ్యమంత్రిని చేస్తాయన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో పలువురికి ఆర్థిక సహాయం అందించాడు. ఈ కార ్యక్రమంలో బిఆర్ఎస్ ప్రజాప్రతి నిధులు నాయకులు పాల్గొన్నారు.

## త్రీడీ చిత్రకారునికి ఘన సన్మానం

మంథని రూరల్ - ప్రభాతవార్త



అమెరికాలోని డౌన్‌టౌన్ మిన్నియాలో త్రీడీ ట్రీట్ అర్ట్ ఫెస్టివల్ పోటీల్లో పాల్గొని ప్రతిభను చాటి మంథనికి వచ్చిన త్రీడి చిత్రకారుడు సింగారపు శివరామకృష్ణను గురువారం పట్టణంలోని కాకతీయ హైస్కూల్‌లో యాజమాన్యం ఘనంగా సన్మానించింది. ఈ సందర్భంగా పాఠశాల అవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డాక్టర్ శివరామకృష్ణను అతని తల్లిదండ్రులను సన్మానించారు. అమెరికాలోని డౌన్‌టౌన్‌లో జరిగిన ట్రీట్ త్రీడీ పోటీల్లో 40మంది అంతర్జాతీ చిత్రకారులతో పోటీ పడి ప్రతిభ కనభర్చాడని ఇలాంటి కళాకారుడు ఉండటం మంథనికే గర్వకారణమని పాఠశాల ప్రిన్స్‌పాల్ ప్రదీప్‌రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో డైరక్టర్లు తుమ్మ రవికిరణ్‌రెడ్డి, శ్రావణ్‌రెడ్డి, రాజేందర్‌రెడ్డి, ఖాజా, గాయకుడు ఎస్ వ్ఆర్‌తో పాటు ఉ పాధ్యాయులు పాల్గొన్నారు.

## ఓటు హక్కుపై విద్యార్థులకు అవగాహన

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :




పట్టణంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జాతీయ సేవా పథకం ఆధ్వ ర ్యంలో కళాశాల విద్యార్థిని విద్యా ర్థులకు ఓటు హక్కు విలువ గురించి, ఇవిఎం ఎలక్ట్రానిక్ ఓ టింగ్ మిషన్ల గురించి గురు వారం వివరించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్‌రావు మాట్లాడుతూ 18 సం.లు నిండిన ప్రతి ఒక్కరు తప్పనిసరిగా ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకోవాలని ప్రజాప్రతినిధులను ఎన్నుకునేటప్పుడు ఎలాంటి ప్రలోభాలకు గురి కావద్దని ఆలోచించి సేవాభావం కల్గి ఉన్న వ్యక్తులనే ఎన్నుకోవాలని వివరించారు. ఓటు వేసే సమయంలో ఇవిఎంలను ఏ విధంగా ఉపయోగించుకోవాలో రెవెన్యూ సిబ్బంది విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అదికారి చిలుకమారి శ్రీనివాస్, బొడ్డు శ్రీనివాస్, నర్సయ్య, నవీన్, రాజేశ్వర్‌రావు, కిరణ్‌కుమార్, సుదర్శన్, జాకీర్, వెంకటేశం, మహేశ్వరి, ప్రతిభ, మంజుల, స్వర్ణలత, జమున, నాగేశ్వర్, జ్ఞానేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను నెరవేర్చాలని బిజెపి ధర్నా

మల్యాల, ప్రభాత వార్త:



రెండుసార్లు అధికారాన్ని చేజిక్కించుకున్న కేసీఆర్ ఎన్నికల ముందు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని అమలు చేయడం లేదని, వివిధ ప్రభుత్వ పథకాలకు అర్హులైన ఎంతో మంది ప్రజలు మోసానికి గురయ్యారని మల్యాల మండల బిజెపి నాయకులు గురువారం మండల తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అన్నింటిని నిలబెట్టుకోకుండానే కొత్త హామీలు పథకాలతో ప్రజలను మోసం చేస్తున్నారని ఆరోపిస్తూ వారు ఈ సందర్భంగా నినాదాలు చేశారు. ఇచ్చిన హామిలన్నింటిని అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షులు నేరేళ్ళ శ్రావణ్, ప్రధాన కార్యదర్శి మల్లేశం, ముదిగంటి రాజు, బొబ్బిలి వెంకటస్వామి, కొక్కెర మల్లేష్ యాదవ్, కిసాన్ మోర్చా అధ్యక్షులు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి నిఖిల్, సందీప్, జనగాం రాములు, కోన శ్రీనివాస్, రాజు, గంగాధర్, చక్రం పరమేష్, సోన్నాకుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 19న 5కే రన్ విజయవంతం చేయాలి

కోరుట్ల, ప్రభాతవార్త



రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఈ నెల 19న నిర్వహించే 5కే రన్ విజయ వంతం చేయాలని ఆర్డీఓ రాజేశ్వర్ అన్నారు. పట్టణం లోని ఆర్డీఓ కార్యా లయంలో ఎస్‌వీ ఈఈపీ, ఓటర్ అవగా హనపై పలు కళాశాలల ప్రిన్సిపాల్స్, సెక్టోరల్ ఆఫీసర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18సంవత్సరాలు నిండిన యువతీ, యువకులంతా విధిగా తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో తహశీల్దార్ కిషన్, కమీషనర్ రాజేశ్వర్‌లతో పాటూ పలు కళాశాలల నిర్వాహకులు, సెక్టోరల్ అధికారులు పాల్గొన్నారు.



# మంథని వార్త

## కాంగ్రెస్ పార్టీలో చేరికలు

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలం రామక్రిష్టాపూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు బుధవారం రాత్రి మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీదర్‌బాబు నివాసంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. రామక్రిష్టాపూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు నస్పూరి సదయ్య, నస్పూరి వెంకటేష్, చొప్పరి సంతోష్‌లు కాంగ్రెస్ పార్టీలో చేరగా, వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి చొప్పరి సదానందం, కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షులు దొడ్డ బాలాజీ, జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు మద్దెల రాజయ్య, కోల విజయ్ గౌడ్, గాదం శ్రీనివాస్ తదితరులున్నారు.

## సింగరేణిలో ఉద్యోగం ఓ వరం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



ప్రస్తుత పోటీ ప్రపంచంలో సింగరేణిలో ఉద్యోగం ఓ వరం లాంటిదని ఆర్జీ 2 జిఎం ఎ.మనోహర్ అన్నారు. చనిపోయిన, మెడికల్ ఇన్‌వాలిడేషన్ అయిన 8 మంది మాజీ ఉద్యోగుల వారసులకు యాజమాన్యం నుంచి కారుణ్య నియామక ఉత్తర్వులు జారీ కాగా, గురువారం జిఎం కార్యాలయం ఆవరణలో జిఎం ఎ.మనోహర్ అందజేశారు. వీరందరికీ ఆర్జీ 2 ఏరియాలోని పోస్టింగ్ ఇచ్చినట్లు తెలిపారు. ఇందులో ఇద్దరు మహిళలు కూడా ఉన్నారని చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వారసత్వంగా వచ్చిన ఉద్యోగం అని, తల్లిదండ్రులు అందించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, క్రమశిక్షణతో విధులు నిర్వహించి, సింగరేణి పురోభివృద్ధికి పాటు పడాలని అన్నారు. కార్యక్రమంలో టిబిజికెఎస్ ఆర్జీ 2 ఉపాధ్యక్షులు ఐలి శ్రీనివాస్, డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి జి.రాజేంద్ర ప్రసాద్, డిజిఎం ఐఇ మురళీక్రిష్ణ, సీనియర్ సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్, డివైపిఎం వంశీధర్ తదితరులున్నారు.

## రైతుల శ్రేయస్సే సహకార సంఘం లక్ష్యం

చందుర్తి, ప్రభాతవార్త.



రైతుల శ్రేయస్సే ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లక్ష్యమని చందుర్తి మండలం సనుగుల ప్రాథమిక సహకార సంఘం అధ్యక్షులు జిల్లా కెడిసిసిబి డైరెక్టర్ జలగం కిషన్ రావు, సీఈవో శ్రీ వర్ధన్‌లు అన్నారు. గురువారం వారు ప్రభాత వార్తతో మాట్లాడుతూ 2018 డిసెంబర్ మాసం కన్నాల ముందు వ్యవసాయ రుణం తీసుకున్న వంద మంది రైతులకు 59లక్షల 60వేల రుణాలు మాఫీ అయినట్లు తెలిపారు. ఈ డబ్బులు రైతుల ఖాతాల్లో నేరుగా జమా అయినట్లు తెలిపారు. 99,999 రుణాలు తీసుకున్న రైతుల రుణాలు మాఫీ అయినట్లు తెలిపారు. లక్ష రూపాయల రుణమున్న రైతుల రుణ మాఫీ కూడా త్వరలో వస్తుందని అన్నారు. రైతులకు రుణ మాఫీ చేసిన ముఖ్యమంత్రి కెసిఆర్, ప్రభుత్వానికి సహకార సంఘం పాలక వర్గం కృతజ్ఞతలు తెలిపారు.

# ధర్మపురి వార్త

## హైదరాబాద్ లో జరిగే ఉద్యమకారుల సదస్సుకు తరలిరండి

**-పోస్టర్ ఆవిష్కరించిన జిల్లా అధ్యక్షులు ఐలయ్య యాదవ్**

ఓదెల, ప్రభాత వార్త:

ఓదెల మండలం కొలనూర్ రైల్వే గేట్ దగ్గర తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్ ఆధ్వర్యంలో ఆగస్టు 20న హైదరాబాద్ లో ఇందిరాపార్క్ వద్ద జరిగే తెలంగాణ ఉద్యమకారుల ఆత్మగౌరవ సదస్సు వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... తెలంగాణ ఉద్యమకారుల ఆత్మగౌరవం కోసం, సంక్షేమం కోసం, తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటే లక్ష్యంగా 4 సంవత్సరాల క్రితం ఉద్యమకారులకు సంక్షేమ బోర్డ్ లక్ష్యం కోసం అనేక కార్యక్రమాలు చేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నామని, 1200 మంది ఆత్మబలిదానాలు చేసుకున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనే ధ్యేయంగా అనేక మంది



ఉద్యమకారులు తమ భవిష్యత్, కుటుంబాల గురించి ఆలోచించకుండా ఉద్యమం చేశారు. కానీ నేడు గుర్తింపు లేకుండా, ఆత్మగౌరవం లేకుండా జీవనోపాధి కరువై జీవిస్తున్నారని అన్నారు. కొంత మంది ఆరోగ్య సమస్యలతో కూడా బాధపడుతున్నారని అన్నారు. సిఎం కేసీఆర్ ఉద్యమకారుల సంక్షేమం కోసం ఆలోచించి సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నమన్నారు. అన్ని రాజకీయ పార్టీలు తమ మ్యానిఫెస్టోలో ఉద్యమకారుల సంక్షేమం బోర్డును పెట్టాలని, సంక్షేమ బోర్డుని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అన్ని రాజకీయ పార్టీలు ఉద్యమకారుల డిక్లరేషన్ ను ప్రకటించాలని, ఉద్యమకారులకి పెన్షన్, ఉచిత బస్సు, ట్రైన్ పాసులను, ఆరోగ్య కార్డులను, 300 గజాల ఇంటి స్థలాన్ని వడ్డీలేని రుణాలని, సంక్షేమ పథకాలలో 20 శాతం కోట కేటాయించాలని, తెలంగాణ ఉద్యమకారులను తెలంగాణ స్వాతంత్ర్య సమరయోధులుగా గుర్తించి గౌరవించాలని రాజకీయ పార్టీలు ఉద్యమకారులకు ప్రాధన్యత ఇవ్వాలని కోరారు. స్థానిక ఉద్యమకారులు, ప్రజలతో కలిసి పోస్టర్ ను ఆవిష్కరించి సదస్సుకు భారీగా తరలి రావాలని ఐలయ్య యాదవ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిగురు రాజేందర్, గట్టు సమ్మయ్య, అమ్ముల శంకర్, గట్టు రాము, లింగమూర్తి, కనుకుంట్ల కనకయ్య, గుడి సుధాకర్ రెడ్డి, పిట్టల సంపత్, కనుకుట్ల రాజు, సదయ్య, కొడారి సంపత్ లు పాల్గొన్నారు.

## ఎన్నికల నిర్వహణపై విద్యార్థులకు మాక్ పోలింగ్

పెగడపల్లి, ప్రభాతవార్త :

మండలంలోని జిల్లా పరిషత్ హైస్కూలులో ప్రధానోపాధ్యాయులు లింగంపెల్లి లచ్చయ్య, ఉపాధ్యాయులు తిరుపతి అధ్వర్యంలో గురువారం విద్యార్థులకు మాక్ పోలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ర్యాలీ తీసి ఓటు విలువ, ఓటును ఎలా వినియోగించుకోవాలని ఓటర్లకు ఆవగహన కల్పించారు. పాఠశాలలో మాక్ పోలింగ్ సందర్భంగా విద్యార్థులు నామినేషన్ల స్వీకరణ, ఎన్నికల ప్రచారం, ఓటింగ్ పక్రియ, ఎన్నికల రిటర్నింగ్ అధికారి, పోలింగ్ అధికారులతో ఎన్నికలు నిర్వహించారు. ఎన్నికల సిబ్బందిచే ఓట్లు లెక్కించటం, గెలిచిన అభ్యర్థులకు ధృవీకరణ పత్రాలు అందించారు. ఎన్నికలు తలపించేలా బ్యాలెట్ బాక్స్ తో ఎన్నికలు నిర్వహించి ఎన్నికల పట్ల ఆవగహన కల్పించారు. మాక్ పోలింగ్ను స్థానిక సర్పంచ్ మేరుగు శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు లచ్చయ్య, ఉపాధ్యాయులు కిషన్ రెడ్డి, తిరుపతి, సత్యనారయణ రెడ్డి, విజయలక్ష్మీ, అఫ్రోజ్ జహాన్, మంజు భార్గవి, రమేష్, ప్రసాద్, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

## హస్టల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి..లేకుంటే చర్యలు తప్పవ్..

**– తిమ్మాపూర్ సీఐ ఇంద్రసేనారెడ్డి.**

తిమ్మాపూర్ మండలంలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న హస్టల్లో తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి అవి నిత్యం పనిచేసేలా చూడాలని తిమ్మాపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి,ఎస్ఐ ప్రమోద్ రెడ్డి సూచించారు.గురువారం పోలీస్ స్టేషన్ ఆవరణలో మండలంలోని హస్టల్ యజమానులతో సమావేశం ఏర్పాటు చేసి సూచనలు సలహాలు అందించారు.ఈ సందర్భంగా సీఐ ఇంద్రసేనారెడ్డి మాట్లాడుతూ హస్టల్లో ఉండే విద్యార్థులు బయటకు వెళ్ళినపుడు తప్పకుండా తల్లిదండ్రుల అనుమతిఉంటేనే పంపించాలని రాత్రి వేళల్లో విద్యార్థులను బయటికి పంపించవద్దని సూచించారు.హస్టల్ పిల్లల వద్దకు ఎవరైనా వస్తే తల్లిదండ్రుల అనుమతి ఉంటేనే మాట్లాడేందకు అవకాశం ఇవ్వాలని తెలిపారు.పోలీస్లు త్వరలోనే హస్టలను తనిఖీ చేయడం జరుగుతుందని.ఆ సమయంలో సీసీ కెమెరాలు లేకుంటే తగు చర్యలు తీసుకుంటామని సీఐ హెచ్చరించారు.ఈసమావేశంలో ఎస్ఐ ప్రమోద్ రెడ్డి ,హస్టల్ యజమానులు పాల్గోన్నారు.

## అవమానం భరించలేక వ్యక్తి ఆత్మహత్య

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండలం కోర్కల్ గ్రామానికి చెందిన అమృత కొండల్ తన తండ్రికి ఇవ్వవలసిన డబ్బులపై అదే గ్రామానికి చెందిన ఈరవేని స్వరూపను అడుగగా ఇచ్చేది లేదని గ్రామస్థుల ముందు మృతునిని దుర్భాశలాడి, దాడి చేయగా అవమానం భరించలేక ఈ నెల 10న పురుగుల మందు తాగగా గమనించి కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ గురువారం మృతి చెందాడు. మృతునికి భార్య, కుమారుడు కలరు. మృతుని కుమారుడు అజయ్ ఫిర్యాదు మేరకు స్వరూప పై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఆసిఫ్ తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినంక ఇంటి నిర్మాణానికి రూ. 5 లక్షలు అందిస్తాం

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండలంలో హాథ్ సే హాథ్ జోడో కార్యక్రమంలో భాగంగా గడప గడపకు కాంగ్రెస్ పార్టీ పల్లె పల్లెకు విజ్జన్న అనే నినాదంతో ఓదెల మండలంలోని అబ్బిడిపల్లి గ్రామంలో పాదయాత్ర టిపిసిసి ఉపాధ్యక్షులు, పెద్దపల్లి మాజీ శాసన సభ్యులు చింతకుంట విజయ రమణ రావు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక పేద ప్రజల ఇంటి నిర్మాణానికి రూ. 5 లక్షలు అందిస్తామని, మహిళా సోదరీమణులకు ఉచిత బస్సు ప్రయాణం, రైతులకు ఏకకాలంలో రూ. 2 లక్షల రుణమాఫీ చేస్తామని, అదే విధంగా అబ్బిడిపల్లి గ్రామాల్లో పాదయాత్రగా ప్రతి గడపకు వెళ్ళి దారి సమస్యలను అడిగి తెలుసుకుని ప్రజలతో అడుగులో అడుగు వేసుకుంటూ పాదయాత్ర చేయడం జరిగిందని, ఈ గ్రామంలో నేను పాదయాత్ర చేస్తుంటే అనేక సమస్యలు ప్రజలు మాకు వివరించారని అన్నారు. రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే పేద ప్రజలందరికి అండగా నిలిచి గొప్ప సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని ఈ సందర్భంగా ప్రజలకు హామీ ఇచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధికారం చేపట్టినంక గ్యాస్, పెట్రోల్, డిజీల్ అలాగే నిత్యావసర సరుకుల ధరలు పెంచి ప్రజల నడ్డి విరుస్తుందని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ తంగళ్ళపల్లి నర్సింహా రెడ్డి, జింకిరి చిరంజీవి, జింకరి కత్తులు, సొగల శ్రీనివాస్, అంబాల కొమురయ్య, సుమన్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, గోసిక రాజేశం, శతి కుమార్, శ్రీధర్, కత్తులు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి నేతల ధర్నా, రాస్తారోకో

**– తహశీల్దార్ కు వినతి పత్రం అందజేత**

వీణవంక, ప్రభాత వార్త:



బిజెపి రాష్ట్ర శాఖ పిలుపు మేరకు అర్హులైన లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్లు, లక్ష ఆర్థిక సహాయం, గృహ లక్ష్మి పథకాలు అందించాలని గురువారం మండల బిజెపి శాఖ ఆధ్వర్యంలో అందించాలని గురువారం మండల బిజెపి శాఖ ఆధ్వర్యంలో మండల తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నాకు దిగారు. ఈ సందర్భంగా పలువురు నేతలు మాట్లాడుతూ.... బంధుల పేరుతో ప్రజలను మోసం చేస్తున్న కేసీఆర్ కు తగిన గుణపాఠం చెప్పాలన్నారు. అర్హులైన అందరికి వర్తింప జేయాకుంటే ఆందోళన కార్యక్రమాలు చేపడతామని అన్నారు.కాగా తహశీల్దార్ వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు ఆదిరెడ్డి, నేతలు నరసింహ రాజు, నరేష్, సమ్మి రెడ్డి, పెద్ది మల్లారెడ్డి, మండల నేతలు మోటం వెంకటేష్, లింగారెడ్డి, యువ మోర్చా కార్యదర్శి రాజు, తిరుమల్, దామోదర్, శ్రీనివాస్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజులకు అధిక సీట్లు కేటాయించే పార్టీలకే మద్దతు



ఎలిగేడు,ప్రభాతవార్త :

తెలంగాణలో 50 లక్షల జనాభా కలిగి ఉన్న ముదిరాజులకు రాజకీయ పార్టీలు సరైన ప్రాధాన్యత ఇవ్వడం లేదని 2024 లో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ముదిరాజ్ కులస్థులకు ఎక్కువ సీట్లు ఇచ్చే పార్టీలకే మా మద్దతు ఉంటుందని మత్స్య పారిశ్రామిక సహకార సంఘం జిల్లా అధ్యక్షుడు కొలిపాక నరసయ్య అన్నారు. గురువారం జూలపల్లి మండల కేంద్రంలోని గోల్డెన్ ఫంక్షన్ హాల్లో ముదిరాజుల ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. జూలపల్లి మండల కేంద్రం నుండి గోల్డెన్ ఫంక్షన్ హాల్ వరకు వందలాది బైక్ ర్యాలీతో కొలిపాక నరసయ్యకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కొలిపాక నరసయ్య,కొలిపాక శ్రీనివాసులు మాట్లాడుతూ పెద్దపల్లి నియోజకవర్గంలో 60 వేల ముదిరాజ్ కులస్థులకు రాజకీయ పార్టీలు ఓటు బ్యాంకుగానే చూస్తున్నాయి అన్నారు. మనలో మనకు ఐక్యత లేకపోవడం వల్లే ముదిరాజు కులస్థులు రాజకీయంగా ఎదగలేక పోతున్నారని అన్నారు. మన సత్తా చాటే సమయం ఆసన్నమైందని ప్రతి ముదిరాజ్ బిడ్డ ఎన్నికల్లో పాల్గొని ప్రజాప్రతినిధులుగా గెలవాలని సూచించారు. పెద్దపల్లి నియోజకవర్గం నుండి ఎమ్మెల్యే పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్నానని నియోజకవర్గ ప్రజలకు సేవ చేసే అవకాశం కల్పించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో కొలిపాక చిరంజీవి,అబ్బపూర్ సర్పంచి మల్లేశం,మత్స్య సహకార సంఘం జిల్లా డైరెక్టర్ కనుకట్ల స్వామి,తెలుకుంట ఉపసర్పంచ్ చొప్పరి నర్సింగం,బుజ్జ కనకయ్య, తీగల నారాయణ,బొమ్మరవేని కొమురయ్య,సంపత్,బుజ్జ శ్రీనివాస్,సాగంటి రవి,చొప్పరి రవి,జూలపల్లి మండల అధ్యక్షుడు అనందులతో పాటు పలువురు పాల్గొన్నారు.

## నాగారం చెరువు తూం లీక్ చేసిన గుర్తు తెలియని వ్యక్తులు

**- వృధాగా పోతున్న నీరు**

రుద్రంగి, ప్రభాత వార్త:

రుద్రంగి మండల కేంద్రంలోని నాగారం చెరువు తూంను గుర్తు తెలియని వ్యక్తులు లీక్ చేయడంతో గత వారం రోజుల నుండి నీరు వృధాగా పోతుందని రైతులు ఆవేదన చెందుతున్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షానికి నిండుకుండల నాగారం చెరువు మారడంతో రైతులు ఆనందం వ్యక్తం చేయగా, ఈ సంతోషం కొద్దిరోజులేనా అని, ఇలా లీకులతో నీరు వృధాగా పోతుంటే ఎవరు పట్టించుకోవడం లేదని ఆ ప్రాంత రైతులు ఆవేదన చెందుతున్నారు. గంగపుత్రులు కూడా గతవారం రోజుల క్రితమే చెరువులో చేప పిల్లలు ఓదిలారని నీరు తూం ద్వారా బయటకు పోవడంతో గంగపుత్రులు కూడా నష్టపోతున్నారని అన్నారు. ఇరిగేషన్ ఏఈ ఉషార్ సింగ్ చెరువు తూంను పరిశీలించారు. ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు కావాలని తూం లీక్ చేశారని, అట్టి వ్యక్తులను గుర్తించి కేసు నమోదు చేపిస్తామని అన్నారు. నీరు వృథా పోకుండా తూం గేట్లను మూసి వేస్తామని తెలిపారు.



# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

- రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్



**ధర్మపురి,ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ప్రజల సంక్షేమమే బిఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు.ధర్మపురి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 21 మందికి సిఎంఆర్ఎఫ్ ద్వారా మంజూరైన రూ.5.77 లక్షల విలువగల చెక్కులను ధర్మపురి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జెడ్పివైస్‌పర్సన్ దావ వసంతసురేష్‌తో కలిసి గురువారం ఆయన పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మధ్య తరగతి,నిరుపేద ప్రజలు ఏదైనా అనారోగ్యానికి గురైనప్పుడు ఆర్థిక ఇబ్బందుల్లోనే ఉంటూ వైద్యం చేయించుకుంటారని,వారికి అండగా నిలిచేందుకే సిఎం సహాయనిధి ద్వారా డబ్బులు పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు.సిఎం కెసిఆర్ అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు.అనంతరం మండలంలోని తుమ్మెనాల గ్రామంలో నిర్మించిన సిసిరోడ్లను మంత్రి ప్రారంభించారు.సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గతంలో గ్రామీణ ప్రాంత ప్రజలు వర్షాకాలంలో వీధులలో నడవాలంటే చాలా ఇబ్బందులు పడేవారని,ప్రస్తుతం ప్రతి గ్రామంలో సిసిరోడ్లు నిర్మించుకోవడం జరిగిందని అన్నారు.ప్రతి గ్రామంలో స్మశాన వాటిక,కుల సంఘ భవనాలు,ఇతర అభివృద్ధి పనులు పూర్తి చేసుకోవడం జరిగిందని అన్నారు.అంతకుముందు దొంతాపూర్ గ్రామానికి చెందిన వివిధ పార్టీలకు చెందిన 60 మంది యువకులు బిఆర్ఎస్ పార్టీలో చేరగా వారికి మంత్రి పార్టీ కండువా పార్టీలోకి స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి,మున్సిపల్ చైర్‌పర్సన్ సంగి సత్తమ్మ, ఎంపిపి చిట్టిబాబు,ధర్మపురి,బుగ్గారం జెడ్పిటిసి సభ్యులు బత్తిని అరుణ, బాదినేని రాజేందర్, బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# కొండగట్టులో సప్తాహ ఉత్సవాల ప్రారంభం



**మల్యాల, ప్రభాత వార్త:** ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయంలో శ్రావణ మాసం సందర్భంగా శ్రావణ సప్తాహ ఉత్సవాలు గురువారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈనెల 23 వరకు జరిగే ఉత్సవాలలో భాగంగా మొదటి రోజు శ్రీ స్వామివారి ఆలయ మండపంలో ఏర్పాటు చేసిన వేదిక వద్ద మూల విరాట్ కి ఆలయ అర్చకుల ఆధ్వర్యంలో శ్రీ స్వామివారికి తులసీదళార్చన పంచామృత అభిషేకాలు, అభిషేకం, అర్చన తో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫౌండర్ ట్రస్ట్ చైర్మన్, ధర్మకర్తలతో పాటు ఆలయ అధికారులు, అర్చకులు పాల్గొన్నారు.

# ఎన్నికల ముందే నూతన పథకాలు

- ఎన్నికల ముందు రైతు రుణమాఫీ - గృహలక్ష్మి లబ్ధిదారులుగా ఎంపిక చేసే పేదలకు - రూ.3 లక్షలు కాదు రూ.5 లక్షలు ఇవ్వాలి - పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** ఎన్నికల ముందే సిఎం కెసిఆర్‌కు నూతన పథకాలు గుర్తుకు వస్తున్నాయని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పేర్కొన్నారు.బుగ్గారం మండల కేంద్రంలో గురువారం రోజున మాజీ మంత్రి ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి,జగిత్యాల డిసిసి అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ ఆధ్వర్యంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ ప్రభుత్వం రెండవ సారి అధికారంలోకి వచ్చిన బిఆర్ఎస్ ప్రభుత్వం నాలుగున్నర సంవత్సరాలుగా సంక్షేమ పథకాల అమలును కేవలం ప్రకటనలు మాత్రమే పరిమితం చేయడం జరిగింది.గృహలక్ష్మి,దళితబంధు వంటి ఏ సంక్షేమ పథకాలకు అర్హులు కావాలన్న దానికి తెల్లరేషన్‌కార్డు తప్పనిసరిగా అవసరం,అలాంటిది గత నాలుగున్నర సంవత్సరాలుగా రేషన్‌కార్డు జారీకి సంబంధించిన సైట్‌నే క్లోజ్ చేయ్యడం జరిగిందన్నారు.రేషన్‌కార్డులు జారీ అనేది నిరంతరంగా కొనసాగించాల్సిన ప్రక్రియ,అలాంటిది నాలుగున్నర సంవత్సరాలుగా రేషన్‌కార్డులు జారీ చేయ్యకపోవడంతో అర్హులైన పేదవారు సంక్షేమ పథకాలు లబ్ధిని పొందలేకపోతున్నారన్నారు.2022-23 ఆర్థిక సంవత్సరానికి దళితబంధు కింద 17,700 కోట్ల రూపాయల బడ్జెట్ ఆమోదం పొందితే ఇప్పటి వరకు అర్హత కలిగిన ఏ ఒక్క దళిత కుటుంబానికి కూడా రూపాయి సహాయం కూడా ఈ బిఆర్ఎస్ ప్రభుత్వం అందించలేదు.2023-24 ఆర్థిక సంవత్సరానికి మరల దళిత బంధు కింద 17,700 కోట్ల రూపాయల బడ్జెట్ ఆమోదం పొంది ఇప్పటికే 5 నెలలు గడుస్తున్న ఇప్పటి వరకు మంజూరు పత్రాలు కూడా ఇవ్వలేదన్నారు.దయచేసి ప్రజలు వాస్తవాలు గమనించాలని,ప్రజల ముందు ప్రభుత్వం చేసే మోసాలను గమనించాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ధర్మపురి మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు సంగనబట్ల దినేష్,బుగ్గారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సుభాష్,ధర్మపురి నియోజకవర్గ యువజన కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు సింహరాజు ప్రసాద్,బుగ్గారం మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు నర్సగౌడ్,అసెంబ్లీ జనరల్ సెక్రెటరీ అంజిత్,జిల్లా ప్రధాన కార్యదర్శి శంకర్,కండ్లే మదన్,కైలాసం పాల్గొన్నారు.

## నూతన రేషన్ కార్డుల జారీపై

# తప్పుడు ప్రచారాలు నమ్మొద్దు

- మంత్రి గంగుల కమలాకర్

**కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:** గత కొన్ని రోజులుగా వివిధ సామాజిక మాధ్యమాలు, ఇతర ప్రచారాల్లో రేషన్ కార్డులు జారీ ప్రక్రియ మొదలైందని వస్తున్న అసత్య ప్రచారాలను ఎవరు నమ్మొద్దని గురువారం రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ విడుదల చేసిన ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. ప్రజల్ని అయోమయానికి గురిచేసేలా ఈ ప్రకటనలను ఎవరు ప్రచారంలోకి తీసుకురావద్దని పేర్కొన్నారు.

# వేములవాడ ప్రభుత్వ దవాఖానాలో జడ్జి ప్రసవం




**వేములవాడటౌన్, ప్రభాతవార్త :** వేములవాడ ఏరియా దవాఖానాలో వేములవాడ జూనియర్ సివిల్ కోర్టు జడ్జి జ్యోతిర్మయి పండంటి బిడ్డకు జన్మనిచ్చారు. హైదరాబాద్‌కు చెందిన జ్యోతిర్మయి ఇటీవలే వేములవాడకు బదిలీపై వచ్చారు. మంగళవారం వరకు ఆమె విధుల్లో ఉండగా, బుధవారం సాయంత్రం ఒక్కసారిగా పురిటినొప్పులు రావడంతో ఏరియా దవాఖానాలో చేరారు. వైద్యురాలు చైతన్య సుధా ఆమెకు సాధారణ ప్రసవం చేయగా, ఆడ శిశువుకు జన్మనిచ్చారు. తల్లీబిడ్డా క్షేమంగా ఉన్నారని వైద్యురాలు తెలిపారు. దవాఖానాలో మొదటి కాన్పులో భాగంగా ఆడశిశువుకు జన్మనిచ్చిన తల్లికి ఉయ్యాలన బహుమతి ఇస్తున్నామని, దవాఖాన సూపరిండెంట్ మహేష్‌రావు తెలిపారు. దవాఖానాలో అందుతున్న సేవలపై న్యాయమూర్తి ఎంతో సంతృప్తి చెందారని పేర్కొన్నారు.

# ఎస్సారెస్పీ కెనాల్‌కు పడ్డ గండి-పట్టించుకోని అధికారులు



**మానకొండూర్, ప్రభాతవార్త, ఆగస్టు 17 :** మండలంలోని పచ్చునూర్ గ్రామంలోని డిబిఎం 6ఎస్సారెస్పీ కెనాల్‌కు గండి పడడంతో రైతులు ఇబ్బందులు పడుతున్న సంబంధిత అధికారులు పట్టించుకోవడంలేదని గ్రామస్తులు ఆరోపించారు. పచ్చునూర్ గ్రామంలో యాదవ్‌నగర్ సమీపం నుండి ఊటూరు గ్రామానికి వెళ్లె డిబిఎం 6కెనాల్‌కు ఇటీవల గండిపడి పంటపొలాలు మునిగి రైతులను తీవ్ర నష్టం చేకూరింది. కెనాల్‌కు గండిపడి రోజులు గడుస్తున్న సంబంధిత ఎస్సారెస్పీ అధికారులు మరమ్మత్తులు చేపట్టడంలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. కెనాల్ వెంట వెళ్లె రైతులకు రాకపోకలకు ఇబ్బంది ఏర్పడుతుందని, రహదారిపై పడ్డ భారీ గుంత ఏర్పడి పలు వాహనదారులకు పెను ప్రమాదం తప్పిందన్నారు. సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి మరమ్మత్తులు చేపట్టాలని గ్రామరైతులు కోరుతున్నారు.

# మాధక ద్రవ్యాల నిర్మూలించేది నేటి తరం విద్యార్థులే





- విద్యార్థులు మత్తు పదార్థలకు దూరంగా ఉండాలి - జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:** రాబోవు రోజుల్లో మాదక ద్రవ్యాలను నిర్మూలించేది నేటితరం విద్యార్థులే అని జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్ అన్నారు. గురువారం పట్టణంలోని కుసుమ రామయ్య పాఠశాల పోలీస్ శాఖ అధ్వర్యంలో యాంటీ డ్రగ్ క్లబ్స్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్ మాట్లాడుతూ విద్యార్థులు చదువు,కెరీర్‌పై మాత్రమే దృష్టి సారించాలని ఇతర చెడు వ్యసనాలకు అలవాటు చేసుకోవద్దని సూచించారు.డ్రగ్స్ వాడడం అనేది వారి శారీరక మానసిక ఆరోగ్యానికి అనేక విధాలుగా పాడు చేస్తుందని అన్నారు.మత్తు పదార్థల మీద జిల్లాలో అనేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. పాఠశాల విద్యార్థులు, కళాశాల విద్యార్థులు, ఉపాధ్యాయులతో యాంటీ డ్రగ్స్ క్లబ్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మత్తు పదార్థలకు,చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని అన్నారు.జిల్లాల మారక ద్రవ నిర్గణమే ధ్యేయంగా జిల్లా పోలీసు యంత్రంగం పని చేస్తుందని గంజాయి సంబంధించిన ఎలాంటి సమాచారం అయినా 100 కు ఫోను చేయాలని సమాచారం అందించాలని అన్నారు.వారి పేర్లు గోప్యంగా ఉంచబడుతాయిని అన్నారు.పాఠశాలలో డ్రగ్ పెయింటింగ్ పోటీలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల విద్యార్థులు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో టౌన్ సిఐ ఉపేందర్, ఎస్ఐ రాజు, పాఠశాల హెడ్ మాస్టర్ పరబ్రహ్మ మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కళాశాలలోనే నాణ్యమైన విద్య

- డీఐఈవో జగన్‌మోహన్‌రెడ్డి

**మానకొండూర్, ప్రభాతవార్త, ఆగస్టు 17 :** ప్రభుత్వ కళాశాలలోనే నాణ్యమైన విద్య అందుతుందని, తల్లిదండ్రులు తమపిల్లలను ప్రభుత్వ కళాశాలలోనే చదివించాలని డిఐఈఓ జి.జగన్‌మోహన్‌రెడ్డి తెలిపారు. గురువారం మానకొండూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను డిఐఈఓ జి.జగన్‌మోహన్‌రెడ్డి సందర్శించారు. కళాశాలలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదువుతేనే ఉన్నత శిఖరాలకు ఎదుగుతారని తెలిపారు. విద్యార్థులు క్రమం తప్పకుండా కళాశాలకు వచ్చి, అధ్యాపకులు బోధించిన పాఠాలను శ్రద్ధగా వింటూ అధ్యాపకుల సూచన మేరకు చదువుతే పరీక్షల్లో మంచి ఫలితాలతో ఉత్తీర్ణత సాధిస్తారని తెలిపారు. కళాశాలలోని విద్యార్థులకు చదువుతో పాటు క్రమశిక్షణను నేర్పించాలని అధ్యాపకులకు సూచించారు. ప్రభుత్వ కళాశాలలో విద్యార్థుల హాజరు శాతం పెంచేందుకు కృషిచేయాలని తెలిపారు. అనంతరం కళాశాల అధ్వర్యంలో ఆయనకు ఘనంగా సన్మానం చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ వి. ఆంజనేయరావు, అధ్యా పకులు శరత్, కరుణ, నజీమా, ఎ.రమేష్, టి.రమేష్, శ్రీనివాస్, లలిత, మంజుల, సురేష్, శ్రీనివాస్‌రెడ్డి, నిరోషా, విద్యార్థులు పాల్గొన్నారు.

